సాక్షి 24|7

వికారాబాద్

బుధవారం 23-8-2017

విద్యే.. వనితకు వజ్రాయుధం

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి
- ధైర్యంతో అడుగు వేయాలి: కలెక్టర్ దివ్య
- వికారాబాద్‌లో మహిళా సాధికారతపై అవగాహన

7లో



అక్రమాలపై విజిలెన్స్ విచారణ

నిధుల దుర్వినియోగంపై వివరాల సేకరణ

వివరాలు 16లో ▶



- సేవలకు దూరంగా విద్యార్థులు
- వైద్యుల పరీక్షల్లో పలు సమస్యల గుర్తింపు
- బాలస్వస్థ ద్వారా అందని వైద్య సేవలు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ
- అందుబాటులో లేని డీఈఐసీ కేంద్రం

ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీల్లో చదువుకుంటున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోంది. విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి మెరుగైన వైద్య సేవలు అందాల్సి ఉంది. ఇందుకోసం కేంద్రం రాష్ట్రీయ బాల స్వస్థ (ఆర్బీఎస్కే) కార్యక్రమం గతేడాది ప్రవేశపెట్టింది. పలు రుగ్మతలతో బాధ పడుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించేందుకు వైద్య బృందం సేవలు అందించేలా ఏర్పాటు చేసింది. అయితే జిల్లాలో డీఈఐసీ కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో ఈ సేవలు నిలిచిపోయాయి.

బాల్యం.. బలహీనం

రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థులు | కంటి చూపు, మానసిక రుగ్మతలతో ఇబ్బందులు

తాండూరు: జిల్లాలో 778 ప్రాథమిక, 192 ప్రాథమికోన్నత, 184 ఉన్నత పాఠశాలలు, 1,111 అంగన్‌వాడీ కేంద్రాల్లో జిల్లా సుమారు 2.20 లక్షల మంది విద్యార్థులు, చిన్నారులున్నారు. వీరందరికీ కేంద్ర ప్రభుత్వం అదీనంలో నడిచే రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం (ఆర్బీఎస్కే) ద్వారా సుమారు పది మొబైల్ హెల్త్ టీంల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఒక్కో మొబైల్ హెల్త్ టీం బృందంలో మేల్, ఫిమేల్ వైద్యులు, ఫార్మాసిస్ట్, ఒక ఏఎన్‌ఎంలతో కలిసి నలుగురు ఉంటారు. వీరు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉంది.

విద్యార్థుల్లో రక్తహీనత..

హెల్త్ టీం నిర్వహించిన వైద్య పరీక్షల్లో అధికంగా విద్యార్థులు రక్తహీనత ఇబ్బందులు పడుతున్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. అంతేగాక.. కంటి చూపు, దంత, చెవుడు, రేచీకటి, గుండెజబ్బు, మానసిక రుగ్మతలతో బాధ పడుతున్నట్లు గుర్తించారు. మెరుగైన

మిగతా 2వ పేజీలో ▶

- విద్యుత్ వినియోగంలో అక్రమాలకు చెక్
- వివరాలన్నీ మొబైల్ ఫోన్‌కు సమాచారం
- అవకతవకలు, అక్రమాల నిరోధానికి చర్యలు

ఇక.. పక్కా!

ప్రతి మీటర్‌కూ 'ఆధార్' అనుసంధానం



2లో ▶

మొబైల్ కొనాలన్నా.. దాన్ని వినియోగించాలన్నా.. బ్యాంక్‌లో లోన్ కావాలన్నా.. విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పొందాలన్నా.. విద్యుత్ కొత్త మీటరు తీసుకోవాలన్నా.. ఇలా ఏపనికైనా ఆధార్ కార్డు తప్పనిసరైంది. ప్రభుత్వ పథకాలన్నింటికీ ఆధార్ నంబరు అనుసంధానించే ప్రక్రియ కొనసాగుతున్నట్లుగానే విద్యుత్ మీటర్లకూ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇలా చేయడం వల్ల మీటరు లేకుండా ఎంతమంది విద్యుత్‌ను అక్రమంగా వాడుతున్నారు? బిల్లులు ఎవరు చెల్లించడం లేదు? బకాయలు ఎన్ని ఉన్నాయి? తదితర వివరాలను తెలుసుకునే వీలుంటుందని భావించిన ప్రభుత్వం ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. – సాక్షి వికారాబాద్

జిల్లాలో మొత్తం విద్యుత్ కనెక్షన్లు:	2.78 లక్షలు
గృహవిద్యుత్ కనెక్షన్లు:	1.97 లక్షలు
వ్యవసాయం:	58వేలు
కమర్షియల్:	16,800
పరిశ్రమల కనెక్షన్లు:	3,180

మినీ FOCUS

కళతప్పిన 'సాగరం'

2.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలన్న లక్ష్యంతో చేపట్టిన నిజాంసాగర్ ప్రాజెక్టు తెలంగాణలోనే మొదటి బహుళార్థ సాధక ప్రాజెక్టు. సాగర గర్భం నిండా పూడిక నిండడం, ఎగువన ఆనకట్టలు కట్టడంతో ఈ ప్రాజెక్టు జీవకళ కోల్పోతోంది. - సాక్షి, కామారెడ్డి

వివరాలు 9లో ▶

మహిళా రక్షణకు 181

- మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో టోల్ ఫ్రీ నంబర్
- ఈవ్‌టీజింగ్, గృహ హింస, లైంగిక, వరకట్న వేధింపులపై ప్రత్యేక నజర్
- గోప్యంగా ఫిర్యాదుదారుల వివరాలు



హెల్ప్‌లైన్ ప్రచార వాల్‌పోస్టర్

కరన్‌కోట్(తాండూరు): మహిళలపై పోకిరీల దాడులు, లైంగింక వేధింపులను అరికట్టేందుకు రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 181 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్‌ను ఆందుబాటులోకి తెచ్చారు. ఈ నంబర్ 24 గంటలు పనిచేస్తుంది. మహిళలు పనిచేసే ప్రదేశాల్లో, బస్టాండ్లు, కళాశాలలు వద్ద ఈవ్‌టీజింగ్, గృహ హింస, వరకట్నం మరియు లైంగిక వేధింపులకు గురుతున్న వారు వెంటనే దీనికి ఫోన్ చేయొచ్చు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లేందుకు వెనుకంజ వేసే వారికి స్వాంతన చేకూర్చడంతో పాటు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది.

హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసిన మహిళలకు పోలీస్, శిశు సంక్షేమ మరియు ఆరోగ్య శాఖ వారు సేవలందిచడమేకాకుండా ఆపదలో ఉన్న వారికి అత్యవసర విడిదితోపాటు తాత్కాలిక వసతి కూడా కల్పిస్తారు. ఫిర్యాదుదారుల సమస్య ఎలాంటిదైనా పరిష్కార మార్గం చూపించడమే కాకుండా ఫిర్యాదులను గోప్యంగా ఉంచుతారు. త్వరలోనే దీనిపై విస్తృత ప్రచారం చేయనున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

జోనల్ స్థాయి క్రీడాకారుల ఎంపిక


ఎంపికైన క్రీడాకారులతో వ్యాయామ ఉపాధ్యాయులు

తాండూరు: తాండూరు జోనల్ స్థాయిలో నిర్వహించిన అండర్ – 14, – 17 క్రీడాకారుల ఎంపిక మంగళవారం పూర్తైంది. ఖోఖో, కబడ్డీ విభాగాల్లో స్థానిక ప్రతిభ రెసిడెన్షియల్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన సెలక్షన్స్‌కు బషీరాబాద్, యాలాల, తాండూరు మండలాలకు చెందిన 55 మంది ఎంపికైనట్లు సెలక్షన్స్ కమిటీ జోనల్ కార్యదర్శి గంగయ్య తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు కేశవరెడ్డి, గోపాల్, రాజశేఖర్‌రెడ్డి, బుగప్ప, అజీజ్, రవీందర్‌రెడ్డి, రాములు, హరికృష్ణ, శివకుమార్, గఫార్, శ్రీనివాస్, తాండూరు జోనల్ మాజీ కార్యదర్శి గౌరీశంకర్ తదితరులు ఉన్నారు.

26లోపు సర్టిఫికెట్లు అందజేయండి: డీఎంహెచ్‌ఓ

అనంతగిరి(వికారాబాద్): జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ నుంచి గత జూలై నెలలో వెలువడిన నోటిఫికేషన్ ప్రకారం ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్సుల ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరాలను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.వికారాబాద్.తెలంగాణ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని డీఎంహెచ్‌ఓ దశరథ్ ఒక ప్రకటనలో తెలిపారు. లిస్టులో రిమార్క్ కాలంలో సూచించిన ధ్రువీకరణ పత్రాలను ఈ నెల 26 సాయంత్రం 5గంటల లోపు వికారాబాద్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలోని మొదటి అంతస్తు ఆరోగ్యశ్రీ వార్డులో స్వీకరిస్తామని పేర్కొన్నారు. అనంతరం వచ్చిన అభ్యర్థనలను ఎట్టి పరిస్థితిలోనూ అనుమతించమని స్పష్టంచేశారు.

సుప్రీం కోర్టు తీర్పుపై హర్షం

హైదరాబాద్: త్రిపుల్ తలాక్ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తాము గౌరవిస్తున్నామని బాలల హక్కుల సం ఘం ఉమ్మ డి రాష్ట్రాల గౌరవ అధ్యక్షులు అచ్యుతరావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... పురుషాధిక్యత దుర్మార్గానికి స్వస్తి చెప్పేలా దేశ అత్యున్నత న్యాయస్థాం ఇచ్చిన తీర్పు చాలా మంది మహిళల్లో వెలుగు నింపిందన్నారు.

ఇక.. పక్కా!

సాక్షి వికారాబాద్: జిల్లాలో మొత్తం 2.78లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో గృహ వినియోగానికి సంబంధించి 1.97 లక్షలు, వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించి 58 వేలు, వ్యాపార రంగానికి (కమర్షియల్) 16,800, పరిశ్రమలకు 3,180 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. గతంలో విద్యుత్ బిల్లు చెల్లించడానికి వచ్చిన వారి నుంచి ఆధార్ నంబర్లను సేకరించినా సమాచారం మాత్రం కొంతమందికే చేరుతోంది. అంతేకాకుండా అక్రమ కనెక్షన్లు ఉన్న వారు బిల్లులు చెల్లించకపోవడంతో ఏటా లక్షల రూపాయల ఆదాయాన్ని విద్యుత్ సంస్థలు కోల్పోతున్నాయి.

ఇకనుంచి ప్రతి విద్యుత్ మీటర్‌కు ఆధార్ నంబర్‌ను అనుసంధానించాలని నిర్ణయించారు. ఆధార్ అనుసంధానంతో బిల్లులు నెలనెలా ఎంత మంది చెల్లిస్తున్నారు? బకాయి పడిన వారు ఎంతమంది? అనే విషయాన్ని ఆధార్ నంబరుతో అవలీలగా తెలుసుకునే వీలుంటుంది. మీటర్ రీడింగ్ నమోదు చేసే సమయంలోనే ఆధార్ సంఖ్యతో పాటుగా మొబైల్ నంబర్‌ను విద్యుత్‌శాఖ మీటర్‌కు కేటాయించిన ప్రత్యేక సర్వీసు నంబరుకు అనుసంధానిస్తున్నారు. విద్యుత్ బిల్లుల చెల్లింపు, బకాయలు మొదలుకొని తదితర సేవలన్నీ వినియోగదారుని మొబైల్ నంబర్‌కు సమాచారం అందించే వీలు కలుగుతుంది. మీటర్ రీడింగ్ నమోదు చేయగానే ఎన్ని యూనిట్లు వినియోగించారు? ఎంత బిల్లు ఆ నెలలో చెల్లించాల్సి ఉంటుంది.. తదితర వివరాలన్నీ మొబైల్ ఫోన్‌కు మెసేజ్ రూపంలో వస్తాయి. వినియోగదారుడు బిల్లు చెల్లించగానే బిల్లు చెల్లించినట్లుగా ఫోన్‌కు సమాచారం అందుతుంది. బిల్లు చెల్లించనట్లయితే చెల్లించాలని సూచన కూడా చేరవేస్తారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సేవల కోసం నిర్వహిస్తున్న ఉర్జామిత్ర వెబ్‌సైట్ సేవలను వినియోగదారుని మొబైల్‌కు అందించనున్నారు. విద్యుత్ మీటర్లకు ఆధార్ అనుసంధాన ప్రక్రియ పూర్తయితే విద్యుత్ సరఫరాలో అంతరాయం, మరమ్మతులు చేసే వేళలు, మళ్లీ ఎప్పుడు విద్యుత్ సరఫరా జరుగుతుంది.. తదితర వివరాలు కూడా తెలియజేసే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు.

గతంలో విద్యుత్ మీటర్లు, కనెక్షన్లకూ డీడీలు చెల్లించి కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. ఇక ఆధార్ నమోదు జరిగితే మీటరుకు దరఖాస్తు చేసుకుంటే అ ఫైలు ఎక్కడ ఉంది.. దాని పరిస్థితి ఏమిటి (స్టేటస్), మీటరు ఎన్నిరోజుల్లో బిగిస్తారు.. తదితర వివరాలన్నీ తెలియజేసే అవకాశం విద్యుత్ సంస్థలకు ఉంటుంది. వీటితో పాటుగా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయినప్పుడు, మరమ్మతులకు వచ్చినప్పుడుగాని అధికారులకు సమాచారం చేరవేసే ఎన్నిరోజుల్లో బాగుచేసి ఇస్తారు.. తదితర వివరాలను కూడా మొబైల్‌కు అందించే ఏర్పాట్లు చేస్తారు

సరైన లెక్క తేలుతుంది

విద్యుత్ యూనిట్ల వినియోగానికి, బిల్లుల చెల్లింపులకు వ్యత్యాసముండడంతో ఆధార్ అనుసంధానంతో వీటి లెక్క కూడా పక్కాగా తేలనుందని విద్యుత్ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న మీటర్లు ఎన్ని? వాటిని ఏయే అవసరాలకు వినియోగించుకుంటున్నారు? ఎన్ని బిల్లులు రావాల్సి ఉంది? ఎంత కరెంటును వాడుకుంటున్నారు? ఎంత చెల్లించాల్సి ఉంది? వినియోగానికి, చెల్లింపులకు ఏమైనా తేడాలు ఉంటున్నాయా? అనే విషయాల్లో కూడా ఖచ్చితమైన సమాచారం అందుబాటులో ఉండే అవకాశం ఉంది. దీంతో ఇటు వినియోగదారుడికి, అటు సంస్థలకు కూడా ప్రయోజనం చేకూరవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. దీని ప్రకారంగా విద్యుత్ మీటర్లకు ఆధార్ నంబరును అనుసంధానించే ప్రక్రియను చేపట్టాలని నిర్ణయించింది.

బాల్యం.. బలహీనం

▶ మొదటి పేజీ తరువాయి

చికిత్స కోసం విద్యార్థులకు ఆరోగ్య కార్డులు అందించి విద్యార్థులను సంబంధిత ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నారు. అయితే కొన్ని ప్రాంతాల్లో మొబైల్ హెల్త్ టీంలు పని చేయకపోవడంతో విద్యార్థులకు వైద్యసేవలు అందడం లేదు.

అందుబాటులో లేని డీఈఐసీ కేంద్రం

రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం ద్వారా జిల్లా కేంద్రంలో డీఈఐసీ కేంద్రం ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య సేవలను అందించాలి. అయితే జిల్లాలో విద్యార్థులకు వైద్య పరీక్షలు అందించేందుకు డీఈఐసీ కేంద్రం లేకపోవడంతో విద్యార్థులకు వైద్య సేవలు నిలిచిపోయాయి. మొబైల్ హెల్త్ టీం గతేడాది తాండూరు నియోజకవర్గంలో దాదాపు 3,815 మంది విద్యార్థులు అనారోగ్యంతో ఉండటాన్ని గుర్తించి రెఫర్ చేశారు. అయితే డీఈఐసీ కేంద్రం లేక పోవడంతో ఇప్పటి వరకు విద్యార్థులకు వైద్య సేవలు అందకపోవడం గమనార్హం.

అందేలా చర్యలు తీసుకుంటాం..

ఆర్బీఎస్‌కే మొబైల్ హెల్త్ వైద్య బృందం రెఫర్ చేస్తే విద్యార్థులకు వైద్యం సేవలు అందిస్తాం. ఉమ్మడి జిల్లా ఉన్న సమయంలో డీఈఐసీ కేంద్రం కొండపూర్‌లో ఏర్పాటు చేశారు. వికారాబాద్ జిల్లాలో కేంద్రం ఏర్పాటు కాలేదు. అయినా.. జిల్లా ఆస్పత్రిలోనే విద్యార్థులకు మెరుగైన వైద్యం అందిస్తాం. గుండె జబ్బులు, గ్రహణమొర్రితో బాధపడే విద్యార్థులకు హైదరాబాద్‌కు తరలించి వైద్యం అందిస్తాం.

– దశరథ్, జిల్లా వైద్యాధికారి

గతంలో ఆర్బీఎస్‌కే ద్వారా రెఫర్ చేసిన విద్యార్థుల సంఖ్య...

మండలం	పాఠశాలలు	విద్యార్థుల సంఖ్య	రెఫర్ చేసిన విద్యార్థులు
బషీరాబాద్	34	3238	444
పెద్దేముల్	53	4179	753
యాలాల	60	5800	359
తాండూరు	71	8438	1451
మొత్తం	218	21,655	3007

అంగన్‌వాడీ విద్యార్థుల వివరాలు...

మండలం	అంగన్‌వాడీలు	చిన్నారుల సంఖ్య	రెఫర్
బషీరాబాద్	17	480	36
పెద్దేముల్	53	1708	315
యాలాల	60	1735	241
తాండూరు	91	2830	216
మొత్తం	221	6753	808

ప్రజల సహకారంతోనే నాలాల విస్తరణ

మేయర్ బొంతు రామ్మోహన్

హైదరాబాద్: ప్రజల సహకారంతోనే నాలాల విస్తరణ సాధ్యమవుతుందని నగర మేయర్ బొంతు రామ్మోహన్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్‌లోని ఇందిరానగర్‌లో మంగళవారం ఆయన నాలాను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ముంపు నివారణ చర్యల్లో భాగంగా నాలాల విస్తరణ చేపట్టామని పేర్కొన్నారు. ఇందిరానగర్‌లో 15 అడుగుల మేర నాలా విస్తరణ చేపడితే చాలా మంది నష్టపోయే అవకాశం ఉందని స్థానికులు మేయర్‌కు విన్నవించారు.


ఇందిరానగర్ నాలాను పరిశీలిస్తున్న మేయర్ రామ్మోహన్

అయితే ఉన్న నాలాను విస్తరించడమా? లేక రహదారి వెంబడి తీసుకెళ్లడమా? అనే అంశంపై స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్‌తో చర్చించి తనకు తెలియజేయాలని మేయర్ సూచించారు. కార్యక్రమంలో వెస్ట్‌జోన్ కమిషనర్ హరిచందన, ఉప కమిషనర్ మమత, కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, ఏసీపీ హరి తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పరిశీలన..

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల పెట్రోల్ పంపు వద్ద ప్రధాన రోడ్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యను కార్పొరేటర్లు కొమిరిశెట్టి సాయిబాబా, వి.జగదీశ్వర్‌గౌడ్‌లతో కలిసి మే యర్ మంగళవారం పరిశీలించారు. నల్లగండ్ల హుడా కాలనీ భూగర్భ డ్రైనేజీని తెల్లాపూర్ పంచాయతీ వైపు మళ్లించేందుకు ప్రతిపాదనలు సి ద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదే శించారు. దీనిపై తెల్లాపూర్ సర్పంచ్ మల్లేపల్లి సోమిరెడ్డితోనూ చర్చించారు. డ్రైనేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరించి ఇబ్బందులు లేకుం డా చూడాలన్నారు. కార్యక్రమంలో వెస్ట్‌జోన్ క మిషనర్ హరిచందన, డీసీ వి.మమత, ఈఈ సుదర్శన్, డీఈ కిష్టప్ప పాల్గొన్నారు.

ఆయుధాలకు యూనిక్ కోడ్

- వివరాలు సేకరించాలని రాచకొండ సీపీ ఆదేశం
- డాటాను ఎన్‌డీఏఎల్‌లో నిక్షిప్తం చేయనున్న అధికారులు

సాక్షి, హైదరాబాద్: రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో సాయుధులు ధరించే ఆయుధాలకు విశిష్ట గుర్తింపు సంఖ్య(యునిక్ కోడ్)ను కేటాయించనున్నారు. ఇతర ప్రాంతాల్లో నేరం జరిగిన సందర్భాలతో పాటు ఇతర నగరాలకు వెళ్లినప్పుడు అక్కడి పోలీసులు చేసిన దాడుల్లో ఆయుధాలతో వ్యక్తులు పట్టుబడుతుండటం...వీరికి ఆయుధ లైసెన్స్ ఉందా అని తెలుసుకునేందుకు చాలా సమయం తీసుకుంటుండడంతో ఆయా కేసుల్లో పురోగతి ఉండటం లేదు. పోలీసు దాడుల్లో పట్టుబడిన వారికి ఆయుధ లైసెన్స్ ఉన్నా వారి చెరలోనే కొంత కాలం పాటు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.ఈ అవరోధాలకు చెక్ పెట్టేందుకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆదేశాల ప్రకారం రాచకొండ పోలీసులు నేషనల్ డేటాబేస్ ఆన్ ఆర్మ్స్ లైసెన్స్(ఎన్‌డీఏఎల్)లో నిక్షిప్తం చేసేందుకు సాయుధుల వివరాలను పొందుపరిచేందుకు వారి డేటాను సేకరించాలని పోలీసు కమిషనర్ మహేష్ భగవత్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటివరకు సేకరించిన పూర్తి సమాచారాన్ని పంపడంతో పాటు మరికొంత మంది ఉంటే వారి ఆయుధాల సమాచారాన్ని సేకరించాలన్నారు. ఈ డేటాను ఎన్‌డీఏఎల్‌లో నిక్షిప్తం చేయడం ద్వారా ఆయుధ యజమానులకు 'ఆధార్' నంబర్ మాదిరిగానే విశిష్ట గుర్తింపు సంఖ్యను కేంద్రం జారీ చేయనుంది. దీనిని ఆయుధదారులకు తెలపడంతో వారు ఇతర ప్రాంతాలకు వెళ్లిన సమయాల్లో ఒకవేళ పోలీసులు పట్టుకున్నా లైసెన్స్ కోడ్ నంబర్ చెబితే ఆన్‌లైన్‌లోనే చెక్‌చేసి సజావుగా ఉంటే వదిలిపెట్టే అవకాశముంది. చాలా నేరాల్లో సాయుధులను గుర్తించడంలో ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య క్రియాశీలక పాత్ర పోషిస్తుందని పోలీసు అధికారులు పేర్కొంటున్నారు.

ప్రేమ విఫలం.. విద్యార్థి ఆత్మహత్య



సాయికిరణ్

సాక్షి, హైదరాబాద్: యువతి తన ప్రేమను నిరాకరించిందని వనస్థాపానికిలోనైన బీటెక్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఎల్‌బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. నిజామాబాద్‌కు చెందిన సాయికిరణ్(20) ఎల్‌బీనగర్ మసీదు గల్లీలో తన స్నేహితులతో కలిసి ఉంటున్నాడు. మహావీర్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. అతను ఓ యువతిని ప్రేమిస్తుండగా ఆమె అతడి ప్రేమను తిరస్కరించింది. మనస్తాపానికి లోనైన సాయికిరణ్ సోమవారం అర్ధరాత్రి ఇంటిపై ఉన్న స్టోర్ రూంలోకి వెళ్లి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం ఉదయం దీనిని గుర్తించిన స్నేహితులు నారాయణగూడలో ఉంటున్న అతడి సోదరుడికి సమాచారం అందించారు. అతను సంఘటనాస్థలానికి చేరుకుని మృతుడి బ్యాగుల్లో గాలించగా ప్రేమ విషయం వెల్లడయ్యింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నర్సింహ్మా తెలిపారు.

గ్రాంట్ల పేరుతో 'టెండర్'

- ప్రభుత్వ రంగ సంస్థ నుంచి రూ.5.5 లక్షలు స్వాహా
- నిందితుడిని అరెస్టు చేసిన సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు



అంజద్ సాహేల్ అహ్మద్

సాక్షి, హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్ ఇప్పిస్తానంటూ ప్రభుత్వ రంగ సంస్థకు రూ.5.5 లక్షల టోకరా వేసిన నిందితుడిని సీసీఎస్ ఆధీనంలోని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోకు చెందిన అంజద్ సోహైల్ అహ్మద్ ఢిల్లీ కేంద్రంగా ఈ మోసానికి పాల్పడ్డాడని, అతడిపై గుజరాత్‌లోనూ కేసులు ఉన్నట్లు డీసీపీ అవినాష్ మహంతి మంగళవారం తెలిపారు. అంజద్ ఆన్‌లైన్‌లో టెండర్ 247.కామ్ పేరుతో వెబ్‌సైట్ ఏర్పాటు చేశాడు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని మానవ వనరుల అభివృద్ధి సంస్థకు (హెచ్‌ఆర్డీ) తాము అనుబంధంగా పని చేస్తున్నామని, తమ వద్ద రిజిస్టర్ చేసుకుంటే వివిధ టెండర్ల సమాచారంతో పాటు గ్రాంట్లు సైతం ఇప్పిస్తామంటూ ప్రచారం చేసుకున్నాడు. దీనికి ఆకర్షితులైన బంజారాహిల్స్‌లోని ఏపీ ప్రొడక్టవిటీ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.శ్రీనివాస్ రఘు తన సంస్థ తరపున రూ.17 వేలు చెల్లించి రిజిస్టర్ చేసుకున్నాడు. హెచ్‌ఆర్డీ ఆధీనంలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ స్టడీస్ అందించే గ్రాంట్‌కు సంబంధించిన టెండర్లు ఉన్నాయంటూ అంజద్ తన వెబ్‌సైట్‌లో పొందుపరిచాడు. దీంతో తెలంగాణ, ఏపీలకు ఉమ్మడిగా పని చేస్తున్న ఏపీ ప్రొడక్టవిటీ కౌన్సిల్ (ఏపీపీసీ) ఈఎండీ కింద రూ.లక్ష చెల్లించేందుకు సిద్ధమై అంజద్‌ను సంప్రదించింది. తన భార్య బ్యాంకు ఖాతా వివరాలు ఇచ్చిన నిందితుడు అందులో నగదు జమ చేయించుకున్నాడు. రాష్ట్రంలోని సిద్ధిపేట, కరీంనగర్, పెద్దపల్లి, మెదక్ జిల్లా కేంద్ర పథకాల అమలుకు సంబంధించిన టెండర్ ఏపీపీసీకే దక్కిందని నమ్మించి రూ.2.27 కోట్లు పొందడానికి రూ.4.44 లక్షలు గ్యారెంటీగా చెల్లించాలని చెప్పాడు. దీంతో ఏపీపీసీ తరపున శ్రీనివాస్ ఆ మొత్తాన్ని జూబ్లీహిల్స్‌లోని ఆంధ్రాబ్యాంక్ నుంచి నిఫ్ట్ పద్ధతిలో అంజద్ చెప్పిన ఖాతాలోకి జమ చేశాడు. అయితే ఈ ఖాతాపై అనుమానం వ్యక్తం చేస్తూ బ్యాంకు అధికారులు ఏపీ ప్రొడక్టవిటీ కౌన్సిల్‌కు ఈ-మెయిల్ ద్వారా సమాచారం ఇవ్వడంతో దీనిపై ఆరా తీసిన ఏపీపీసీ అధికారులు జరిగిన మోసం తెలుసుకుని సీసీఎస్ ఆధీనంలోని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏసీపీ కేసీఎస్ రఘువీర్ నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్ జి.శంకర్‌రాజు కేసు దర్యాప్తు చేశారు. నిందితుడి కోసం గాలిస్తున్న నేపథ్యంలో ఇలాంటి నేరాలే చేసిన ఆరోపణలపై అంజద్‌ను గుజరాత్‌లోని అడాల్జ్ పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుసుకున్నారు. దీంతో అక్కడికి వెళ్లిన బృందం నిందితుడిని పీటీ వారెంట్‌పై అరెస్టు చేసి సిటీకి తీసుకువచ్చి రిమాండ్‌కు తరలించింది.

విద్యుత్‌శాఖ నిర్లక్ష్యానికి రైతు బలి

- ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆన్ చేయబోయి మృత్యువాత
- భార్య కళ్లెదుటే గిలగిల కొట్టుకుంటూ దుర్మరణం
- మంచాల మండలం లోయపల్లిలో ఘటన



ధర్మానాయక్

మంచాల: విద్యుత్ శాఖ నిర్లక్ష్యం నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. ట్రాన్స్ ఫార్మర్ వద్ద షాక్ కొడుతోందని ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించక పోవండతో ఓ రైతు ప్రాణాలు కొల్పోయ్యాడు. వివరాలు ఇలా ఉన్నాయి... మంచాల మండల పరిధిలోని లోయపల్లి గ్రామానికి చెందిన కొర్ర ధర్మనాయక్ (45) వృత్తి రీత్యా రైతు. తనకున్న రెండెకరాల్లో వరి సాగు చేశాడు. మంగళవారం మధ్యాహ్నం పొలంలో వరి పంటకు నీరు పెట్టడానికి వెళ్లాడు. నీళ్లు రాకపోవడంతో ధర్మనాయక్ పరిశీలించి ట్రాన్స్‌ఫార్మర్ ఆఫ్ అయ్యిందని గమనించాడు. వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం ఇచ్చాడు. అయినా వారు స్పందించలేదు. గత్యంతరం లేక తనే కాళ్లకు చెప్పులు వేసుకొని, కర్రకు బట్ట చుట్టి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆన్ చేయడానికి ప్రయత్నించాడు. కరెంట్ షాక్ తగలడంతో ధర్మనాయక్ అక్కడికక్కడే ప్రాణాలు కొల్పోయ్యాడు. సంఘటన జరిగిన సమయంలో ధర్మానాయక్‌కు భార్య రాజీ అక్కడే ఉంది. భర్త విద్యుత్ షాక్‌తో గిలగిలా కొట్టుకుని ప్రాణాలు కోల్పోతుంటే ఏం చేయలని నిస్సహాయ స్థితిలో ఉండిపోయింది. మృతుడికి భార్య రాజీతో పాటు రమేష్‌నాయక్, సురేష్ నాయక్ అనే ఇద్దరు కుమారులు, కూతురు కవిత ఉంది. రైతుల ఒత్తిడి మేరకు విద్యుత్ శాఖ అధికారులు సంఘటన స్థలానికి వచ్చారు. విద్యుత్ శాఖ నుండి రూ.4లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

సంఘటనపై విచారణ జరపండి

– ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

రైతు ధర్మానాయక్ మృతి విషయంలో విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం తేలితే బాధ్యులను వెంటనే సస్పెండ్ చేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ధర్మానాయక్ చనిపోయాడని మంచాల ఎంపీపీ జయమ్మ ఎమ్మెల్యేకు మంగళవారం సమాచారం ఇచ్చారు. ఎమ్మెల్యే వెంటనే విద్యుత్ శాఖ డీఈఈ సురేందర్‌రెడ్డికి ఫోను చేసి సంఘటనపై విచారణ జరిపించాలని.. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం ఉన్నట్టు తేలితే వారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. బాధిత రైతు కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు.

బాలిక అదృశ్యం



శ్వేత

ధారూరు (వికారాబాద్): ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన బాలిక అదృశ్యమైన సంఘటన ధారూరు మండలంలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ సంతోశ్‌కుమార్ వివరాల ప్రకారం.. ధారూరు మండలం రుద్రారం గ్రామానికి చెందిన మంత్రి శ్వేత (17) ఈనెల 20వ తేదీన అర్ధరాత్రి ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయింది. ఆ తర్వాత ఎంతకు బాలిక ఇంటికి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు చుట్టుపక్కల, బంధువుల వద్ద గాలించినా ఆచూకీ లభించ లేదు. దీంతో తండ్రి మంత్రి శంకరయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాలిక వెళ్లిన సమయంలో వంగపువ్వు, తెల్లని రంగులో పంజాబీ డ్రెస్ వేసుకొని, 4.2 అడుగుల ఎత్తులో ఉంటుందని వివరించారు. ఎవరికైనా కనిపిస్తే సమాచారం అందించాలని కోరారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జంతు వ్యర్థాలతోనే ఆహార పదార్థాల తయారీ

జిల్లా ఇన్‌చార్జి ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఖలీల్ నిర్ధారణ



ధారూరు పోలీస్‌స్టేషన్ ఆవరణలో అధికారులు

ధారూరు (వికారాబాద్): మరియా ఫీడ్ కంపెనీలో స్వాధీనం చేసుకున్న ఎముకల నూనె, డాల్డా, కొవ్వు, ఎముకల పౌడర్‌ను మంగళవారం రంగారెడ్డి జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఎంఏ ఖలీల్ (జిల్లా ఇన్‌చార్జి) పరిశీలించారు. ధారూరు పోలీస్‌స్టేషన్‌లో సోమవారం పరిశీలింఆరు. ధారూరు మండలంలోని దోర్నాల్ సమీపంలోని మరియా ఫీడ్ కంపెనీ పదార్థాలు జంతువుల ఎముకలతో తయారు చేసినవని నిర్ధారించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మానవులకు ఆహార పదార్థంగా ఇవి ఉపయోగపడవని, జంతు వ్యర్థాలతో వీటిని తయారు చేసినట్లు స్పష్టం చేశారు. కుల్కచర్లలో ఇటీవల పోలీసులు స్వాధీనం చేసుకున్న వంటనూనెలను పరీక్షలు చేయగా కల్తీ నూనెలని బయటపడ్డాయని తెలిపారు. తాండూరులో రెండు పెరుగు, ఒక వంటనూనె నమూనాలను సేకరించి పంపామని, వికారాబాద్‌లోని ఓ హోటల్‌లో బిర్యానీ, వంటనూనె నమూనాలను సేకరించి ల్యాబ్‌లో పరీక్షించగా నాణ్యత లేదని తేలినట్లు చెప్పారు.

భార్య ఆత్మహత్యకు కారణమైన భర్తకు జైలు

సాక్షి, హైదరాబాద్: భార్య బలవన్మరణానికి కారకుడైన భర్తకు నాంపల్లి ఏడో మెట్రో పాలిటన్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఐదేళ్ల జైలు శిక్ష, రూ. వెయ్యి జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు చెప్పారు. బోరబండ బంజారానగర్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్, బోజగుట్టకు చెందిన శ్రావణి దంపతులు. మద్యానికి బానిసైన ప్రవీణ్ తరచూ తాగివచ్చి భార్యను శారీరకంగా, మానసికంగా హింసించేవాడు. అతడి వేధింపులు భరించలేక 2014 మే 31న ఆమె నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తీవ్రంగా గాయపడిన శ్రావణి ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరుసటి రోజు మృతి చెందింది. నిందితుడు కుమార్‌పై ఎస్‌ఆర్‌నగర్ పోలీసు లు కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించి న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో మోసం

సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి మోసం చేసిన వ్యక్తులపై ఎల్‌బీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుతో సంబంధం ఉన్న ఓ వ్యక్తిని మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా మరో ఐదుగురు పరారీలో ఉన్నారు. ఎస్‌ఐ నర్సింహ్మా కథనం ప్రకారం.. కర్మన్‌ఘాట్‌కు చెందిన సుమతికి గతేడాది మీర్‌పేట లెనిన్‌నగర్‌కు చెందిన సుధాకర్ పరిచయమయ్యాడు. మోహన్‌రావు అనే వ్యక్తికి సీఎం దగ్గరి బంధువని, ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తాడని ఆమెను నమ్మింఇ రెండుసార్లు కలిసి రూ.9 లక్షలు తీసుకున్నాడు. నెలలు గడుస్తున్నా ఉద్యోగం ఇప్పించకపోవడం, డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో సుధాకర్, మోహన్‌రావు, నగేష్, వినోద్, శరత్‌లపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

వికారాబాద్ | బుధవారం | ఆగస్టు | 23 | 2017 సాక్షి

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాలు, జార్ఖండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, తూర్పు రాజస్తాన్, దక్షిణ హరియాణా, ఢిల్లీల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

వికారాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం

32.9°/23.1°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.1	28.5
కోల్‌కతా	32.7	27.3
బెంగళూరు	28.0	21.1
ముంబై	31.3	22.2
చెన్నై	31.8	27.3

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	36.9/25.3	కర్నూలు	34.0/24.8
గుంటూరు	35.6/24.8	రాజమండ్రి	34.0/24.5
విజయవాడ	35.4/25.2	నల్లగొండ	33.6/26.0
నెల్లూరు	35.1/26.1	శ్రీకాకుళం	33.1/26.0
ఖమ్మం	34.8/22.0	విజయనగరం	33.1/26.0
వరంగల్	34.6/25.0	హైదరాబాద్	32.9/23.1
అనంతపురం	34.6/24.5	రంగారెడ్డి	32.9/23.1
కాకినాడ	34.4/26.5	విశాఖపట్నం	32.3/26.8
తిరుపతి	34.4/24.0	మహబూబ్‌నగర్	32.3/23.6
కడప	34.3/25.0	కరీంనగర్	31.8/23.5
చిత్తూరు	34.3/24.0	నిజామాబాద్	30.6/22.5
ఏలూరు	34.0/27.5	మెదక్	30.4/20.5
తాడేపల్లిగూడెం	34.0/27.5	ఆదిలాబాద్	29.6/20.8

బుల్లితెర www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 ఎలక్షన్ డే
ఉ.09.30 ఎలక్షన్ డే
ఉ.10.00 ఎలక్షన్ డే
ఉ.10.30 ఎలక్షన్ డే
మ.02.30 ఎలక్షన్ డే
సా.04.30 ఎలక్షన్ డే
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అయ్యప్ప దీక్ష
ఉ.09.30 స్నేహగీతం
మ.12.00 రగడ
మ.03.00 నా ఇష్టం
రా.09.00 ఇడియట్



మూవీస్ నౌ
ఉ.06.30 ల్యాండ్ ఆఫ్ ద డెడ్
ఉ.08.20 ద బౌర్న్ అల్టిమేటం
ఉ.10.30 బిగ్ హీరో 6
మ.02.25 యాంట్-మ్యాన్
సా.06.25 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌టీవో
ఉ.06.16 ప్యాసింజర్ 57
ఉ.09.25 ఫూల్స్ గోల్డ్
ఉ.11.28 స్టెప్ అప్
సా.06.55 10,000 బి.సి.
రా.09.00 గెట్ స్మార్ట్



స్టార్ గోల్డ్
ఉ.09.30 చాందినీ చౌక్ టు చైనా
మ.12.45 కృష్ణా కాటేజ్
మ.03.30 ప్రేమ్ రతన్ ధన్ పాయో
సా.06.55 సింగం
రా.10.00 విధ్వంసక్:ద డెస్ట్రాయర్



మా మూవీస్
ఉ.07.00 మళ్లీ మళ్లీ ఇది రానిరోజు
ఉ.09.00 మాస్
మ.12.00 జోకర్
మ.03.00 అల్లరి బుల్లోడు
సా.05.00 100% లవ్



జీ సినిమా
ఉ.04.45 క్యోం! హో గయా నా
ఉ.07.57 ఫటా పోస్టర్ నిఖ్‌లా హీరో
మ.02.45 ఆర్జూ
సా.06.05 మేరా బద్లా: రివెంజ్
రా.09.00 ఇంటర్నేషనల్ రౌడీ







- ప్రథమ చికిత్సతో ప్రాణాలు కాపాడవచ్చు
- రేగడదోస్వాడ పశువైద్యాధికారి శ్రీలత

పాముకాటు నుంచి..
పశువులను రక్షించుకోవాలి

షాబాద్: పశువులు పాముకాటుకు, విద్యుదాఘాతానికి గురైనా, విషపూరితమైనవి తిని ప్రాణాపాయ స్థితికి చేరినా రైతులు ఆందోళన చెందకుండా ప్రథమ చికిత్స అందించి వాటిని కాపాడుకోవచ్చని రేగడిదోస్వాడ పశువైద్యాధికారి శ్రీలత తెలిపారు. ఆమె పలు సూచనలు, సలహాలు అందజేశారు. పశువులను పాముకాటు వేస్తే వైద్యులను సంప్రదించేలోపే ప్రథమ చికిత్స అందిస్తే ప్రమాదం నుంచి తప్పించవచ్చు. పశువులకు ఏదైనా ప్రమాదం సంభవిస్తే వాటిని గాలి బాగా సోకే ప్రదేశానికి చేర్చాలి. శ్వాస బాగా అందేలా చూడాలి. రక్తస్రావం కాకుండా చూసి వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

పాముకాటుకు గురైతే...

పచ్చిక బయళ్లు, పొలం గట్లపై, నీటి గుంతల చుట్టూ పశువులు మేయడానికి వెళ్లినప్పుడు పాముకాటుకు గురవుతుంటాయి. ఈ నేపథ్యంలో వెంటనే పాము విషం పశువుల రక్తనాళాల్లోకి చేరి శరీరం అంతా పాకి రక్తప్రసరణ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. ఫలితంగా పశువులు మరణించే ప్రమాదం ఉంది. పాముకాటు వేసిన ప్రదేశం ఎర్రగా మారి వాపు రావడంతో ఆ ప్రదేశంలో రెండు గాట్లు వెంబడి రక్తం వచ్చినట్లుగా కనిపిస్తుంది. కాటుకు గురైన 90నిముషాల తర్వాత పశువులపై ప్రభావం కనిపిస్తుంది. పశువు కిందపడిపోవడం, నోటి వెంట ఎక్కువగా సొంగ కారడం, కళ్లు తేలేయడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

చికిత్స పద్ధతి

పాముకాటు వేసిన చోట చెడు రక్తం బయటకి వచ్చేటట్లు గట్టిగా వత్తాలి. అందుబాటులో టించర్ ఉన్నట్లయితే దానిని పాముకాటు వేసిన ప్రదేశంలో పూయాలి. విషం పశువు శరీరంలోకి ప్రవేశించకుండా కాటుపై భాగాన్ని తాడు గాని, బట్టతో గాని గట్టిగా బిగించి కట్టాలి. ఆ తర్వాత వైద్యుడిని సంప్రదించి యాంటీవీనస్ టీకా వేయించాలి.

విద్యుదాఘాతానికి గురైతే..

ఎక్కువ ఓల్టేజీ ప్రసారమయ్యే విద్యుత్ తీగలు తగలడం వల్ల, ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ తీగలకు విద్యుత్ సరఫరా కావడం, పిడుగుపాటుతో పశువులు మృత్యువాత పడతాయి. విద్యుదాఘాతం ఓల్టేజీని బట్టి దాని ప్రభావం ఉంటుంది. పశువు శరీరంపై కాలిన మచ్చలు కనబడుతాయి. షాకుకు గురైతే గిలగిల కొట్టుకుంటూ స్పృహ కోల్పోతాయి.

చికిత్స ఇలా..

పశువు విద్యుదాఘాతానికి గురైనపుడు నేరుగా పశువులను ముట్టుకోవడం గాని, తీగలను తప్పించే ప్రయత్నం గాని చేయకూడదు. విద్యుత్ ఓల్టేజీ ఎక్కువగా ఉన్నప్పుడు పశువు మరణిస్తుంది. తక్కువ ఓల్టేజీ వల్ల విద్యుదాఘాతం కలిగినప్పుడు చెక్క కర్రతో కొట్టి వేరుచేయాలి. అవసరాన్ని బట్టి నరాల బలహీనతకు గాయాలు నయమయేందుకు పశువైద్యులను సంప్రదించాలి. వర్షాకాలం పశువులను చెట్లకింద ఉంచకూడదు. గృహాల్లో, పొలాల వద్ద ఉన్న విద్యుత్ తీగలకు ఎర్తింగ్ ఇన్సులేషన్ తప్పకుండా ఇవ్వాలి.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	130	150

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ బాగా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 5 కంపార్టుమెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం:

గదుల వివరాలు:

ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు – 15 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – 10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం



రాజా బహదూర్ సేవలు చిరస్మరణీయం



వేంకటరామారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రఘుపతిరెడ్డి తదితరులు

హైదరాబాద్: సమాజాభివృద్ధికి, విద్యా వ్యాప్తికి రాజా బహదూర్ వేంకటరామారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని రాజా బహదూర్ వేంకటరామారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఎడ్ల రఘుపతిరెడ్డి అన్నారు. రాజా బహదూర్ 149వ జయంతి సందర్భంగా మంగళవారం నారాయణగూడ వైఎంసీఏ చౌరస్తాలోని వేంకటరామారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేంకటరామారెడ్డి నగరంలో పేద విద్యార్థుల కోసం వసతి గృహాలు, మహిళా కళాశాలలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎస్.ఇంద్రసేనారెడ్డి, సొసైటీ కార్యదర్శి కుందవరం వెంకటరెడ్డి, ఎం.పాపారెడ్డి, రెడ్డి మహిళా హాస్టల్ కార్యదర్శి పి.స్వరూపారాణి, ఎస్.హనుమాన్‌రెడ్డి, కె.మట్టారెడ్డి, ఎం.భారతి, ప్రొఫెసర్ కె.చంద్రశేఖర్‌రెడ్డి, ఎం.రఘునందన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు. సోదరులతో విభేదాలు. శ్రమ తప్ప ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: బంధువర్గం నుంచి ఒత్తిడులు. ఆధ్యాత్మిక చింతన. పనులు ముందుకు సాగవు. ప్రయాణాల్లో మార్పులు. దైవదర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.



మిథునం: నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తలు వింటారు. కొత్త విషయాలు తెలుస్తాయి. విద్యార్థుల కలలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమ తప్పకపోవచ్చు. కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆకస్మిక ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

కన్య: రుణదాతల ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువులతో తగాదాలు. అనారోగ్యం. ఊహించని ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

తుల: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం. ఆస్తి విషయాలలో ఒప్పందాలు. వాహనయోగం. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఒడిదుదుకులు తొలగుతాయి.

వృశ్చికం: చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. పలుకుబడి పెంచుకుంటారు. విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

ధనుస్సు: పనుల్లో ఆటంకాలు. దుబారా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దూరపు బంధువుల కలయిక. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

మకరం: ఆదాయానికి మించి ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. పనులలో ఆటంకాలు. స్నేహితులతో కలహాలు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలలో పురోభివృద్ధి. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి.

మీనం: చిరకాల మిత్రులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. వాహనయోగం. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

– సింహంభట్ల సుబ్బారావు



7వరోజుకు చేరిన సెర్ప్ ఉద్యోగుల సమ్మె



వికారాబాద్ అర్బన్: తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ సెర్ప్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె మంగళవారంతో 7వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సెర్ప్ సిబ్బంది మొఖానికి నల్లగుడ్డలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. సెర్ప్ ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, ఆరోగ్య భద్రత, ఆరోగ్య బీమా కల్పించాలని కోరారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

మట్టి విగ్రహాలే మేలు

అనంతగిరి: వినాయక చవితికి మట్టి విగ్రహాలను పెట్టాలని సీడ్ స్వచ్ఛంధ సంస్థ సీఈఓ ఎస్.నాగబ్రహ్మాచారి అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రంగులతో తయారు చేసిన విగ్రహాలను గ్రామస్తులు ఎవరూ వాడకూడదని, తద్వారా మట్టి వినాయక విగ్రహాలను పూజించి భక్తిని తెలియజేయాలని కోరారు. మండలంలోని మదన్‌పల్లి, నారాయణపూర్, గిరిగేట్‌పల్లి గ్రామాల్లో బయోడైవర్సిటీ కమిటీల సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవవైవిధ్య కార్యక్రమాల్లో అందరి భాగస్వాములుగా కావాలన్నారు. సహజ వనరుల సంరక్షణ, పరిరక్షణ జరిగితే తప్పా తరిగిపోతున్న వృక్ష, జంతు సంపదలను కాపాడకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందన్నారు. ఈ విషయంలో స్థానిక సంస్థలు తమ బాధ్యతలను గుర్తించి తరిగిపోతున్న వృక్ష, జంతు సంపదను పెంపొందించుకునేందుకు సంప్రదాయ ఆహార పంటలు, ఔషధ నిలయాలు జంతు ఆవాసాలను క్రమం తప్పకుండా సమతౌల్యంగా ఉండేటట్లు చూడాలని దీనికి రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వ సహాయంతో ఒక చట్టాన్ని 2002లో తీసుకొచ్చిందని అన్నారు. దాంట్లో భాగంగానే ఉమ్మడి వనరులను కాపాడుకుని, వాటివల్ల వచ్చే లాభాలను స్థానిక సంస్థలు అనుభవించి తరిగిపోతున్న సంపదను వృద్ధి చేయుటకు బాధ్యత వహించాలన్నారు. తరగిపోతున్న జంతువులు, వృక్షాలను ఔషధ మొక్కల గురించి తమతమ ప్రదర్శనలతో గ్రామస్తులకు వివరించారు. ప్రదర్శనలో చాకచక్యంగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో సీడ్ స్వచ్ఛంద సంస్థ ప్రోగాం మేనేజర్ పరమానందం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, వరలక్ష్మి, గోపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, సర్పంచ్‌లు మాణెమ్మ, నర్సింహులు, సుభాన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వినాయక విగ్రహాలతో విద్యార్థులు



విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న అతిథులు

మొక్కల పెంపకం అందరి బాధ్యత



నవాబుపేట: ఎల్లకొండలో సీడ్‌బాల్స్ విసురుతున్న ఎంపీపీ



బంట్వారం: కొల్లం అడవిలో సీడ్ బాల్స్ విసిరేస్తున్న దృశ్యం

నవాబుపేట: హరితహారంలో భాగంతా మొక్కలు పెంచడం అందరి బాధ్యత అని ఎంపీపీ పాండురంగారెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లకొండ గుట్టపై మంగళవారం విత్తన బంతులు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రమీల, ఈఓఆర్‌డీ అనిత, సర్పంచ్ పద్మమ్మ, ఏపీఓ లక్ష్మి, కార్యదర్శి వెంకట్‌లక్ష్మి, మాజీ సర్పంచ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

బంట్వారం అడవిలో విత్తన బంతులు

బంట్వారం: విద్యార్థులు తయారు చేసిన విత్తన బంతులను బంట్వారంలోని కొల్లం అడవిలో స్థానిక సర్పంచ్ చంద్రకళ, ఎంపీడీఓ కృష్ణకుమారి తదితరులు మంగళవారం విసిరేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కృష్ణకుమారి మాట్లాడుతూ దాదాపు 20 రకాల విత్తనాలతో విద్యార్థులు విత్తన బంతులు తయారు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రప్ప, నాయకులు సిద్ధిరాములుస్వామి, ఏపీఓ నరోత్తంరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, టీఏలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతీ చిన్నారికో మొక్క: ఎంపీడీఓ

మోమిన్‌పేట: ప్రతీ గ్రామంలో చిన్నారికో మొక్క అందజేయాలని ఎంపీడీఓ శైలజరెడ్డి అన్నారు. మండలంలోని దుర్గంచెర్వు, చక్రంపల్లి గ్రామాల్లో విత్తన బంతులను గ్రామాల సమీపంలోని అడవిలో మంగళవారం విసిరేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో విత్తన బంతులను విసరాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మాధవి, శశికళ, ఈఓపీఆర్‌డీ లక్ష్మి, కార్యదర్శులు మాధవి, సుగుణ, నాయకులు వేమారెడ్డి, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమ్మెతో మూతపడిన బ్యాంకులు

అనంతగిరి: బ్యాంకు ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న సమ్మెతో మంగళవారం వికారాబాద్‌లోని జాతీయ బ్యాంకులన్నీ మూతపడ్డాయి. జాతీయ బ్యాంకుల్లో సిబ్బంది లేకపోవడంతో బ్యాంకు పరిసరాలన్నీ నిర్మానుష్యంగా మారాయి. సమ్మెకు ఒకరోజు పిలుపు ఉండడంతో మూతపడ్డాయి.



వికారాబాద్‌లో మూతపడిన బ్యాంక్

న్యూస్ బాక్స్

డబుల్ బెడ్ రూం ఇళ్లకు స్థల సేకరణ

మోమిన్‌పేట: మండల కేంద్రంలోని 334 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం కోసం స్థలాన్ని మంగళవారం పరిశీలించారు. టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు నరోత్తంరెడ్డి, సర్పంచ్ వడ్ల చంద్రయ్య, ఎంపీటీసీ సభ్యుడు ప్రభు, పార్టీ మండల అధ్యక్షుడు మహంత్ స్వామి, వీఆర్‌ఓ వెంకన్న, సర్వేయర్ సుధాకర్ ఈ స్థల సేకరణ పనులు చేపట్టారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం వెనుక ఉన్న 1.30 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇళ్ళు నిర్మించేందుకు సన్నహాలు ముమ్మరం చేశారు. ఇప్పటికే ఇళ్లను నిర్మించేందుకు టెండర్లు ఖాయం కావడంతో త్వరలో పనులు చేపట్టేందుకు సన్నాహాలు ముమ్మరంచేశారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

వికారాబాద్: ప్రతిఒక్కరూ తమ ఇళ్ల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తుమ్మలపల్లి సర్పంచ్ తుల్జమ్మ సూచించారు. ప్రధాన వీధుల్లో రోడ్ల పక్కన, ఇళ్ల ముందు గ్రామ కంఠంలోని ఖాళీ ప్రదేశాల్లో పెరిగిన మొక్కలకు గడ్డి మందును మంగళవారం పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే గ్రామం బాగుంటుందన్నారు. తమ ఇంటి నుంచి సేకరించిన చెత్త ఎక్కడపడితే అక్కడ వేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగయ్య, ఉపాధి ఎఫ్‌ఏ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



గడ్డి మందును పిచికారీ చేస్తున్న దృశ్యం

లోకల్ వాయిస్

బస్సు సౌకర్యం కల్పించాలి



వికారాబాద్ అర్బన్: వికారాబాద్‌లోని ఆర్టీసీ డిపో ఉన్నా చుట్టుపక్కల గ్రామాలకు బస్సులు వెళ్లడంలేదు. దీంతో ఆయా గ్రామాల నుంచి చాలా మంది విద్యార్థులు కళాశాలలకు, పాఠశాలలకు సమయానికి చేరుకోలేక పోతున్నారు. ప్రైవేటు వాహనాలతో రోజు రావాలంటే ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

- మనోజ్‌గౌడ్, ఏబీవీపీ నాయకుడు

రోడ్డు పనులు పూర్తి చేయాలి



వికారాబాద్ అర్బన్: వికారాబాద్ నుంచి సదాశివపేట్ వెళ్లే రోడ్డు మరమ్మతు పనులను త్వరగా పూర్తిచేయాలి. కేవలం కిలోమీటర్ పనులు చేసేందుకు అధికారులు, కాంట్రాక్టర్ నెలల కొద్ది ఆలస్యం చేస్తున్నారు. రోడ్డుపై మట్టి పోసి రెండు నెలలు గడుస్తున్నా బీటీ వేయడంలేదు. పనుల్లో ఆలస్యం జరగడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పనులు పూర్తి చేయాలి.

- విక్రమ్ రెడ్డి, పులుమద్ది

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వెంకటరామారెడ్డి సేవలు మరువలేనివి

వికారాబాద్ అర్బన్:

రాజా బహదూర్ వెంకటరామా రెడ్డి సేవలు మరువలేనివని రెడ్డి జాగృతి సంఘం జిల్లా అధ్యక్షుడు పోలీస్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రెడ్డి హాస్టల్ వ్యవస్థాపకుడు రాజాబహదూర్ వెంకటరామా రెడ్డి 149వ జయంతిని పట్టణంలోని కొండ బాలకృష్ణారెడ్డి గార్డెన్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం కాలంలో కోత్వాల్‌గా పనిచేసిన వెంకటరామారెడ్డి పేదరెడ్డి కులస్తుల కోసం హైదరాబాద్‌లో రెడ్డి హాస్టల్‌ను నెలకొల్పినట్లు తెలిపారు. రెడ్డి హాస్టల్‌లో కేవలం రెడ్డిలకే కాకుండా ఇతర కులాల్లోని పేదలకు కూడా అవకాశం కల్పించి తన సేవా భావాన్ని చాటుకున్నారన్నారు. వెంకటరామారెడ్డి లాంటి మానవతావాది రెడ్డి కులంలో పుట్టడం గర్వించదగ్గ విషయమన్నారు. ఆయన ఆశయాలన్ని కొనసాగించేందుకు రెడ్డి కులస్తులంతా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి జిల్లా నాయకులు ఉపేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సుభాన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, మద్ది బుచ్చిరెడ్డి, వీరారెడ్డి, మహిపాల్ రెడ్డి, సంజీవరెడ్డి, సాయిచరణ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ధర్మాన్ని పాటించాలి



మాట్లాడుతున్న చిక్‌సుగూర్ పీఠాధిపతి డాక్టర్ సిద్ధిలింగ మహాస్వామి



వీరమణిని సన్మానిస్తున్న వీరశైవ సంఘం సభ్యులు

చిక్‌సుగూర్ పీఠాధిపతి డాక్టర్ సిద్ధిలింగ మహాస్వామి

కొడంగల్ రూరల్:

ప్రతిఒక్కరూ ధర్మాన్ని పాటిస్తూ దైవారాధన చేయడంతో సాధ్యంకానిది ఏదీ ఉండదని కర్ణాటకలోని చిక్‌సుగూర్ పీఠాధిపతులు డాక్టర్ సిద్ధిలింగ మహాస్వామి అన్నారు. శ్రీనిరంజనమఠంలో శ్రావణమాస ముగింపు వేడుకల్లో వీరశైవ లింగాయత్ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన భక్తులకు మంగళవారం పలు ప్రవచనాలు అందించారు. శ్రావణమాసం ఎంతో పవిత్రమైనదని, నిర్మలమైన మనసుతో భగవంతున్ని ఆరాధిస్తే శక్తి సామర్థ్యాలు పెరుగుతాయని అన్నారు. ఇందుకు శ్రీబసవేశ్వరుని చరిత్ర నిదర్శనమన్నారు. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలోని 770 మఠాలకు పూజ్య మఠం కొడంగల్‌లోని శ్రీనిరంజన మఠమని అన్నారు. ప్రతిరోజు నిత్య పూజలు, అన్నదానం, భక్తి, లింగ, రుద్రాక్ష, విభూతి ధారణ, ప్రవచనాలు తదితర కార్యక్రమాలతో మనసు ఆహ్లాదంగా ఉంటుందన్నారు. శ్రీనిరంజన మఠంలో త్వరలో లింగా ధారణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ పూజా కార్యక్రమాలను నిర్వహించడం వల్ల శక్తి ఉత్పన్నమౌతుందన్నారు. ఈ సందర్భంగా శ్రావణ మాసంలో ప్రతిరోజు రుద్రాభిషేకం నిర్వహించిన పురోహితులకు, పాల్గొన్న భక్తులకు ముగింపు ఉత్సవాల్లో శ్రీస్వామివారు ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల స్త్రీ, శిశు, వికలాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖ ఆర్గనైజర్ వీరమణి, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, అఖిల భారత వీరశైవ సంఘం కార్యదర్శి జగదేవ్ హీరేమఠ్, పీఏసీఎస్ చైర్మన్ అంగడి రాయిచూర్ బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.



బిల్వార్చనతో ప్రత్యేక అలంకరణలో బసవేశ్వరస్వామివారు



బిల్వార్చనలో పాల్గొన్న వీరశైవ సంఘం మహిళలు

బసవలింగేశ్వరుడికి మహారుద్రాభిషేకం

శ్రీనిరంజనమఠంలో వీరశైవ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శ్రావణ పాఢ్యమి మొదలు, శ్రావణ బహుళ చతుర్దశి వరకు నెల రోజుల పాటు నిత్య రుద్రాభిషేకంతో, మంగళవారం మహారుద్రాభిషేకంతో ముగింపు ఉత్సవాలు నిర్వహించారు. మఠాధిపతులు పూజ్యశ్రీ డాక్టర్ సిద్ధిలింగ మహాస్వామి వారి సమక్షంలో శాస్త్రోక్తంగా పుజారి నాగరాజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గణపతి పూజ, సంకల్పం, రుద్రాభిషేకం, అర్చన, అష్టోత్తర శత నామావళితో త్రిదళం బిల్వ పత్రాలతో శ్రీబసవేశ్వరస్వామివారికి బిల్వార్చనను అత్యత వైభవంగా చేశారు.

పనుల్లో నాణ్యత పాటించాలి: డ్వామా పీడీ

బంట్వారం(కోట్‌పల్లి): పనుల్లో నాణ్యత పాటించాలని, లేకుంటే బిల్లులు చెల్లించబోమని డ్వామా పీడీ జాన్సన్ అన్నారు. కోట్‌పల్లి మండలంలోని బీరోల్, నాగసాన్‌పల్లిలో నాబార్డు నిధులతో చేపడుతున్న పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్ డ్యాంలు, రాతి కట్టడాల నిర్మాణంతో రైతులకు ఎంతోమేలు చేకూరుతుందన్నారు. నాణ్యత విషయంలో రాజీప్రసక్తే లేదన్నారు. చెక్ డ్యాంల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. ఎప్పటికప్పుడు పనులను తనిఖీ చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఆయన వెంట సర్పంచ్‌లు కరుణాకర్‌రెడ్డి, మల్లేశం, నాయకులు మల్లారెడ్డి, డ్వామా సిబ్బంది శ్రావణ్ తదితరులు ఉన్నారు.



బీరోల్‌లో చెక్‌డ్యాం పునాది పనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ జాన్సన్

వైద్య ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతగిరి (వికారాబాద్): జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో జూలై నెలలో వెలువడిన నోటిఫికేషన్ ప్రకారం ఫార్మాసిస్టు, ల్యాబ్ టెక్నిషియన్, స్టాఫ్ నర్సుల ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వారి వివరాలతో కూడిన సమాచారాన్ని డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.వికారాబాద్.తెలంగాణ.జీఓవి.ఇన్ అను వెబ్‌సైట్‌లో పొందుపరిచాలని జిల్లా వైద్యాధికారి దశరథ్ ఒక ప్రకటనలో తెలిపారు. లిస్టులో రిమార్క్ కాలంలో చూపడిన ధ్రువపత్రాలను ఈ నెల 26 సాయంత్రం 5గంటల లోపు వికారాబాద్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలోని మొదటి అంతస్తు ఆరోగ్యశ్రీ వార్డులో స్వీకరించబడునని ఆయన పేర్కొన్నారు. తదుపరి వచ్చిన అభ్యర్థనలు ఎట్టి పరిస్థితుల్లో స్వీకరించబడవని డీఎంహెచ్ఓ తెలిపారు.

మున్నూరు కాపులు రాజ్యాధికారానికి కృషి చేయాలి

మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ దేవయ్య

శంషాబాద్: మున్నూరు కాపులు రాజ్యాధికారం దిశగా కృషి చేయాలని మున్నురుకాపు మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కొండ దేవయ్య పిలుపునిచ్చారు. రాజ్యాధికారంలో వెనుకబాటుతనమే మున్నూకాపుల ఎదుగుదలను నిరోధిస్తుందన్నారు. మంగళవారం శంషాబాద్ పట్టణంలో మున్నూరు కాపుల కీలక నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్నురు కాపులంతా సంఘటతి శక్తిగా మార్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా సమగ్రసర్వే చేపట్టి కులస్థులకు సంబంధించిన డైరీని రూపొందిస్తున్నామన్నారు. ఈ నెల 27న శంషాబాద్ పట్టణంలోని ఎంఎంఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేయనున్న రంగారెడ్డి జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఐక్యతను చాటేందుకు అందరు ఏకం కావాలని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సర్ధార్ పుటం పరుషోత్తంరావు అన్నారు.



రంగారెడ్డి జిల్లా మహాసభ కరపత్రాలను విడుదల చేస్తున్న మున్నూరు కాపు నేతలు

మానవ హక్కుల సమితి జిల్లా అధ్యక్షుడిగా శివానందం

అనంతగిరి(వికారాబాద్): అంతర్జాతీయ మానవ హక్కుల సమితి జిల్లా అధ్యక్షుడిగా వికారాబాద్‌కు చెందిన గాండ్ల శివానందం నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షుడు కుమార్ మహేంద్ర చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని మంగళవారం అందుకున్నారు. జిల్లాలో హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.



నియామక పత్రం అందుకుంటున్న శివానందం

విద్యే వనితకు వజ్రాయుధం

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి
- ధైర్యంతో ముందడుగు వేయాలి: కలెక్టర్ దివ్య
- అమ్మాయిల భద్రతకే షీటీమ్స్: ఎస్పీ అన్నపూర్ణ
- వికారాబాద్‌లో మహిళా సాధికారతపై అవగాహన సదస్సు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ సునీతారెడ్డి తదితరులు

అనంతగిరి (వికారాబాద్): దేశం, సమాజం కోసం కృషి చేసిన వీర నారిమణులను మహిళలు, అమ్మాయిలు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి సూచించారు. విద్యే వనితకు వజ్రాయుధం అని గుర్తుచేశారు. వికారాబాద్‌లోని సత్య భారతి ఫంక్షన్ హాల్‌లో డాక్టర్ సబితా ఆనంద్ ఆస్పత్రి ఆధ్వర్యంలో మహిళ సాధికారతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వయం ఉపాధి అవకాశాలతో మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు. భూమికున్నంత సహనం, ఓపిక అమ్మాయిల్లో ఉంటుందని, ఏది సాధించాలన్నా నేడు చదువు అమ్మాయిలకు వజ్రాయుధం లాంటిందని చెప్పారు. లక్ష్యం సాధన వరకు విశ్రమించొద్దని, కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రభుత్వం మహిళలలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మహిళల అభ్యున్నతికి, ఆడపిల్లలు తల్లిదండ్రులకు భారం కాదని కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు. సామాజిక మాధ్యమాలతో కాలం వెళ్లదీయకుండా ఉన్నతంగా జీవించేందుకు కృషి చేయాలన్నారు. అబ్బాయిలతో పాటు అమ్మాయిలను సమానంగా చదివించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని గుర్తుచేశారు.


సదస్సుకు హాజరైన వివిధ కళాశాలల విద్యార్థులు

మహిళా భద్రతకు చర్యలు

అనంతరం ఎస్పీ అన్నపూర్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళ భద్రత విషయంలో కఠిన చట్టాలు తీసుకువచ్చిందన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు కష్టపడి చదవాలని సూచించారు. బాల్య వివాహాలు నేరమని, ఎక్కడైనా జరుగుతుంటే పోలీసులకు, లేదా 1098కి ఫోన్ చేయాలని చెప్పారు. కళాశాలల వద్ద అమ్మాయిల భద్రత కోసం షీటీమ్‌లు పకడ్బందీగా పని చేస్తున్నాయన్నారు. అమ్మాయిలకు తమ శాఖ అన్ని విధాలా భద్రత కల్పిస్తోందన్నారు. సమాజంలో మనం ఎదగాలంటే చదువు తప్పనిసరన్నారు. చదువుతోనే జీవితంలో వెలుగు ఉంటుందన్నారు. అనంతరం ప్లాస్టిక్ నిషేధంపై ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, ఎంపీపీ భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు ముత్తాహార్ షరీఫ్, వికారాబాద్ ఎంపీడీఓ సత్తయ్య, సబితా ఆనంద్ ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ మెతుకు ఆనంద్, డాక్టర్ సబిత, నాయకులు మహిపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే..


మాట్లాడుతున్న కలెక్టర్ దివ్య, చిత్రంలో ఎస్పీ

తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే తాను ఈస్థాయిలో ఉన్నానని కలెక్టర్ దివ్య చెప్పారు. అమ్మాయిలు ఏ విషయంలో కూడా అధైర్యపడకూడదన్నారు. కష్టపడి చదివితే విజయం బానిస అవుతుందని తెలిపారు. మనసుంటే మార్గం ఉంటుందని, ధృడ సంకల్పంతో సాధించలేనిదంటూ ఏది ఉండబోదన్నారు. కష్టపడి చదివి మంచి ఉద్యోగం సంపాదించి తమ కాళ్లపై తాము నిలబడాలన్నారు. మనం అనుకున్నది సాధించాలంటే కష్టపడడం తప్ప మరే మార్గం లేదన్నారు. జీవితంలో కష్టపడ్డ వారు ఫలాలు తప్పక అనుభవిస్తారన్నారు.

కలెక్టర్లకు అత్యవసర నిధులు

- జిల్లాకు అందనున్న రూ. 28.5 కోట్లు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

సాక్షి, వికారాబాద్: కలెక్టర్లు అత్యవసన పనులకు వినియోగించే స్పెషల్ గ్రాంటు ప్రభుత్వం విడుదల చేసింది. ఒక్కో జిల్లా కలెక్టర్‌కు రూ. 28.5 కోట్ల నిధులు విడుదల చేస్తూ మంగళవారం తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా మన జిల్లాకు సైతం ఈ నిధులు త్వరలో అందనున్నాయి. ఈ నిధులు కలెక్టర్ల విచక్షణాధికారం మేరకు ఖర్చు చేసే అధికారం వారికి ఉంటుంది. ప్రధానంగా సామాజిక అవసరాలు, విద్య, వైద్యం తదితర మానవ వనరుల అభివృద్ధి కార్యక్రమాలకు ఈ నిధులు ఖర్చు చేసే అవకాశం ఉంది. అట్రాసిటీ బాధితులు, అత్యాచార బాధితులను ఆదుకునేందుకు కూడా ఈ నిధులు ఖర్చు చేయవచ్చు. ప్రకృతి వైపరిత్యాలు చోటుచేసుకునే సమయంలో నిరాశ్రయులు అయిన అభాగ్యులను ఆదుకోవటం, వారికి ఆర్థిక సాయం చేయటం, అనాథ పిల్లల విద్య, వైద్య అవసరాలకు ఖర్చు చేయడం తదితర అవసరాలకు ఈ నిధులను ఎక్కువగా కలెక్టర్లు ఖర్చు చేస్తారు.

కార్మికులు, కర్షకుల సమస్యలు తీర్చాలి

చేవెళ్ల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం గురించి పట్టించుకోవటం లేదని పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నాయని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు భూపాల్ అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం కార్మికుల సంక్షేమం, ప్రభుత్వ వైఖరిపై సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా భూపాల్ మాట్లాడుతూ దేశంలో కార్మికులకు, కర్షకులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలేక పండించిన పంటలను నష్టపోవాల్సి వస్తుందని చెప్పారు. అన్నం పెట్టే రైతన్న చేతులకు సంకెళ్లు వేస్తున్నాయని ఇదేనా రైతు ప్రభుత్వాలు అంటే అని విమర్శించారు. ప్రభుత్వాలను ప్రశ్నించే గొంతులను నొక్కిపెడుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలు అమలుచేయకుండా కాల యాపన చేస్తున్నాయని ఆగ్రహించారు. కార్మికులు, కర్షకుల సమస్యలపై పోరాడేందుకు సీఐటీయూ అండగా ఉంటుందని చెప్పారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ కార్యదర్శులు జి.అశోక్, టి.జంగయ్య, సంఘం నాయకులు నర్సింహులు, సాయన్న, ప్రవీణ్, శివకుమార్, వెంకటయ్య, లింగం, గోపాల్, జిలానీ, నర్సింలు, ఆనంద్, రవి, మంజుల, శివనీల, నవీన్, రవి, విఠల జంగయ్య, పెంటయ్య ఉన్నారు.

మహిళలను వేధిస్తే చర్యలు

ఇరు జిల్లాల స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆర్గనైజర్ వీరమణి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్గనైజర్ వీరమణి

కొడంగల్ రూరల్ : మహిళలను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని రంగారెడ్డి, వికారాబాద్ జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆర్గనైజర్ వీరమణి హెచ్చరించారు. కొడంగల్‌లోని శ్రీనిరంజన మఠంలో మంగళవారం జరిగిన పూజల్లో పాల్గొన్న అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ సహకరించాలని కోరారు. మహిళల భ్రదత కోసం టోల్ ఫ్రీ నంబర్ 181 తీసుకొచ్చామని, బాధితులు దీనికి ఫోన్ చేయాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కొడంగల్ ప్రాంతంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో జరుగుతున్న అవకతవకలపై చర్యలు తీసుకుంటామని, అంగన్‌వాడీ కేంద్రాలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకుంటానన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు పూర్తి స్థాయిలో అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. బాలలను కొట్టడం, హింసకు గురిచేయడం, బెదిరింపులకు పాల్పడుతున్న సంఘటనలకు వెంటనే స్పందిస్తామని తెలిపారు. బాల్య వివాహాలకు పాల్పడితే సమాచారం ఇవ్వలని కోరారు. వివాహ వయసుపై అవగాహన కల్గిస్తూ చదువుపై శ్రద్ధ తీసుకొని పిల్లల బంగారు భవిత కోసం తల్లిదండ్రులు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అంగడిరాయిచూర్ బస్వరాజ్, నాయకులు ముద్దప్ప దేశ్‌ముఖ్, జగదేవ్ పాల్గొన్నారు.

తపాలా కార్యాలయం ఎదుట పడిగాపులు

బషీరాబాద్ (తాండూరు): తపాలా కార్యాలయ ఉద్యోగుల సమ్మెతో ఆసర లబ్ధిదారులు పడరాని పాట్లు పడుతున్నారు. ఈనెల పింఛన్ కోసం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు మంగళవారం బషీరాబాద్ ఉప తపాలా కార్యాలయం ఎదుట గంటల తరబడి వరుసలో నిలుచున్నారు. పింఛన్ ఇస్తారని కొన్ని గంటలపాటు నిరీక్షించారు. సమ్మె కారణంగా గ్రామీణ డాక్ సేవక్‌లు విధులు బహిష్కరించడంతో సమస్య తీవ్రరూపం దాల్చింది. దీంతో పింఛన్లు అందక లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొటున్నారు. బషీరాబాద్ ఉప తపాలా కార్యాలయంలో రూ.10 లక్షల పింఛన్ డబ్బులను తపాలా మేనేజర్ విజయ్‌కుమార్ ఒక్కరే పంపిణీ చేశారు. ఒక్కరే పంపిణీ చేయడంతో గంటల తరబడి లబ్ధిదారులు పడిగాపులు కాశారు.


ఆసరా పింఛన్‌ల కోసం తపాలా కార్యాలయం ఎదుట వృద్ధుల పడిగాపులు

‘కొడంగల్’కు అన్యాయం చేయొద్దు

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో విద్యావేత్తలు

కొడంగల్ : పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో కొడంగల్ నియోజకవర్గానికి అన్యాయం చేయొద్దని విద్యావంతులు కోరారు. పాలమూరు అధ్యయన వేదిక (పీఏవీ) ఆధ్వర్యంలో కొడంగల్‌లోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. పీఏవీ జిల్లా కన్వీనర్ రాఘవచారి, తెలంగాణా విద్యావంతుల వేదిక (టీవీవీ) జిల్లా కన్వీనర్ రవీందర్‌గౌడ్,మాట్లాడుతూ.. సమీపంలోని జూరాల ప్రాజెక్టు నుంచి కాకుండా శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను కొడంగల్‌కు తెస్తామని చెబుతూ ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపించారు. జూరాల ప్రాజెక్టు నుంచి మొదటి విడతలో కొడంగల్ నియోజకవర్గానికి సాగునీరు తీసుకురావాలని కోరారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి తెస్తే చివరి దశలో వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. మిగులు జలాలు ఉంటేనే కొడంగల్‌కు సాగునీరు వస్తదన్నారు. మరోసారి పాలమూరు జిల్లా ప్రజలను ప్రభుత్వం మోసం చేయడానికి కుట్రలు పన్నుతోందని మండిపడ్డారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ కొడంగల్ రావడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. పాలమూరు జిల్లాకు చెందిన సీనియర్ ఇంజినీర్లు కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారని గుర్తుచేశారు. పాల మూరు– రంగారెడ్డి ఎత్తిపోతలలో మొదటి ఫేజ్‌లో జూరాల నుంచి కొడంగల్‌కు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండో ఫేజ్‌లో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం స్థలం మార్చి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి ఇవ్వడానికి ప్రయత్నించాలన్నారు. పాలమూరు పథకంలో నార్లాపూర్‌నుంచి డిండి పేరుతో నీరు తరలించే పథకాన్ని వెంటనే ఆపాలన్నారు. కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ పథకాలను వెంటనే పూర్తి చేయాలని కోరారు. చంద్రసాగర్ నుంచి అమ్రాబాద్ ఎత్తిపోతల, తుమ్మన్‌పేట నుంచి బల్మూర్ ఎత్తిపోతల, నెట్టెంపాడు ద్వారా గట్టు హైలెవల్ కాలువ నిర్మాణం చేపట్టాలన్నారు. భూ నిర్వాసితులకు భూమికి భూమి, ఇల్లు, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కృష్ణానది నీటిలో మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు న్యాయమైన వాటా ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా కరపత్రం విడుదల చేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు దామోదర్‌రెడ్డి, ఇందనూర్ బషీర్, కృష్ణంరాజు, భువనప్ప, చంద్రప్ప, సిరుసని శ్యాం, ఉపాధ్యాయులు ముత్యప్ప, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాఘవచారి

హరిత శోభితం



బొంపల్లిలో వనంలా ఎదిగిన మొక్కలు

- పచ్చదనంతో అలరారుతున్న పాఠశాలలు
- ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువులు
- ప్రతి విద్యార్థికీ మొక్క దత్తత
- ఆదర్శంగా నిలుస్తున్న విద్యాలయాలు

దోమ: 'పచ్చని చెట్లతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుంది. సకాలంలో వర్షాలు కురుస్తాయి. ప్రాణుల మనుగడకు ఆధారమైన ఆక్సిజన్‌ను అందిస్తాయి..' అంటూ పాఠాలు బోధించడమే కాదు.. పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణాన్ని పరిరక్షించడంలోనూ పాఠశాలలు తమ వంతు పాత్ర పోషిస్తున్నాయి. పలు విద్యాలయాల ఆవరణల్లోకి అడుగుపెట్టగానే ఆహ్లాదకరమైన వాతావరణం చల్లని గాలి స్వాగతం పలుకుతాయి. ఎటు చూసినా పచ్చదనం కనిపిస్తోంది. వివిధ రకాల పూల మొక్కలు, నీడనిచ్చే భారీ వృక్షాలతో విద్యాలయాలు నందనవనాలుగా శోభిల్లుతున్నాయి. ప్రధానంగా మండల పరిధిలోని బొంపల్లి, గుండాల్, ఊటుపల్లి, దాదాపూర్, కస్తూర్బా బాలికల ఉన్నత



దోర్నాల్‌పల్లి పాఠశాలలో ఏపుగా పెరిగిన టేకు మొక్కలు

పాఠశాల, ఐలాబాద్‌తండా, మోత్కూర్, గంజిపల్లి, పాలేపల్లి, రాకొండ, దోర్నాల్‌పల్లి తదితర పాఠశాలల్లో రకరకాల మొక్కలు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.



దాదాపూర్ ప్రాథమిక పాఠశాలలో..

ప్రతి విద్యార్థికీ మొక్క బాధ్యత

ఉపాధ్యాయులు, విద్యార్థులు రోజు కొంత సమయాన్ని మొక్కల పెంపకం, సంరకక్షణకు కేటాయిస్తున్నారు. పాఠశాలల్లో పచ్చని చెట్లు పెంచడం వల్ల విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం లభించడమేకాకుండా, ఏకాగ్రతతో చదువుకునే అవకాశం ఉందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. రెండు సంవత్సరాలుగా హరితహార పథకంలో భాగంగా ప్రతి పాఠశాలలో మొక్కలు నాటారు. నాటిన ప్రతి మొక్క ఒక విద్యార్థికి అప్పగించి సంరక్షణ చర్యలు తీసుకుంటున్నారు.

అన్ని పాఠశాలల్లోనూ మొక్కల పెంపకం

మండలంలో 10 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలు, 8 ప్రాథమికోన్నత పాఠశాలలు, 52 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. హరితహారంలో భాగంగా గత సంవత్సరం 6,625 వివిధ రకాల మొక్కలు నాటారు.వీటిలో 5,904 మొక్కలు బతికాయి. మొక్కలను కంటికి రెప్పలా కాపాడుతున్నారు.

బాధ్యతగా భావించాం



మొక్కలు నాటడం చాలా సులభం. వాటిని బతికించుకోవడం కష్టం. దీన్ని దృష్టిలో పెట్టుకుని మేమంతా సంరక్షణపై ప్రధాన దృష్టిపెట్టాం. మొక్కలు నాటడంతో సరిపెట్టుకోకుండా ప్రతి మొక్క బతికేలా చర్యలు తీసుకున్నాం. దీంతో బొంపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో రెండు సంవత్సరాలుగా 500 మొక్కలు నాటాం. అవి ప్రస్తుతం వనంలా పెరిగాయి. విద్యార్థులు, పాధ్యాయులు రోజూ కొంత సమమాన్ని వాటి సంరక్షణకు కేటాయిస్తున్నం.

– హరిలాల్, బొంపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం, దోమ

మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ



మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించి సంరక్షిస్తున్నాం. రెండు సంవ్సరాలుగా నాటిన టేకు మొక్కలు పాఠశాలను సందర్శించిన ప్రతి ఒక్కరినీ ఆకర్శిస్తున్నాయి. రోజూ మొక్కలకు నీరందిస్తున్నాం. అవి ఏపుగా పెరిగాయి. ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి ఎంతో ఉంది. ప్రభుత్వం నిర్వహణ ఖర్చులు ఇస్తామని చెప్పి ఇంత వరకు ఇవ్వలేదు.

– జనార్దన్, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం, దోర్నాల్‌పల్లి

మార్కెట్ అంతా పచ్చందమే



పచ్చదనాన్ని సంతరించుకున్న ధారూరు వ్యవసాయ మార్కెట్

ధారూరు: చల్లని గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య స్థానిక వ్యవసాయ మార్కెట్ అలరారుతోంది. మూడు సంవత్సరాలుగా మార్కెట్ ఆవరణలో మొక్కలను పెంచుతున్నారు. కార్యదర్శి దూండానాయక్ ఆధ్వర్యంలో 2015లో 109 మొక్కలు, 2016లో 4,200 మొక్కలు నాటారు. అంతేకాకుండా అవి ఎండిపోకుండా ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు.

ఈ సంవత్సరం కూడా 400 టేకు మొక్కలను నాటారు. కొన్ని రకాల పండ్ల మొక్కలను సైతం నాటించి మేకలు, పశువులు మేయకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మార్కెట్లోకి వచ్చే రైతులు, వ్యాపారులు, అడ్తిదారులే కాదు ఇతరులు సైతం ఇక్కడి చెట్లను చూసి మైమరచిపోతున్నారు.

నందనవనం.. తట్టెపల్లి పాఠశాల ఆవరణం

124 రకాల మొక్కలతో హరితహారం

పెద్దేముల్(తాండూరు):

మండలంలోని తట్టెపల్లి ప్రాథమిక పాఠశాల రెండేళ్ల క్రితం ముళ్ల పొదలతో దర్శన మిచ్చేది. నేడు హరితహారంలో భాగంగా ప్రధానోపాధ్యాయుడు జగదీశ్వర్ ప్రత్యేక కృషితో 124 రకాల మెక్కలు నాటారు. గ్రామ ప్రజల సహకారంతో రంగు రంగుల పూలతో పాటు తులసీ, కలబంద, గులాబీ, ఔషధ మెక్కలు నాటారు. కిచెన్ షెడ్ ద్వారా మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు రుచికరమైన వంటలు వండుతున్నారు. విద్యార్థులకు చక్కని క్రమశిక్షణతో యోగా, ధ్యానం, డ్రిల్ , క్రీడల ద్వారా శిక్షణ ఇస్తున్నారు.



తులసీ వనం మధ్య పెద్దేముల్ మండలం తట్టెపల్లి పాఠశాల



మధ్యాహ్న భోజనంలో క్రమశిక్షణ..




కూరగాయ మొక్కలను చూపిస్తున్న హెచ్‌ఎం



విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు



పాఠశాల ఆవరణలో వృక్ష సంపద



గత ఐదేళ్లలో సింగరేణి కాలరీస్ సంస్థలో ప్రమాదాల వివరాలు

సింగరేణిలో బొగ్గు వెలికితీత కోసం వందల కోట్ల రూపాయలు వెచ్చించి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నా ప్రమాదాలు మాత్రం తగ్గడం లేదు. ఐదు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ పరిధిలో 17 ఓపెన్ కాస్ట్ గనులు, 30 భూగర్భ గనులు ఉండగా, వీటిలో 56 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. యేటా 600 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాగించే ఈ సంస్థ ఆదాయం 2015–16లో రూ. 1066 కోట్లు.

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బొగ్గు ఉత్పత్తి సంస్థ కోల్ ఇండియా లిమిటెడ్ పరిధిలో బీసీసీఎల్, సీసీఎల్, ఈసీఎల్, ఎంసీఎల్, ఎన్‌సీఎల్, ఎస్‌ఈసీఎల్, డబ్ల్యూసీఎల్, సీఎంపీడీఐతోపాటు నార్త్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్ కంపెనీలు వివిధ రాష్ట్రాల్లో బొగ్గు ఉత్పత్తి చేస్తున్నాయి.

ప్రమాదాల సింగరేణి !

- ★ అధునాతన పరికరాలు వినియోగించినా తగ్గని ప్రమాదాలు
- ★ కోల్ ఇండియా పరిధిలోని 8 కంపెనీల్లో తక్కువ ప్రమాదాలు
- ★ గడిచిన ఐదేళ్లలో ఏటా సగటున 10 మరణాలు
- ★ వందల సంఖ్యలో గాయాల పాలవుతున్న కార్మికులు
- ★ కోల్ ఇండియాలో ప్రతి 3 లక్షల మందిలో గాయాలైన వారు 0.2%
- ★ సింగరేణిలో ప్రతి 3 లక్షల మందికి 7 శాతానికి పైగా నమోదు




మంచిర్యాల నుంచి పోలంపల్లి ఆంజనేయులు:

సింగరేణి సంస్థలోని 30 భూగర్భ గనుల్లో 34వేల మంది కార్మికులు పనిచేస్తుండగా, బొగ్గు ఉత్పత్తి యేటా 106 లక్షల టన్నులు. ఈ భూగర్భ గనుల్లో నుంచి బొగ్గును వెలికితీసే క్రమంలోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. భూగర్భ గనుల్లో రూఫ్ వాల్, సైడ్ వాల్ ప్రమాదాలతోపాటు విషవాయువులు వెలువడడం, హాలేజ్ ప్రమాదాలు ఎక్కువ. వీటి నివారణకు సంస్థ అధునాతన టెక్నాలజీతో గత కొంతకాలంగా లాంగ్‌వాల్, కంటిన్యూయస్ మైనర్, బ్లాస్టింగ్ గ్యాలరీ, ఎస్టీఎల్, ఎల్‌హెచ్‌డీ పద్ధతులను వినియోగిస్తోంది. అయినా అడపాదడపా ప్రమాదాలు జరుగుతూ పదుల సంఖ్యలో కార్మికులు మరణిస్తుండగా, వందల సంఖ్యలో కార్మికులు గాయాలపాలై ఇంటికే పరిమితమవుతున్నారు.

సింగరేణి సంస్థలో భద్రత కోసం పాటిస్తున్న ప్రమాణాలు..

- ❒ సిమ్‌టార్స్, ఆస్ట్రేలియా కంపెనీ సహకారంతో సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టం అభివృద్ధిపై సింగరేణిలో శిక్షణ ఇప్పిస్తున్నారు.
- ❒ సేఫ్టీ వీక్, ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ కాంపిటేషన్స్‌ను కంపెనీ స్థాయిలో నిర్వహిస్తున్నారు. అలాగే సేఫ్టీ కాన్ఫరెన్స్‌ల నిర్వహణ, బొగ్గు గనుల్లో భద్రతపై స్టాండింగ్ కమిటీ సూచనలను తీసుకోవడం, ట్రైపార్టీ భద్రతా సమీక్ష సమావేశాలు జరుపుతున్నారు.
- ❒ జియో టెక్నికల్ స్టడీస్‌కు అనుగుణంగా గనుల పైకప్పు ఏర్పాటు చేయడం.
- ❒ మైనర్, లాంగ్ వాల్ టెక్నాలజీస్‌ను ప్రవేశపెట్టి పనుల సమయంలో భద్రతను పెంచడం
- ❒ రెసిన్ క్యాప్సుల్ బోల్టింగ్‌ల కోసం రూఫ్ బోల్టర్స్‌ను ఏర్పాటు చేయడం
- ❒ అన్ని భూగర్భ గనుల్లో 'మెన్ సపోర్ట్ సిస్టమ్స్' ఏర్పాటు
- ❒ భూగర్భ గనుల్లో మిథేన్, కార్బన్ మోనాక్సైడ్ వాయువుల వల్ల ప్రమాదం జరగకుండా మానిటరింగ్ సిస్టం ఏర్పాటు.
- ❒ రాడార్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో భద్రతను పర్యవేక్షించే దిశగా ఆలోచనలు చేయడం.



కళతప్పిన 'సాగరం'

కామారెడ్డి నుంచి సేపూరి వేణుగోపాలచారి:

వరుస కరువులతో అల్లాడిన ఇందూరు ప్రజల సాగు, తాగు నీటి కష్టాలను తీర్చేందుకు నిజాంల కాలంలో నిర్మించిన జలాశయం నిజాంసాగర్ ప్రాజెక్టు. సుమారు 2.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు తెలంగాణలోనే మొదటి బహుళార్థసాధక ప్రాజెక్టు. సాగర గర్భం నిండా పూడిక నిండడం, ఎగువన ఆనకట్టలు కట్టడంతో ఈ ప్రాజెక్టు జీవకళ కోల్పోతోంది. పూర్తిస్థాయిలో రెండు పంటలకు నీరందించలేకపోతోంది.

మంజీరా ఉపనదిపై నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామం వద్ద 1923లో ప్రారంభమైన నిజాంసాగర్ నిర్మాణం 1931లో పూర్తయింది. ప్రస్తుత కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలతోపాటు నిజామాబాద్ జిల్లాకు ప్రధాన నీటి వనరుగా ఈ ప్రాజెక్టు నిలుస్తోంది. ఆయకట్టు విస్తీర్ణం 2.75 లక్షల ఎకరాలు. బోధన్, నిజామాబాద్ పట్టణాల ప్రజల తాగునీటి అవసరాలనూ తీరుస్తోంది.

వైఎస్ హయాంలో రూ. 459.5 కోట్లు..



చివరి ఆయకట్టు వరకు నీరందించాలన్న లక్ష్యంతో నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ ఆధునికీకరణ పనుల కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రూ.459.5 కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులతో ప్రధాన కాలువకు సిమెంట్ లైనింగ్ చేపట్టారు. పనులు చివరిదశలో ఉన్నాయి. ప్రధాన కాలువ పటిష్టం అవుతుండడంతో ప్రాజెక్టు ఆధునికీకరణపై దృష్టి సారించాలని, నీటినిల్వ సామర్థ్యం పెంచాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

భారీగా పేరుకుపోయిన మట్టి..



కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దుల్లో కురిసిన వర్షాల వల్ల వరదలతోపాటు మట్టిరావడంతో ప్రాజెక్టులోకి పూడిక చేరి నీటి నిల్వ సామర్థ్యం తగ్గింది. దీంతో ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించడం కష్టంగా మారింది. వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసి పూర్తిస్థాయిలో నిండినా.. రబీకి బెంగ తప్పడం లేదు. ఎగువన మంజీర నదిపై ప్రాజెక్టులు నిర్మించడంతో ప్రాజెక్టు నిండడమే గగనమవుతోంది.

ప్రాజెక్ట్ రిపోర్టు

- ప్రాజెక్టు : నిజాంసాగర్
- సమయం : 1923 -1931
- నిర్మాణం : మంజీర నది
- వ్యయం : రూ. 3.15 కోట్లు
- నీటినిల్వ(అప్పట్లో): 1,400 అ.
- 1975లో నిల్వ : 11.89 టీఎంసీలు
- 1978లో నిల్వ : 1,405 అ.
- ఆయకట్టు : 2.75 లక్షల ఎకరాలు
- ప్రధాన కాలువ : 155 కిలోమీటర్లు
- డిస్ట్రిబ్యూటరీలు : 84

"ప్రాజెక్టు వద్ద జల విద్యుదుత్పత్తి కేంద్రం, అచ్చంపేటలో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం ఉన్నాయి. *1978లో ఈ ప్రాజెక్టు ఎత్తు 4.5 అడుగుల మేరకు పెంచారు.*

సర్వే చేసి రెండేళ్లైనా..

రెండేళ్ల క్రితం రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల మాదిరిగా నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యంపై ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్ రిసోర్స్‌సెంటర్ అధికారులు పదిహేను రోజులపాటు సర్వే చేశారు. సర్వే పూర్తై రెండేళ్లు కావస్తున్నా.. నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యం ఎంత ఉందన్న లెక్కను అధికారులు తేల్చలేకపోతున్నారు.

4.5 అడుగులు ఎత్తు పెంచినా..

1975 సంవత్సరంలో ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యంపై ఇంజినీరింగ్ అధికారులు సర్వే చేశారు. 11.89 టీఎంసీలకు నీటి సామర్థ్యం పడిపోయినట్లు గుర్తించి, ప్రాజెక్టు ఎత్తు పెంచాలని సిఫారసు చేశారు. దీంతో ఎఫ్‌ఆర్‌ఎల్ లెవన్‌ను 4.5 అడుగులకు పెంచారు. 1978 సంవత్సరం నుంచి ప్రాజెక్టు నీటిమట్టం 1,405 అడుగులతో 17.8 టీఎంసీలకు చేరింది.



"నిజాంసాగర్‌కు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అయిన సింగూరు నుంచి నీటిని హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలకు వినియోగిస్తుండడం, తాజాగా సింగూరు ప్రాజెక్టు పరీవాహక ప్రాంతాలకు సాగునీటిని అందించే కార్యక్రమాలు చేపట్టడంతో నిజాంసాగర్ జలకళ కోల్పోయింది.

సంవత్సరం	నీటిమట్టం	వదిలిన నీళ్లు (టీఎంసీల్లో)
2008-09	17.8	13.6
2009-10	1.6	-
2010-11	17.8	12.8
2011-12	16.7	8.2
2012-13	4.0	-
2013-14	15	-
2014-15	3.8	-
2015-16	0.4	-
2016-17	17.8	33.07
2017-18	1.3	-

విగ్రహాల తయారీతో ఉపాధి





కొడంగల్ రూరల్: గణనాథుల విగ్రహాల తయారీతో తానతోపాటు మరికొందరికి ఉపాధి కల్పిస్తూ అందమైన విగ్రహాల తయారీలో భాగం పంచుకుంటున్నారు మండల కేంద్రంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన తిరుమలేష్. నూతన టెక్నాలజీకి అనుగుణంగా వినాయక విగ్రహాలను తయారుచేస్తూ వినియోగదారుల మన్ననలు పొందుతున్నారు. రానున్న చవితికి వినాయక విగ్రహాలు తయారు చేసి విక్రయానికి సిద్ధం చేశారు. 8వ తరగతి చదువుతున్న సమయంలో తన గురువు బస్‌లింగప్ప వద్ద డ్రాయింగ్ మాస్టర్ దగ్గరకు ప్రైవేటు క్లాసులకు వెళ్లేవారు. అప్పటినుంచి చిత్రలేఖనంపై మక్కువ పెంచుకోవడం, గురువు తయారు చేసిన గణనాథులకు రంగులు అద్దడం చూస్తూ తనూ రంగులు అద్దేవాడు. 1991 నుంచి 1998 వరకు దాదాపు ఎనిమిదేళ్లు తన గురువు దగ్గర గణనాథుల తయారీ విధానం, మెళకువలు నేర్చుకుంటూ రంగులు అద్దేవారు. చిత్రలేఖనంలో బొమ్మలు గీయడం, పెయింటింగ్, కలర్స్ మిక్సింగ్, కాంబినేషన్ తదితర వాటికోసం నాలుగేళ్లు చెన్నైలోని తన స్నేహితుడు నాగేశ్వర్‌రావు వద్దకెళ్లి ఆయనతో కలిసి పనిచేశారు. ఫోన్లలో ఫొటోలు చూపిస్తూ ఇదేరకంగా ఉండాలని చెప్పి వినాయకులను తయారు చేయించుకుంటారు. కర్ణాటకలోని గుర్మిట్‌కల్, సేడం, ముధోల్, మ ల్కేడ్, మహబూబ్‌నగర్ పాన్‌చౌరస్తా, కొడంగల్ పరిసర గ్రామాల ప్రజలు కొనుగోలు చేస్తున్నారు.

ఆరు నెలల శ్రమ ఫలితమే గణపయ్యలు

ఆరు నెలల ముందు నుండే విగ్రహాలను తయారు చేసి, ఎండిన తరువాత కలర్స్‌ను వేసి అమ్మకానికి సిద్ధం చేసి మార్కెట్లో ఉంచుతారు. విగ్రహాలు తయారుచేస్తున్న సమయంలో ఆసక్తి కలిగిన దాదాపుగా 15మంది విద్యార్థులు వేసవి సెలవుల్లో చేదోడువాదోడుగా ఉంటారు. ఒక నెల ముందు నుంచి విగ్రహాలకు కలర్స్ వేయడం ప్రారంభిస్తామని తిరుమలేష్ చెప్పారు. తన గురువు బస్‌లింగప్ప 34మంది విద్యార్థులకు విగ్రహాల తయారీ, చిత్రలేఖనంపై అవగాహన కల్పిస్తూ శిక్షణ అందించారని, అదే కోవలో తానుకూడా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ శిక్షణ అందిస్తున్నాడు.

- ఆరు నెలల శ్రమ ఫలితమే రంగురంగుల గణపయ్యలు
- చిన్నప్పటి నుంచి డ్రాయింగ్‌పై మక్కువ

కాలుష్య నివారణకు కృషిచేయాలి



ప్రస్తుత పరిస్థితిలో కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవరిస్తూ మట్టి విగ్రహాలను వాడేందుకు కృషి చేయాలి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారుచేసిన విగ్రహాలు నీటిలో కరగకపోవడం, తెల్ల రంగులో ఉండి పాదరసం, లెడ్, కాపర్ రసాయనాలతో జల విశ్లేషణ జరుగుతుంది. ఈ నీటితో జలచరాలు నశించడమే కాకుండా, ఈ నీటిని తాగడం వల్ల శ్వాసకోస వ్యాధులు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. మట్టి విగ్రహాల వాడకంపై శ్రద్ధ చూపాలి. – తిరుమలేష్, డ్రాయింగ్ మాస్టర్

కుటీర పరిశ్రమగా వినాయకుల తయారీ

- మట్టి వినాయకులనే ప్రతిష్ఠిద్దాం
- పర్యావరణాని కాపాడుదాం
- మండలంలో భారీగా మట్టి వినాయకుల తయారీ



కుల్కచర్ల(పరిగి): మండల పరిధిలోని చాపలగూడెంలో మట్టి వినాయకుల తయారీని కుటీర పరిశ్రమగా మార్చుకున్నాడు ఓ యువకుడు. తనతో పాటు పదిమందికి పని కల్పిస్తున్నాడు. ఉపాధిలో పాటు పర్యావణ పరిరక్షణకు తమవంతు కృషి చేస్తున్నాడు. మండలంలోని చాపలగూడెం గ్రామానికి చెందిన కుమ్మరి స్వామి తమ కుటుంబతో కలిసి కుండలు తయారు చేసేవాడు. వేసవిలోనే కుండలు తయారుచేయడం, ఆ తరువాత ఖాళీగా ఉండడంతో అతనికి మట్టి వినా యకులను తయారు చేయాలనే ఆలోచన వచ్చింది. అనుకున్నదే తడువు కొన్ని విగ్రహాలను తయారు చేసి గ్రామంలోని కొందరికి ఉచితంగా పంపిణీ చేశాడు. ఆ తరువాత మండలంలోని 29 పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులకు, అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులకు పంపిణీచేశాడు. ప్రారంభంలో ఒక్కడే చేసినా నాలుగేళ్ల నుంచి 5 నెలల ముందునుంచే 10 నుంచి 20 మందిని సహాకులుగా పెట్టుకుని విగ్రహాలు తయారుచేస్తున్నాడు. హైదరాబాద్‌లోని లుంబిని పార్క్‌లో అమ్మకానికి 10 వేలు చిన్నవి, 1500 పెద్ద విగ్రహాలను పెట్టాడు. విజయవాడ, జహీరాబాద్, వరంగల్, బెంగళూర్, కర్ణాటకలోని పలు ప్రాంతాలకు ఆర్డర్లపై సప్లై చేస్తున్నాడు. ఈ సంవత్సరం 30 వేల చిన్నవి, 2వేల వరకు పెద్ద వినాయకులను తయారు చేశాడు.

20మందికి పని



మట్టి విగ్రహాలు తయారు చేయడంలో నాతో పాటు 20 మంది పాల్గొంటున్నారు. ఇంటి దగ్గర రేకులతో షెడ్డు వేసి తయారుచేస్తున్నా. ఆరేళ్లుగా విగ్రహాలు తయారు చేస్తున్నా. ఉపాధితో పాటు పర్యావరణను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నా.

– కుమ్మరి స్వామి, చాపలగూడెం, కుల్కచర్ల

మట్టి వినాయకులను పంపిణీ చేసిన విద్యార్థులు

అనంతగిరి(వికారాబాద్): పర్యావరణాన్ని కాపాడుకుందాం మట్టి వినాయకులను పూజిద్దాం అని టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు, కొంపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విఠల్ పిలుపునిచ్చారు. ఈమేరకు మండలంలోని కొంపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను మంగళవారం తయారుచేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఇంటింటికీ ప్రచారం చేశారు. ప్రతీ ఇంటికి మట్టి వినాయకుడి విగ్రహాన్ని పంపిణీ చేశారు. అనంతరం విఠల్ మాట్లాడుతూ పర్యావరణ హితానికి మట్టి వినాయక విగ్రహాలే శ్రేష్టం కావడంతో పాటు వాటిని పూజిస్తే మేలు జరుగుతుందన్నారు. కాలుష్య రహిత మట్టి వినాయక విగ్రహాలను ప్రతీ గ్రామంలో ప్రతిష్ఠించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు కరుణశ్రీ, ఛాత్రోపాధ్యాయులు తేజస్విని, అపర్ణ, వీణా, భారతి, జ్యోతి, అనూష, గ్రామపెద్దలు మాధవరెడ్డి, సుభాన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సీఆర్‌పీ అనిత్ తదితరులు పాల్గొన్నారు.



మట్టి వినాయకులను తయారు చేస్తున్న కొంపల్లి పాఠశాల విద్యార్థులు

నాడు కళకళ.. నేడు వెలవెల

ధారూరు(వికారాబాద్): ధారూరు మండలంలోని కోట్‌పల్లి ప్రాజెక్టు సరిగ్గా ఏడాది కిందట పూర్తిగా నిండి కళకళలాడింది. అలుగు నుంచి నీరు ఉధృతంగా ప్రవహిస్తూ కాగ్నా నదిలో కలిసి వృథాగా పోయింది. ఈ ఏడాది అదే ప్రాజెక్టులోకి చుక్కా వర్షపు నీరు రాక వెలవెలబోతోంది. నీరు రాక, ప్రాజెక్టు నిండక వెలవెలబోతున్న ప్రాజెక్టు చూసి రైతన్నలు కనీసం రబీ పంటలకు నీరు వచ్చే యోగం కన్పించడం లేదని వాపోతున్నారు.



నాడు ఉధృతంగా నీరు ప్రవహిస్తున్న కోట్‌పల్లి ప్రాజెక్టు



నీళ్లులేక వెలవెలబోతున్న ప్రాజెక్టు

టెండర్లు ఆహ్వానిస్తాం

- అన్యాక్రాంతమైన స్థలంలో ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు
- ప్రహరీకి ఎల్ ఆకారంలో షాపింగ్ కాంప్లెక్స్‌కు ప్రతిపాదనలు
- రంగారెడ్డి జిల్లా డిప్యూటీ ఈఈ
- ఆర్టీసీ బస్టాండును పరిశీలించిన అధికారి

ధారూరు(వికారాబాద్): మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను రంగారెడ్డి జిల్లా ఆర్టీసీ డిప్యూటీ ఈఈ సత్యనారాయణ, ఏఈ శ్యామేశ్వర్‌రావు సందర్శించారు. బస్టాండు ఖాళీ స్థలంలో గుడిసెలు వేయడం, పక్కనే ఉన్న శ్మశాన వాటికను వదిలి ఆర్టీసీ స్థలంలో సమాధులు కట్టారనే ఫిర్యాదుతో వారు బస్టాండు ప్రాంతాన్ని తిరిగి పరిశీలించి బస్టాండు స్థలంలో కొంతభూమి కబ్జాకు గురియైందని నిర్ధారించారు. ఖాళి స్థలం చుట్టు ప్రహరీని నిరిమ్స్తే కబ్జా అనే మాట ఉండదని పేర్కొన్నారు. ప్రహరీ కోసం ఆర్టీసీ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని, త్వరలో ప్రహరీను నిర్మిస్తామని డిప్యూటీ ఈఈ సత్యనారాయణ తెలిపారు. అలాగే తాండూరు– వికారాబాద్ ప్రధాన రోడ్డు మార్గంలో, కుక్కింద రోడ్డు మార్గంలో ఎల్ ఆకారంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, ఇటీవలే ప్రతిపాదనలు కూబబడారు చేశామని ఆయన పేర్కొన్నారు. అధికారుల నుంచి అనుమతి రాగానే టెండర్ ప్రక్రియను ప్రారంభిస్తామని, టెండర్‌లో దుకాణాన్ని దక్కించుకున్న వారు ఆర్టీసీ నిబంధనల ప్రకారం డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని, దుకాణాలను ఆర్టీసీ నిర్మించి ఇస్తుందని ఆయన వివరించారు. ముందు గా కబ్జాకు గురియైన స్థలాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకుంటామని, ఇందుకోసం పోలీసులకు ముం దుగానే సమాచారం ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. గ్రామస్తులు కూడా సహకారం అందించాలని, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి పంచాయతీ నుంచి లిఖిత పూర్వకంగా వస్తే బాగుంటుందని ఆయన తెలిపారు.



ధారూరు బస్టాండులోని ఖాళీ స్థలాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ ఈఈ, ఏఈలు

పరిహారం ఒకేసారి ఇవ్వండి


బాధిత కుటుంబాల ఇబ్బందులను ఆలకిస్తున్న కలెక్టర్


తమ బాధను కలెక్టర్‌కు వివరిస్తున్న బాధితురాలు

- రైతు ఆత్మహత్య బాధితులకు అండగా నిలవండి
- లైసెన్స్ లేని వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోండి
- అధికారులకు కలెక్టర్ దివ్య ఆదేశం
- బాధిత కుటుంబాలతో ప్రత్యేక సమావేశం

వికారాబాద్ అర్బన్: రైతు ఆత్మహత్యలకు సంబంధించిన నష్టపరిహారాన్ని బాధిత కుటుంబాలకు ఒకేసారి చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దివ్యదేవరాజన్ తహసీల్దార్లను ఆదేశించారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాల సభ్యులు, జిల్లాలోని వివిధ సంక్షేమ శాఖల అధికారులు, తహసీల్దార్లతో మంగళవారం ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకునే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. కుటుంబ యజమాని ఆత్మహత్యకు పాల్పడినట్లయితే అతని భార్యకు వితంతు పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని, అంత్యోదయ పథకం కింద నిత్యావసర సరుకులు అందేలా చూడాలని సూచించారు. కౌలుదారులుగా ఉంటూ ఆత్మహత్య చేసుకున్న రైతుల వారసులకు తప్పకుండా రుణ అర్హత కార్డులు అందజేయాలన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు జిల్లా యంత్రాంగం తోడ్పాటునందిస్తుందని భరోసా ఇచ్చారు. ఆత్మహత్యలకు పాల్పడిన కుటుంబాల భూమి మార్పిడికి సంబంధించి విరాసత్‌ను వారంలోగా పూర్తిచేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. రైతు ఆత్మహత్యలకు గురైన వారి దరఖాస్తులు తిరస్కరించనట్లయితే వాటిని పునఃపరిశీలించాలని చెప్పారు. భూమి లేని వారికి భూమిని కొనుగోలు చేసి అందించేందుకు వీలుగా ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. లైసెన్స్‌లు లేకుండా వడ్డీ వ్యాపారం చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. బాధిత కుటుంబాలకు చెందిన పిల్లలకు గురుకుల పాఠశాలల్లో విద్యాబోధనకు అవకాశం కల్పించాలని సంక్షేమ అధికారులను ఆదేశించారు.

ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల కుటుంబాలకు ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు వీలుగా వారి అర్హత మేరకు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చూడాలన్నారు. సంక్షేమ అధికారులు, బ్యాంకర్లతో సంప్రదించి వారికి న్యాయంచేకూరేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాల సభ్యులను వారి సాదకబాధకాలను, ఆర్థిక పరిస్థితులను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ సంధ్యారాణి, డీఆర్‌డీఓ జాన్సన్, డీఎస్‌సీడీపీఓ హన్మంత్‌రావు, డీసీసీడీఓ పుష్పలత, కిసాన్ మిత్ర హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ టి.హర్ష, రైతు స్వరాజ్ వేదిక ప్రతినిధులు కొండల్‌రెడ్డి, నవీన్, కన్యగంటి రవి, ఏఐడీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు దివ్య, సీఎస్‌సీ ప్రతినిధి పద్మ, వైష్ణవి పాల్గొన్నారు.

భగీరథ పనుల్లో వేగం పెంచాలి..

వికారాబాద్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులు వేగవంతంగా జరిగేలా ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ దివ్యదేవరాజన్ అన్నారు. పనుల పురోగతి, గ్రామీణ నీటి సరఫరాపై మంగళవారం అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వచ్చే సంవత్సరం 2018 మార్చి 18 లోపు మిషన్ భగీరథ పథకం కింద ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్ ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను జారీ చేసిందన్నారు. పథకానికి సంబంధించిన పనులను వేగవంతం చేయాల్సిన బాధ్యత ఇంజినీర్లపై ఉందని తెలిపారు. పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా, నాణ్యత లోపించకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే 17 మండలాల్లోని 970 గ్రామాల్లో 881 ఓహెచ్‌ఎస్‌ఆర్‌ల నిర్మాణాలు చేపట్టినట్లు స్పష్టంచేశారు. 1,888 కిలోమీటర్ల మేర పైపులైన్ పనులు పూర్తయ్యాయని చెప్పారు. 132 ఓహెచ్‌ఎస్‌ఆర్‌లు వివిధ దశల్లో ఉన్నాయని వివరించారు. మరో 330 కిలోమీటర్ల మేర పైపులైన్లు వేసేందుకు వివిధ కంపెనీలకు ఉత్తర్వులు ఇచ్చామన్నారు. గ్రామీణ నీటి సరఫరా ఎస్‌ఈ ఆంజనేయులు, ఈఈ వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

వ్యాధుల నుంచి పిల్లల్ని కాపాడుకోవాలి

- డబ్ల్యూహెచ్‌ఓ జిల్లా మానిటరింగ్ అధికారి రమేష్
- తుంకలగడ్డలోని వ్యాక్సినేషన్ సెంటర్ తనిఖీ


టీకాల పంపిణీని పరిశీలిస్తున్న అధికారి

పరిగి: ప్రతిఒక్కరూ తమ పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని డబ్ల్యూహెచ్‌ఓ జిల్లా మానిటరింగ్ అధికారి రమేష్ కోరారు. పరిగి అనుబంధ గ్రామం తుంకలగడ్డలోని గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన టీకాల పంపిణీ శిబిరాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. వాతావరణ మార్పుల వల్ల వచ్చే తట్టు, పొంగు తదితర వ్యాధుల నుంచి పిల్లలను కాపాడుకోవాలని సూచించారు. తొమ్మిది నెలల చిన్నారులు మొదలుకుని 15 ఏళ్ల లోపు వారికి టీకాలు వేయించాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీ వరకు వ్యాక్సినేషన్ కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో చిట్యాల్ మెడికల్ ఆఫీసర్ రమణారెడ్డి, ప్రిన్సిపల్ వేణుగోపాల్, సీనియర్ అధ్యాపకులు బాల్‌రాజ్, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇసుక డంపింగ్ యార్డు ప్రారంభం


ఇసుక డంపింగ్ యార్డును ప్రారంభిస్తున్న మైనింగ్ ఏడీ

తాండూరు: తాండూరు పట్టణంలో ఏర్పాటు చేసిన ఇసుక డంపింగ్ యార్డును మైనింగ్ శాఖ ఏడీ శ్యామ్యుల్ జాకబ్ మంగళవారం ప్రారంభించారు. దీంతో కొన్నాళ్లుగా ఇసుక కొరత కారణంగా నిలిచిపోయిన భవన నిర్మాణాల యజమానులకు శుభవార్త వినిపించింది. తాండూరు పట్టణంలో ఇసుక కొరత కారణంగా ఆరు నెలలుగా ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో నిర్మాణ రంగం స్తంభించింది. ఇటీవల రెవెన్యూ అధికారులు, మైనింగ్ శాఖ అధికారులు జిల్లా స్థాయిలో సమావేశం జరిపి భవన నిర్మాణాలకు ఇసుక అందుబాటులో ఉంచేందుకు డంపింగ్ యార్డును ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ లభించింది. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ.. పట్టణంలో భవన నిర్మాణాలు చేపట్టేవారు ఇంటి నిర్మాణానికి సంబంధించిన బిల్డింగ్ ప్లాన్, ఆధార్ కార్డు, నివాస ప్రాంతంతో కూడిన ధ్రువీకరణ పత్రాలు చూపిస్తేనే ఇసుకకు అనుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఒక్కో భవనానికి 4 ట్రాక్టర్ల ఇసుక అందిస్తామని చెప్పారు. ఒక్కో ట్రాక్టర్‌కు రూ.1,500 నాలుగు ట్రాక్టర్‌లకు కలిపి రూ.6వేలు డీడీ రూపంలో తహసీల్దార్‌కు అందించాలన్నారు. తహసీల్దార్ వద్ద అనుమతి పత్రం పొందితే ఇసుకను ఇవ్వడం జరుగుతుందని ఏడీ తెలిపారు. అనుమతి పొందిన వారికి ఇసుక ట్రాక్టర్‌లను తీసుకుని వెళ్లారు.

విజేతలకు బహుమతుల ప్రదానం


విజేతలకు బహుమతులు అందజేస్తున్న భద్రన్న

తాండూరు: షటిల్ టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు మంగళవారం బహుమతులు ప్రదానం చేశారు. తాండూరు రిక్రియేషన్ క్లబ్(టీఆర్‌సీ) ఆధ్వర్యాన పట్టణంలో రెండు రోజుల పాటు షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఇందులో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన చంద్రశేఖర్, శ్రవణ్‌కుమార్‌కు రూ.5 వేలు, రూ.3 వేల నగదుతో పాటు ట్రోఫీలు అందజేశారు. టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు భద్రన్న.. ప్రోత్సాహక బహుమతిగా క్రీడాకారులు బస్వరాజ్, నరేందర్‌కు రూ.2 వేలతో పాటు షీల్డ్‌లు ప్రదానం చేశారు.

లైబ్రరీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉండేలా చూస్తాం
- రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రమణకుమార్


వికారాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో రమణకుమార్

అనంతగిరి(వికారాబాద్): లైబ్రరీలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రమణకుమార్ అన్నారు. ఈ మేరకు వికారాబాద్ పట్టణంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠకులతో మాట్లాడి పలు వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వికారాబాద్ లైబ్రరీ పరిసరాలు బాగున్నాయని కితాబిచ్చారు. ఇక్కడికి వస్తున్న విద్యార్థులు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు కావాలని అడిగారన్నారు. వారి అభ్యర్థన మేరకు 10 రోజుల్లో పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని గ్రంథాలయాల్లో పాఠకుల కోరిక మేరకు అన్ని పుస్తకాలు అందుబాటులో ఉంచుతామని వెల్లడించారు. గ్రంథాలయాలకు రెగ్యులర్‌గా వచ్చే వారికి ఒక సారి గైడెన్స్ ఇచ్చే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని చెప్పారు. టీసాట్ ద్వారా ప్రభుత్వం అందించే టీవీ ప్రసారాల్లో నిపుణ అనే కార్యక్రమం అందించే ఉద్దేశంతో లైబ్రరీల్లో టీవీ సౌకర్యం కల్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. కొత్త గ్రంథాలయాల ఏర్పాటు ఆలోచన లేకున్నా.. ఉన్నవాటిలో వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని స్పష్టంచేశారు. వికారాబాద్ లాంటి ప్రాంతాల్లో పెద్దగా కోచింగ్ సెంటర్లు లేనందున విద్యార్థులకు, యువకులకు కాంపిటేటీవ్ పరీక్షల నేపథ్యంలో గ్రంథాలయాలే ప్రధాన ఆధారమని చెప్పారు. ప్రతిఒక్కరూ లైబ్రరీల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వికారాబాద్ గ్రంథాలయంలో చాలా విలువైన పుస్తకాలు, రెఫరెన్సు పుస్తకాలు ఉన్నాయని, మార్కెట్లో లేని పలు పుస్తకాలు సైతం ఉన్నాయని తెలిపారు. అనంతరం ఆయన డీఈఓ దీపికను కలిశారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీనివాస్, లక్ష్మప్ప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గీతం దూర విద్యకు జాతీయ స్థాయి గుర్తింపు

సాక్షి, సిటీబ్యూరో: గీతం విశ్వవిద్యాలయానికి చెందిన దూర విద్యా కేంద్రం (సీడీఎల్)కు జాతీయ స్థాయిలో 12 సంస్థల్లో ఒకటిగా గుర్తింపు లభించిందని వర్సిటీ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. దూర విద్య కోసం విద్యార్థులు అత్యధికంగా ఇష్టపడే విద్యాసంస్థలపై కెరీర్ కనెక్ట్ పేరిట నిర్వహించిన సర్వేలో తమ సంస్థ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఈ వివరాలను కెరీర్ కనెక్ట్–2017 సంచికలో పేర్కొన్నారన్నారు. సర్వేలో వచ్చిన ఫలితాల ఆధారంగా ఆయా విద్యాసంస్థలకు స్టార్ రేటింగ్ ఇచ్చారని..ఇందులో గీతం సీడీఎల్‌కు 5 స్టార్లకుగాను 4.5 స్టార్లతో దక్షిణ భారతదేశంలోనే విద్యార్థులు అత్యంత ఇష్టపడే విద్యాసంస్థగా రేటింగ్ పొందిందన్నారు. సంస్థకు విశిష్ట గుర్తింపు లభించడంపై గీతం అధ్యక్షుడు ఎంవీవీఎస్ మూర్తి అధ్యాపకులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారన్నారు.



వెండితెర



జయ జానకీ నాయక:
సినీమాక్స్ (వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మీమహల్ (తాండూరు)
11.30, 2.30, 6.30, 9.30
నేనే రాజు నేనే మంత్రి:
ఏషియన్ శైలజ : వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00

బస్టాండులో స్వచ్ఛ సేవ



మోమిన్‌పేట: మండల కేంద్రంలోని నూతన బస్టాండ్‌కు మంచి రోజులొచ్చాయి. మంగళ వారం కొంతమంది స్వచ్ఛందంగా బస్టాండ్ ఆవరణలో ఉన్న ముళ్ల పొదలకు గడ్డి మందులు పిచికారి చేశారు. అల్ మోమిన్ ట్రస్టు సభ్యులు, కార్పెంటర్ల యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో బస్టాండ్‌లో పడిన గుంతలను పూడ్చేందుకు ఈశ్వర్‌రెడ్డి కంకర మిషన్ సౌజన్యంతో మట్టిని పోశారు. చినుకు పడితే చాలు చిత్తడిగా మారడంతో ప్రయాణి కులు ఇబ్బందులు పడుతున్నారని గ్రహించిన వారు నడుంబిగించారు. ఏపుగా పెరిగిన గడ్డి నిర్మూలనకు మందు స్ప్రే చేశారు. గుంతలు పడిన స్థలంలో మట్టి పోసి సరిచేశారు.

Zone Guide

వైఎస్సార్‌సీపీ పట్టణ యువజన అధ్యక్షుడిగా రవికుమార్



కండువా కప్పుతున్న దృశ్యం

అనంతగిరి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడిగా అమ్రాది రవికు మార్ నియమితులయ్యా రు. పట్టణంలో నిర్వహించి న కార్యక్రమంలో జిల్లా మ హిళా విభాగం అధ్యక్షురా లు రజిని, జిల్లా అధికార ప్రతినిధి ప్రసాద్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని మంగళవారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పినందుకు సంతో షంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యద ర్శులు రాజునాయక్, రమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వసం త్‌కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి బెనర్జీ పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

బంట్వారం(కోట్‌పల్లి): పండుగలు ప్రశాంతంగా జరుపుకో వాలని ఎస్‌ఐ ఏడుకొండలు తెలిపారు. వినాయక చవితి, బక్రీ ద్ పండుగల నేపథ్యంలో కోట్‌పల్లి పీఎస్‌లో శాంతి సమావే శాన్ని మంగళవారం నిర్వహించారు. ఇరువురు మతపెద్దలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఏడుకొండలు మాట్లాడుతూ పండుగలు వేరైనా అన్నదమ్ముల్లా కలిసి మెలిసి జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లే శం, జ్ఞానేశ్వర్, రమేష్, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

రుబెల్లా టీకా తప్పనిసరి



నవాబుపేట: గంగ్యాడలో టీకా వేస్తున్న వైద్యురాలు



బంట్వారం: రాంపూర్‌లో టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది



రావులపల్లి పాఠశాలలో టీకా ఇస్తున్న సిబ్బంది

నవాబుపేట: తట్టు, రుబెల్లా టీకా తప్పని సరిగా వేయించాలని, దీంతో పిల్లలకు ఎంతో ఉపయోగకరమని వైద్యాధికారి రేవతి అన్నారు. మండలంలోని గంగ్యాడ, అక్నాపూర్ గ్రామాల్లోని ఉన్నత పాఠ శాలల్లో విద్యార్థులకు రుబెల్లా టీకాలు మంగళవారం వేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం ఆరిఫ్‌ఖాన్, ఏఎన్ఎంలు శైలజ, పద్మ, పుష్ప, ఎస్ ఎంసీ చైర్మర్ అనంతయ్యగౌడ్, ఉపాధ్యాయులు శేఖర్, ఎండీ బురాన్, దయాకర్‌రెడ్డి, శేషమ్మ పాల్గొన్నారు.

పిల్లలందరికీ టీకాలు వేయించాలి

బంట్వారం(కోట్‌పల్లి): చిన్న పిల్లలందరికీ రుబెల్లా టీకాలు తప్పనిసరిగా వేయిం చాలని సీహెచ్ఓ నర్సింగ్‌రావ్ అన్నారు. మిజిల్స్, రుబెల్లా కార్యక్రమంలో భాగం గా ఆయన కోట్‌పల్లి మండలంలోని రాం పూర్ తదితర గ్రామాలను మంగళవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ ఎంలు అంజలి, స్వరూప, జయశీల, ప్ర భావతి, నర్సమ్మ, అమృత పాల్గొన్నారు.

వ్యాధులు దరి చేరకుండా..

వికారాబాద్: చిన్నారులకు వ్యాధులు దరి చేరకుండా ఉండేందుకు ముందస్తు జాగ్ర త్తగా ప్రతీ విద్యార్థికి తప్పనిసరిగా టీకా వేయించాలని రావులపల్లి సర్పంచ్ నాగ్రీగ కములమ్మ అన్నారు. మండలంలోని రావు లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్యసిబ్బంది మిజిల్స్ రుబెల్లా టీకాలను మంగళవారం వేశారు. పాఠశాల విద్యార్థు లకు వైద్య సిబ్బంది టీకాలు వేశారు.

ఇంటర్వ్యూ



స్వాతి
అంశం: పశువుల వ్యాధులు
పశువైద్యాధికారి, ధారూరు

ప్రశ్న: మండలంలో పశు సంతతికి సంబంధి చిన వివరాలు తెల్పండి?

జవాబు: గతంలో 5,600 ఉన్న పశువులు ప్రస్తుతం రెండు వేలకు పరిమితమైయ్యాయి. పశువుల సంఖ్య సగానికి పడిపోయింది.

ప్రశ్న: వర్షాకాలంలో పశువుల సోకే వ్యాధులేంటి, వాటి నివారణ చర్యలేమిటి?

జవాబు: పాడిగేదెలకు జబ్బవాపు, గొంతువాపు, గాలికుంటూ వ్యా. దులు వస్తాయి. వీటికి రెండుసార్లు వాక్సిన్ ఇవ్వాల్సి ఉంటుంది.

ప్రశ్న: రోగాల బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

జవాబు: పశువులు వర్షంలో తడిసి కాళ్లకు బురద అంటుకుంటుం ది. అవి ఇంటికి రాగానే గోరు వెచ్చటి నీటితో వాటి గిట్టలు కడగా లి. వేడి నీటి వల్ల వైరస్ నాశనమవుతుంది. డ్రై ఏరియాలో కట్టి య్యాలి. తూర్పు, పడమరల దిశలో వాటికి గాలి, వెలుతురు తగి లేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఏ పశువైనా వ్యాధిబారిన పడితే దానిని ఇతర పశువులకు దూరంగా ఉంచాలి.

ప్రశ్న: వనరాజ కోళ్లను వేసవిలో డబ్బు చెల్లించినా పంపిణీ చేయ లేదనే ఆరోపణలున్నాయి. నిజమేనా?

జవాబు: నిజమే. ఉన్నతాధికారులకు డబ్బుతో పాటు ప్రతి పాదనలు పంపించాం. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, మహిళలు వీటి కోసం డబ్బు చెల్లించారు. ఎంపిక చేసిన మండలంలోని దోర్నాల్, ధారూరు గ్రామాలను ఎంపిక చేశాం. కోళ్లు రాగానే సరఫరా చేయాల్సి ఉంది.

ప్రశ్న: ఎన్ని యూనిట్ల కోళ్లు మంజూరు అవుతాయి?

జవాబు: రెండు గ్రామాలకు కలిపి 29 యూనిట్లు మంజూ రయ్యాయి. ఒక యూనిట్‌లో 45 కోడి పిల్లలు ఉంటాయి. వాటిని జాలిల్లో తీసుకొస్తాం. జాలీలు ఉచితంగా వారికే ఇస్తాం.

– ధారూరు:

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె



నిరసన తెలుపుతున్న పోస్టల్ ఉద్యోగులు

పరిగి: తమ సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగిస్తామని పోస్టల్ ఉద్యోగులు హెచ్చరిం చారు. ఈ సందర్భంగా వారు చేస్తున్న సమ్మె ఏడో రోజుకు చేరింది. ఇందులో భాగంగా పరిగి పోస్టాఫీస్ ఎదుట విధులు బహిష్క రించి మంగళవారం నిర సన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమిటీ సూచించిన నిబంధనలతో సహా జీడీఎస్ రిపోర్టు అమలుచేయాలని డిమాండ్ చేశారు. తమకు 8 గంటల పనిదినాలు అమలు చేయడంతో పాటు సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని కోరారు. ఢిల్లీ, మద్రాసు క్యాట్ ప్రిన్సిపల్ బెంచి తీర్పు ప్రకారం పింఛన్ మంజూరుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఉద్యోగుల సంఘం నాయకులు శేఖర్‌గౌడ్, హరినాథ్‌రెడ్డి, కమర్‌పాష, సంతోష్, ఆనంద్, శ్రీను, నర్సింహులు, మల్లేష్, ఇందిర, చెన్నయ్య, నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్యంపై అశ్రద్ధ వద్దు



చికిత్స చేస్తున్న డాక్టర్ పీవీ పున్నయ్య

ధారూరు: పశువుల ఆరోగ్యంపై అశ్రద్ధ చేయ వద్దని పశువైద్య నిపుణుడు డాక్టర్ పీవీ పున్నయ్య అభిప్రాయపడ్డారు. మండలంలోని తరిగోపులలో సత్యసాయి సేవాసమితి ఆధ్వ ర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ రాష్ట్రం లోని గ్రామీణ ప్రాంతాల్లో రో గాలబారిన పడిన పశువులకు వైద్యసేవలు అం దుబాటులో లేవన్నారు. వైద్యశాలలు దూరంగా ఉండడంతో రైతులు తమ పశువులను తీసుకెళ్ల లేకపోతున్నారన్నారు. శ్రీసత్యసాయి సేవా స మితి పశువైద్య శిబిరం సంచాలకులు హారతి ద్వారకానాథ్ మాట్లాడుతూ సెప్టెంబర్‌లో మం డలంలోని అన్ని గ్రామాల్లో రైతులకు రాజేంద్ర నగర్ ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవి ద్యాలయంలోని నిష్ణాతులైన అధికారులచే శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనం తరం ఈ శిబిరంలో 48 పాడి పశువులకు టీకాలు వేశారు. 31 పశువులకు గర్భాధారణ చికిత్సలు, 40 మేకలు, గొర్రెలకు నట్టల మం దు, 185 గొర్రెలకు సాధారణ చికిత్సలు చేశారు. 10 మంది గొర్రెల యాజమానులకు ఉచితంగా గడ్డి విత్తనాలు పంపిణీచేశారు. ఈ కార్య క్రమంలో ధారూరు పశువైద్యాధికారి స్వాతి, తరిగోపుల మాజీ సర్పంచ్ కోట్కొంద సంగమే శ్వర్, సత్యసాయి సేవాసమితి సభ్యులు నాగ య్య, కృష్ణ, వెంకటస్వామి, విలాస్‌రావు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో పశ్చిమ కనుమల్లో జన్మించని నది ఏది?
   1) గోదావరి 2) కృష్ణా
   3) శరావతి 4) మహానది
2. కృష్ణానది ఏ ప్రాంతంలో సముద్రంలో కలుస్తుంది?
   1) అంతర్వేది 2) దివిసీమ
   3) హంసలదీవి 4) కృష్ణపట్నం
3. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
   1) కోసి నదిని 'బిహార్ దుఃఖదాయని' అని పిలుస్తారు
   2) దామోదర్ నదిని 'బెంగాల్ దుఃఖదాయని' అని పిలుస్తారు
   3) గండక్ నదిని 'అసోం దుఃఖదాయని' అని పిలుస్తారు
   4) భారత్‌లో అతి పొడవైన నది గంగా
4. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన 'సుందరబన్స్ డెల్టా' ఏ నదుల వల్ల ఏర్పడింది?
   1) సింధూ, బ్రహ్మపుత్ర
   2) బ్రహ్మపుత్ర, గంగా
   3) సింధూ, గంగా
   4) గంగా, యమున
5. కింది వాటిలో ఏ రెండు నదులు దాదాపుగా ఒకే ప్రాంతంలో జన్మిస్తాయి?
   1) గంగా, సింధూ
   2) గంగా, బ్రహ్మపుత్ర
   3) బియాస్, తపతి
   4) సింధూ, బ్రహ్మపుత్ర
6. కృష్ణానది జన్మస్థానం ఏది?
   1) మానస సరోవరం
   2) మహాబలేశ్వరం
   3) త్రయంబకేశ్వర్
   4) చిక్‌బల్లాపూర్
7. కింది వాటిలో ఉత్తరం వైపు ప్రవహించే నది ఏది?
   1) కావేరి 2) నర్మద
   3) చంబల్ 4) బ్రహ్మపుత్ర
8. కింది వాటిలో ఉత్తర భారతదేశం నుంచి దక్కన్ పీఠభూమిని విభజించే నది ఏది?
   1) చంబల్ 2) కృష్ణా
   3) గోదావరి 4) నర్మద
9. 'జయమంగళి' అనేది ఏ నదికి ఉపనది?
   1) కృష్ణా 2) తుంగభద్ర
   3) మంజీర 4) పెన్నా
10. అలక్‌నంద, భాగీరథి నదులు ఏ ప్రాంతంలో కలుస్తాయి?
    1) దేవ ప్రయాగ 2) రుద్ర ప్రయాగ
    3) రిషికేష్ 4) కరణ్ ప్రయాగ
11. బంగ్లాదేశ్‌లో గంగానదిని ఏమని పిలుస్తారు?
    1) కర్ణావతి 2) భాగీరథి
    3) జమున 4) పద్మ
12. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది?
    1) వారణాసి 2) అలహాబాద్
    3) కాన్పూర్ 4) లక్నో
13. జతపరచండి.
    జాబితా-I
    i) కుమవున్ హిమాలయాలు
    ii) నేపాల్ హిమాలయాలు
    iii) పంజాబ్ హిమాలయాలు
    iv) అసోం హిమాలయాలు
    జాబితా-II
    a) ఇండస్, సట్లెజ్ మధ్య
    b) కాళీ, తీస్తా మధ్య
    c) తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య
    d) సట్లెజ్, కాళీ మధ్య
    1) i-c, ii-d, iii-b, iv-a
    2) i-c, ii-b, iii-d, iv-a
    3) i-d, ii-b, iii-a, iv-c
    4) i-d, ii-c, iii-a, iv-b
14. సాత్పురా, వింధ్య పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
    1) నర్మద 2) గండక్
    3) తపతి 4) గోదావరి
15. భారతదేశంలో బ్రహ్మపుత్ర నది మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తుంది?
    1) అసోం 2) త్రిపుర
    3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్
16. కింది వాటిలో పశ్చిమం వైపు ప్రవహిస్తున్న నది ఏది?
    1) గోదావరి 2) నర్మద
    3) కావేరి 4) కృష్ణ
17. నదులు, వాటి జన్మస్థానాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
    1) జీలం – వెరినాగ్
    2) చీనాబ్ – బారాలప్చాలా
    3) రావి – రోహ్‌తంగ్ కనుమ
    4) సట్లెజ్ – రూపానగర్
18. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?
    1) సిక్కిం, అసోం
    2) అసోం, మేఘాలయ
    3) అసోం, అరుణాచల్‌ప్రదేశ్
    4) అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం
19. 'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?
    1) గంగా 2) కృష్ణా
    3) కావేరి 4) బ్రహ్మపుత్ర
20. 'భీమ' దేనికి ఉపనది?
    1) కృష్ణా 2) గోదావరి
    3) నర్మద 4) కావేరి
21. గోదావరి నదికి మరో పేరు?
    1) ఉత్తర గంగ 2) తూర్పు గంగ
    3) దక్షిణ గంగ 4) పశ్చిమ గంగ
22. కింది వాటిలో బంగాళాఖాతంలో కలవని నది ఏది?
    1) గోదావరి 2) కృష్ణా
    3) తపతి 4) కావేరి
23. లక్నో నగరం ఏ నది ఒడ్డున ఉంది?
    1) గోమతి 2) సట్లెజ్
    3) గంగా 4) సరయు
24. బ్రహ్మపుత్ర నది పొడవు (సుమారుగా)?
    1) 1900 కి.మీ. 2) 2900 కి.మీ.
    3) 3900 కి.మీ. 4) 2800 కి.మీ.
25. కింది వాటిలో గోదావరి నది ఉపనది ఏది?
    1) ఇంద్రావతి 2) స్వర్ణముఖి
    3) చిత్రావతి 4) కుందేరు
26. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?
    1) బియాస్ 2) చీనాబ్
    3) రావి 4) సట్లెజ్
27. జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
    1) తపతి 2) శరావతి
    3) కావేరి 4) భీమ
28. వెంబనాడ్, లోక్‌తక్ సరస్సులు వరసగా ఏయే రాష్ట్రాల్లో ఉన్నాయి?
    1) తమిళనాడు, రాజస్థాన్
    2) కేరళ, మణిపూర్
    3) కేరళ, ఒడిశా
    4) ఒడిశా, రాజస్థాన్
29. ఆరావళి పర్వతాల్లో జన్మించి, కాంభే గల్ఫ్‌లోకి ప్రవహించే నది ఏది?
    1) నేత్రావతి 2) లూని
    3) సబర్మతి 4) తపతి
30. కింది వాటిలో 'లూని' నది దేనిలోకి ప్రవహిస్తుంది?
    1) గంగాడెల్టా 2) కేరళతీరం
    3) కచ్‌తీరం 4) గోదావరి డెల్టా
31. కింది వాటిలో చైనా, భారత్‌లో ప్రవహించే నది ఏది?
    1) గంగ 2) యుమున
    3) బ్రహ్మపుత్ర 4) దామోదర్ నది
32. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?
    1) రావి 2) సట్లెజ్
    3) జీలం 4) చీనాబ్
33. 'లూనీ' నది జన్మస్థానం ఏది?
    1) సాంబార్ సరస్సు
    2) అష్టముడి సరస్సు
    3) లోనార్ సరస్సు
    4) అన్నాసాగర్ సరస్సు
34. దేశంలోని నగరాలు, అవి ఉన్న నదీ తీరాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
    1) అయోధ్య – సరయు
    2) సూరత్ – తపతి
    3) పనాజి – కావేరి
    4) లుథియానా – సట్లెజ్
35. కావేరి నది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తోంది?
    1) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
    2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
    3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
    4) కర్ణాటక, తమిళనాడు
36. అమరావతి నది ఏ నదికి ఉపనది?
    1) కావేరి 2) కృష్ణా
    3) పెన్నా 4) గోదావరి
37. కింది వాటిలో సరికానిది ఏది?
    1) నర్మదా నది అమర్ కంటక్ వద్ద జన్మిస్తోంది
    2) తపతి నది ముల్తాయి వద్ద జన్మిస్తోంది
    3) తుంగభద్ర నది నందిదుర్గ కొండల్లో జన్మిస్తోంది
    4) మహానది చత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని 'శిహావా' ప్రాంతంలో జన్మిస్తోంది
38. తోచి, గిల్గిట్, హుంజా అనేవి ఏ నదికి ఉపనదులు?
    1) సింధూ 2) యమున
    3) గంగ 4) బ్రహ్మపుత్ర
39. నాసిక్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?
    1) గోమతి 2) గోదావరి
    3) నర్మద 4) తపతి
40. కింది వాటిలో ఏ నది ప్రఖ్యాతి చెందిన 'మార్బుల్ ఫాల్స్'గా తయారవుతోంది?
    1) నర్మద 2) తపతి
    3) శరావతి 4) కావేరి
41. భారతదేశంలో ఏ నది వల్ల ఎక్కువగా వరదలు సంభవిస్తాయి?
    1) గోదావరి 2) గోమతి
    3) బ్రహ్మపుత్ర 4) కావేరి
42. కింది వాటిలో ఏ నదీతీరం అత్యధిక నీటి పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది?
    1) గంగ 2) బ్రహపుత్ర
    3) యమున 4) గోదావరి
43. కింది వాటిలో సరికానిది ఏది?
    1) కోల్‌కతా – హుగ్లీ
    2) మధురై – కావేరి
    3) ఢిల్లీ – యమున
    4) రూర్కెలా – బ్రహ్మణీ
44. అసోంలో ఏ నది వల్ల తీవ్ర వరదలు సంభవిస్తాయి?
    1) గోమతి 2) గంగ
    3) బ్రహ్మపుత్ర 4) యమున
45. బ్రహ్మపుత్ర నది జన్మస్థానం ఏది?
    1) గంగోత్రి 2) పశ్చిమ కనుమలు
    3) టిబెట్ పీఠభూమి
    4) పూర్వాంచల్ పర్వతాలు
46. చిత్రావతి ఏ నదికి ఉపనది?
    1) పెన్నా 2) గోదావరి
    3) కృష్ణా 4) తుంగభద్ర
47. కెన్ నది జన్మస్థానం ఏది?
    1) బండార్ పుంచ్ శిఖరం
    2) జనపావో కొండలు
    3) వరాహ పర్వతాలు
    4) కైమూర్ కొండలు
48. కింది వాటిలో సరికానిది ఏది?
    1) కెన్‌నదిని 'కర్ణావతి' అని పిలుస్తారు
    2) వంశధార నదిని 'లాంగుల్యా' అని పిలుస్తారు
    3) గండక్‌నదిని బిహార్‌లో 'నారాయణి' అని పిలుస్తారు
    4) బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్‌లో 'జమున' అని పిలుస్తారు
49. పూర్ణ, బేతుల్, పాట్కి అనేవి ఏ నదికి ఉపనదులు?
    1) మహానది 2) పెన్నా
    3) తపతి 4) నర్మద
50. 'నాళ్' సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
    1) మహారాష్ట్ర 2) రాజస్థాన్
    3) గుజరాత్ 4) జమ్ము-కశ్మీర్
51. కింది వాటిలో సరికానిది ఏది?
    1) గౌహతి – బ్రహ్మపుత్ర
    2) జంషెడ్‌పూర్ – సువర్ణరేఖ
    3) శ్రీరంగపట్నం – పెన్నా నది
    4) కటక్ – మహానది
52. బరాకర్, కోనార్ ఏ నదికి ఉపనదులు?
    1) మహానది 2) దామోదర్
    3) యమున 4) సబర్మతి
53. కింది వాటిలో ఏ నదిని 'నేత్రావతి' అని పిలుస్తారు?
    1) బెట్వా 2) చంబల్
    3) కోసి 4) యమున
54. చంబల్, బెట్వా, కెన్‌లు ఏ నదికి ఉపనదులు?
    1) నర్మద 2) తపతి
    3) యమున 4) దామోదర్
55. కింది వాటిలో పెన్నా నదికి ఉపనది కానిది ఏది?
    1) కుందేరు 2) సిగిలేరు
    3) లోకపావని 4) చెయ్యేరు
56. సోన్ నది గంగానదిలో ఎక్కడ కలుస్తుంది?
    1) అలహాబాద్ 2) పాట్నా
    3) రుద్ర ప్రయాగ 4) చాప్రా
57. నర్మదానది దేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?
    1) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
    2) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
    3) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
    4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్
58. దిబాంగ్, లోహిత్ ఏ నదికి ఉపనదులు?
    1) గంగా 2) సింధు
    3) యమున 4) బ్రహ్మపుత్ర
59. గంగా నది ఏ రాష్ట్రంలో అత్యధిక దూరం ప్రవహిస్తోంది?
    1) పశ్చిమ బెంగాల్
    2) ఉత్తరప్రదేశ్ 3) బిహార్
    4) ఉత్తరాఖండ్
60. కింది వాటిలో సరైంది ఏది?
    1) దామోదర్ నది చోటానాగ్‌పూర్ పీఠభూమిలోని 'టోరి' అనే ప్రాంతంలో జన్మిస్తోంది
    2) చంబల్ నది మధ్యప్రదేశ్‌లోని 'మౌ' అనే ప్రదేశంలో జన్మిస్తోంది
    3) పెన్నా నది కర్ణాటకలో నంది దుర్గ కొండల్లో జన్మిస్తోంది
    4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4	2) 3	3) 3	4) 2	5) 4
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 4	12) 4	13) 3	14) 1	15) 4
16) 2	17) 4	18) 3	19) 4	20) 1
21) 3	22) 3	23) 1	24) 2	25) 1
26) 4	27) 2	28) 2	29) 3	30) 3
31) 3	32) 3	33) 4	34) 3	35) 4
36) 1	37) 3	38) 1	39) 2	40) 1
41) 3	42) 1	43) 2	44) 3	45) 3
46) 1	47) 4	48) 2	49) 3	50) 3
51) 3	52) 2	53) 1	54) 3	55) 3
56) 2	57) 3	58) 4	59) 2	60) 4

What is the percentage earning..

N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5) In each of these questions two equations are given. You have to solve these equations and give answer.

a) If $x < y$ b) If $x > y$
c) If $x = y$ d) If $x \geq y$
e) If $x \leq y$

1. I. $x(x + 7) = 30$
II. $y = \left(\frac{100}{9}\right)^{1/2}$

2. I. $3x^2 - 16x + 21 = 0$
II. $6y^2 + 25y + 21 = 0$

3. I. $2x^5(x^{-2}) = 128$
II. $\frac{1}{3}y^9 = \frac{1}{24}y^{11}$

4. I. $20x^2 - 108x + 144 = 0$
II. $25y^2 - 90y + 72 = 0$

5. I. $2x^2 + 18x + 36 = 0$
II. $y^2 - 3y - 18 = 0$

6. Ram sold an article with 2.5% loss. If he sold it 100/- more then Ram get 7.5% profit. What will be the selling price of article if Ram wants to earn 12.5% profit?
a) 1200 b) 1000
c) 1205 d) 1125
e) None of these

7. A takes 4 days to complete 1/3rd of a job. B takes 3 days to complete 1/6th of the same work and C takes 5 days to complete half of the job. If all of them work together for 3 days and A & C quit, how long will it take for B to complete the remaining work done?
a) 6 days b) 8.1 days
c) 5.1 days d) 7 days
e) None of these

8. Arun borrowed a sum of money from Jayant at the rate of 8% per annum simple interest for the first four years, 10% per annum for the next 6 years and 12% per annum for the period beyond 10 years. If he pays a total of Rs. 12160 as interest only at the end of 15 years, how much money did he borrow?
a) Rs. 8000
b) Rs. 10000 c) Rs. 12000
d) Rs. 9000



IBPS RRB Special
Quantitative Aptitude

e) None of these

9. Kalyani took a loan at simple interest rate of 6% in the first year with an increase of 0.5 % in each subsequent year. She paid interest of Rs. 3375 after 4 years. How much loan did she take?
a) Rs. 15000
b) Rs. 12500 c) Rs. 16000
d) Rs. 12000
e) None of these

10. Peter earned 50% more than sum of Ravi and Rajesh whereas Rajesh earnings are one third of that of Peter. What is the percentage earning of Ravi more than Rajesh?
a) 10% b) 15%
c) 50% d) 0%
e) 100%

11. In one litre of mixture of alcohol and water, water is 30%. The amount of alcohol that must be added to the mixture, so that the part of water in the mixture becomes 15%, is:
a) 1000 ml b) 700 ml
c) 300 ml d) 900 ml
e) None of these

12. A box contains 2 blue caps, 4 red caps, 5 green caps and 1 yellow cap. If one cap is picked at random, what is the probability that it is either blue or yellow?
a) $\frac{2}{9}$ b) $\frac{1}{4}$
c) $\frac{3}{8}$ d) $\frac{6}{11}$
e) None of these

13. A and B enter into a partnership with their capitals in the ratio 3 : 5. At the end of 4 months, A withdraws his capital. If they receive the profits in the ratio 4 : 5, find how long B's capital was used?
a) 2 months
b) 5 months c) 4 months
d) 3 months
e) None of these

14. The cost price of article B is 20% more than that of article A. Articles A and B were marked up by 50% and 25% respectively. Article A was sold at discount of 5% and article B was sold at a discount of 9%. If the selling price of article A was Rs. 30/- more than the selling price of article B, what was the cost price of article A?
a) Rs. 600/- b) Rs. 400/-
c) Rs. 500/- d) Rs. 540/-
e) None of these

Directions (Q. No. 15-19) : What should came in place of the question mark (?) in the following number series?

15. 6, 7, 16, 51, 208, ?, 6276
a) 1045 b) 941
c) 836 d) 1254
e) None of these

16. 3, 5, 8, 12, 17, ?, 30
a) 25 b) 27
c) 22 d) 24
e) None of these

17. 1, 8, 27, 64, ?, 216, 343
a) 145 b) 160
c) 125 d) 180
e) None of these

18. 4, 6, 12, ?, 90, 315, 1260
a) 42 b) 36
c) 24 d) 30
e) None of these

19. 18, 21, 16, 23, 12, 25, ?
a) 24 b) 8
c) 14 d) 10
e) None of these

Key & Solutions

1. I. $x^2 + 7x - 30 = 0$
$x^2 + 10x - 3x - 30 = 0$
$x(x + 10) - 3(x + 10) = 0$
$x = -10, 3$
II. $y = \sqrt{\frac{100}{9}} = \frac{10}{3} = 3.33$
Hence, $x < y$ ***Ans: a***

2. I. $3x^2 - 16x + 21 = 0$
$3x^2 - 9x - 7x + 21 = 0$
$(3x - 7)(x - 3) = 0$
$x = 3, \frac{7}{3}$
II. $6y^2 + 25y + 21 = 0$
$6y^2 + 18y + 7y + 21 = 0$
$y = -\frac{7}{6}, -3$
Hence, $x > y$ ***Ans: b***

3. I. $2x^5(x^{-2}) = 128$
$2x^3 = 128$
$x = 4$
II. $y^9 = \frac{y^{11}}{8}$
$8 = y^2$
$y = 2\sqrt{2}$
Hence, $x > y$ ***Ans: b***

4. I. $20x^2 - 108x + 144 = 0$
$20x^2 - 60x - 48x + 144 = 0$
$20x(x - 3) - 48(x - 3) = 0$
$x = 3, 2.4$
II. $25y^2 - 90y + 72 = 0$
$25y^2 - 60y - 30y + 72 = 0$
$5y(5y - 12) - 6(5y - 12) = 0$
$y = 2.4, 1.2$
Hence, $x \geq y$ ***Ans: d***

5. I. $2x^2 + 18x + 36 = 0$
$x^2 + 9x + 18 = 0$
$x^2 + 6x + 3x + 18 = 0$
$x(x + 6) + 3(x + 6) = 0$
$x = -6, -3$
II. $y^2 - 3y - 18 = 0$
$y^2 - 6y + 3y - 18 = 0$
$y(y - 6) + 3(y - 6) = 0$
$y = 6, -3$
Hence, $x \leq y$ ***Ans: e***

6. $\frac{107.5}{100}C - \frac{97.5}{100}C = 100$
$\therefore C = 1000$
$\therefore$ Selling price
$= \frac{112.5}{100} \times C \Rightarrow \frac{112.5}{100} \times 1000 \Rightarrow 1125$
Ans: d

7. A $\Rightarrow \frac{1}{3}$rd work in 4 days
A $\Rightarrow$ total work in
$3 \times 4 = 12$ days.
B $\Rightarrow \frac{1}{6}$th work in 3days
B $\Rightarrow$ total work in
$6 \times 3 = 18$ days
C $\Rightarrow$ half the work in 5 days
C $\Rightarrow$ total work in
$2 \times 5 = 10$ days
LCM of 12, 18, 10 is 180 units
A's 1 day's work = 15 units
B's 1 day's work = 10 units
C's 1 day's work = 18 units
A, B and C's 3 day's work = 3 (15 + 10 + 18) = 129 units
Remaining work = 180 – 129 = 51 units
B completes the remaining work in 5.1 days.
Ans: c

8. (4 years) (6 years) (5 years)
$8 \times 4 + 10 \times 6 + 12 \times 5$
32 + 60 + 60 = 152%
152% $\Rightarrow$ 12,160
Principle $\Rightarrow$ 100%
$= 12160 \times \frac{100}{152} = 8000$
Ans: a

9. Total interest % = 6 + 6.5 + 7 + 7.5 = 27%
$\therefore$ 27% $\Rightarrow$ 3375
Principle $\Rightarrow$ 100%
$= \frac{3375 \times 100}{27} = 12500$
Ans: b

10. Peter $= \frac{150}{100}(\text{Ravi} + \text{Rajesh}) \rightarrow (1)$
Rajesh $= \frac{\text{Peter}}{3} \rightarrow (2)$
By substituing eq. (2) in (1)
3Rajesh = 1.5 Ravi +1.5 Rajesh
1.5 Ravi = 1.5 Rajesh
Ravi = Rajesh
Their earnings are equal.
Ans: d

11. In 1000 ml of mixture
Alcohol = 700 ml
Water = 300 ml
Let x ml of alcohol is mixed
According to question
$= \frac{300}{1000 + x} \times 100 = 15 \Rightarrow x = 1000\text{ml}$
Ans: a

12. 2B, 4R, 5G, 1Y
$P(B \text{ or } Y) = \frac{2C_1}{12C_1} + \frac{1C_1}{12C_1} = \frac{2}{12} + \frac{1}{12}$
$= \frac{3}{12} \Rightarrow \frac{1}{4}$
Ans: b

13. A : B
$3 \times 4 : 5 \times t$
Profit ratio $= \frac{4}{5}$
$\Rightarrow \frac{12}{5t} = \frac{4}{5}$
t = 3 months ***Ans: d***

14. Let the cost price of article A = Rs. x
Cost price of article
$B = x \times \frac{120}{100} = \frac{6x}{5}$
Marked price of article
$A = x \times \frac{150}{100} = \frac{3x}{2}$
Marked price of article
$B = \frac{6x}{5} \times \frac{125}{100} \Rightarrow \frac{3x}{2}$
According to question,
$\frac{3x}{2} \times \frac{95}{100} - \frac{3x}{2} \times \frac{91}{100} = 30$
$\frac{3}{2}x \times \frac{4}{100} = 30$
$\therefore x$ = Rs.500/- ***Ans: c***

15. 6 7 16 51 208 **?=1045** 6276
(+1)×1 (+1)×2 (+1)×3 (+1)×4 (+1)×5 (+1)×6
$\therefore ? = (208 + 1) \times 5 = 1045$
Ans: a


16. 3 5 8 12 17 **? = 23** 30
+2 +3 +4 +5 +6 +7
$\therefore ? = 17 + 6 = 23$ ***Ans: e***

17. $1 \Rightarrow 1^3$, $8 \Rightarrow 2^3$, $27 \Rightarrow 3^3$, $64 \Rightarrow 4^3$, $? = 5^3 \Rightarrow 125$
$216 \Rightarrow 6^3$, $343 \Rightarrow 7^3$
$\therefore ? = 5^3 = 125$ ***Ans: c***

18. 4 6 12 **?=30** 90 315 1260
×1.5 ×2.0 ×2.5 ×3.0 ×3.5 ×4
$\therefore ? = 12 \times 2.5 = 30$
Ans: d

19. 18 21 16 **23** 12 25 ?=8
+3 -5 +7 –11 +13 –17
Here 3, 5, 7, 11, 13, 17 are prime numbers
$\therefore ? = 25 - 17 = 8$ ***Ans: b***

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి–విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి–విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




నీడలను గుర్తించండి

పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.




లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



చిన్నారుల ప్రతిభకు పట్టం

SAKSHI arena one School fest

Brought to you by Dukes Waffy

Associate Sponsor DELHI PUBLIC SCHOOL

త్వరలో 'సాక్షి ఎరీనా వన్ స్కూల్ ఫెస్ట్'

రిజిస్ట్రేషన్లకు గడువు సెప్టెంబర్ 10

స్కూల్ విద్యార్థులారా! మీలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు చక్కటి అవకాశాన్ని 'సాక్షి' కల్పిస్తోంది. చదువుతో పాటు, క్రీడలు, సృజనాత్మక అంశాల్లో మీ టాలెంట్‌ను నిరూపించుకోవచ్చు.'సాక్షి ఎరీనా వన్ స్కూల్ ఫెస్ట్'లో మీ సామర్థ్యాన్ని ప్రదర్శించవచ్చు. అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ, మిమ్మల్ని ప్రపంచానికి సాక్షి పరిచయం చేస్తుంది. ముందుగా మీరు చేయాల్సిందల్లా జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రదర్శన ఇవ్వడమే. ఆపై రాష్ట్ర స్థాయిలో పోటీ పడతారు. విజేతలకు మెడల్స్/ట్రోఫీలతో పాటు పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తారు. ఒక్కో పోటీ అంశానికి సోలో/ గ్రూప్‌ని బట్టి రూ. 50 నుంచి 1000 వరకు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

పోటీలు

సాక్షి ఇండియా స్పెల్‌బీ, మ్యాథ్ బీ

SAKSHI INDIA SPELL Bee 2017 · SAKSHI MATH BEE 2017

ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులు అర్హులు. ఈ పోటీలు నాలుగు కేటగరీలుగా జరుగుతాయి. మొదటి విజేతకు గోల్డ్‌మెడల్‌తో పాటు రూ. 15 వేలు, ద్వితీయ విజేతకు రజత పతకంతో పాటు రూ. 10 వేలు, తృతీయ విజేతకు కాంస్య పతకంతో పాటు రూ. 5 వేలు నగదు అందజేస్తారు.

- క్రియేటివ్ ఎరీనా - 'పోస్టర్ మేకింగ్'
- లిటరరీ - 'ఆర్టికల్ రైటింగ్, హ్యాండ్ రైటింగ్, ఎల్లోకేషన్
- ఫైన్ ఆర్ట్స్ - 'పెయింటింగ్'
- పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ - 'డ్యాన్స్ (సోలో/గ్రూప్)', సింగింగ్
- స్పోర్ట్స్ - 'క్రికెట్ (టీమ్), క్యారమ్స్ (సింగిల్/డబుల్స్), చెస్, బాడ్మింటన్ (సింగిల్/డబుల్స్), టేబుల్ టెన్నిస్ (సింగిల్/డబుల్స్)

రిజిస్ట్రేషన్, మరిన్ని వివరాలకోసం...

www.arenaoneschoolfest.com వెబ్‌సైట్లో సంప్రదించవచ్చు.
Sakshi Office, Road No.1, Banjara Hills, Hyderabad-34.
9505551099/9705199924/040-23256134కు కాల్ చేయవచ్చు.



మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించండి.. సెల్ఫీ తీసి పంపండి

రసాయన పదార్థాలతో తయారు చేస్తున్న వినాయ విగ్రహాలు పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తున్నాయి. మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. ఈ వినాయక చవితికి మీ వీధిలో లేదా మీ ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్ఠించండి. మట్టి విగ్రహంతో సెల్ఫీ తీసి 9705444548 నంబర్‌కు వాట్సప్ చేయండి. మీ పేరు, చిరునామా కూడా పంపండి. ఎంపిక చేసిన ఫొటోలను ఆదివారం సంచికలో ప్రచురిస్తాం.

అక్రమాలపై విజిలెన్స్ విచారణ

- నిధుల దుర్వినియోగంపై వివరాల సేకరణ
- అధికారులు, కాంట్రాక్టర్లలో గుబులు
- చైర్‌పర్సన్ ప్రత్యేక సమావేశంపై జోరుగా చర్చ



మున్సిపల్ ఆఫీసులో విచారణ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

తాండూరు: తాండూరు మున్సిపల్ కార్యాలయంలోని శానిటేషన్ విభాగంలో జరిగిన అక్రమాల డొంక కదులుతోంది. విజిలెన్స్ సీఐ హనుమాన్‌గౌడ్, ఏఈ అప్సర్ బృందం మంగళవారం దీనిపై విచారణ జరిపింది. శానిటేషన్ విభాగంలో అక్రమాలు జరిగాయంటూ అప్పటి మున్సిపల్ ఫ్లోర్ లీడర్, ప్రస్తుత మున్సిపల్ చైర్ పర్సన్ సునీతాసంపత్, కౌన్సిలర్ అరవింద్‌కుమార్‌తో పాటు మరికొందరు గత ఏడాది లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. విచారణలో భాగంగా అక్రమాలను వెలికి తీసేందుకు విజిలెన్స్ అధికారులు మున్సిపల్ కార్యాలయంలో వివరాలు సేకరించారు. ఈనెల 9న ప్రాథమిక విచారణ పూర్తిచేశారు. అయితే మున్సిపల్ అధికారులు పూర్తి స్థాయిలో రికార్డులు అప్పగించకపోవడంతో మంగళవారం మరోసారి విచారణ కొనసాగించారు. పారిశుద్ధ్య పనుల్లో భాగంగా 7 జోన్‌లలో పని చేస్తున్న కార్మికులకు వేతనాలు ఇవ్వలేదని, పారిశుద్ధ్య నిధులు పక్కదారి పట్టించారనే ఫిర్యాదుపై వివరాలు సేకరించారు. గతంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా కొనసాగిన శ్రీకాంత్‌ను విచారించారు. విజిలెన్స్ దాడులతో.. పారిశుద్ధ్య పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లకు గుబులు పట్టుకుంది. అప్పట్లో ప్రతిపక్ష హోదాలో ఉన్న కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు.. వేగంగా మారిన రాజకీయ సమీకరణాలతో ప్రస్తుతం అధికారంలోకి వచ్చారు. అప్పట్లో చేసిన ఫిర్యాదు ఇప్పుడు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులకు తలనొప్పిగా మారింది. ఈ నేపథ్యంలో మంగళవారం పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ చైర్‌పర్సన్‌తో ప్రత్యేకంగా సమావేశం కావడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

24న జిల్లా ఆస్పత్రిలో సదరమ్ క్యాంప్

తాండూరు: పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ఈ నెల 24న ప్రత్యేక సదరమ్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జగన్మోహన్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శారీరక వికలాంగులు(ఓహెచ్), మానసిక వికలాంగులు(ఎమ్ఆర్), కళ్లకు సంబంధించిన వికలాంగులు (ఓహెచ్) మాత్రమే హాజరై వైకల్య నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శిబిరానికి వచ్చేవారు విధిగా ఆధార్‌కార్డు, రెండు ఫొటోలు తీసుకురావాలని తెలిపారు.

ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదువుతున్న వారికి అవకాశం

బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి పుష్పలత

అనంతగిరి(వికారాబాద్): వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యాన తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి పుష్పలత ఒక ప్రకటనలో తెలిపారు. 2017- 18 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పట్టణ ప్రాంతంలో నివసిస్తున్న వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2 లక్షలు, గ్రామీణ ప్రాంతం వారి వార్షికాదాయం రూ.1.50 లక్షల లోపు ఉన్నవారు మాత్రమే అర్హులని తెలిపారు. ఎంపికైన ఒక్కో విద్యార్థికి నెలకు రూ.100 చొప్పున 10 నెలలకుగానూ రూ.వెయ్యి మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు వెంట విద్యార్థి ఆధార్‌కార్డు. మీసేవ నుంచి పొందిన కుల ధ్రువీకరణపత్రం విద్యార్థి తల్లిదండ్రుల ఆదాయ ధ్రువీకరణ పత్రం(01-04-2017 తర్వాత జారీ చేయబడినది). మీ సేవ నుంచి పొందిన నివాస ధ్రువీకరణపత్రం, విద్యార్థి బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్, బోనాఫైడ్, ప్రస్తుత కలర్ పాస్ ఫొటో, రేషన్ కార్డు జిరాక్స్ లేదా ఆహార భద్రత కార్డు జిరాక్స్. విద్యార్థి తల్లిదండ్రుల మొబైల్ నంబర్ ఇవ్వాలని సూచించారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.తెలంగాణపాస్.సీజీజీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో ఈ నెల 30 వ తేదీలోగా నమోదు చేసుకోవాలి.

సాక్షి వికారాబాద్
బుధవారం | ఆగస్టు | 23 | 2017
మన కొడంగల్

వీధి దీపాలు అలంకారప్రాయం



కొడంగల్ రూరల్ : గ్రామాల్లో ఏర్పాటుచేసిన హైమాస్టు వీధిదీపాలు పనిచేయడం లేదు. దీంతో అవి అలంకార ప్రాయంగా మారాయి. పర్సాపూర్ గ్రామ కూడలిలో వీధిదీపాలు ఏర్పాటుచేసిన కొద్ది రోజులకే పనిచేయడం లేవు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94940 18280

షడ్డౌన్‌లోనే..

- ప్రభుత్వ పాఠశాలల్లో నిరుపయోగంగా కంప్యూటర్లు
- విద్యార్థులకు కంప్యూటర్ విద్య దూరం
- బోధకులు లేక పరికరాలు మూలకు


హస్నాబాద్‌లో వృథాగా ఉన్న కంప్యూటర్లు

కొడంగల్ రూరల్ : సర్కారు బడుల్లో కంప్యూటర్లు షడ్డౌన్‌లోనే ఉన్నాయి. వాటికి నిర్వహణ లోపం 'వైరస్' సోకింది. కంప్యూటర్ల విద్యా బోధన ఏజెన్సీ గడువు ముగియడంతో విద్యాశాఖ అధికారులు రెన్యూవల్ కోసం చర్యలు తీసుకోలేదు. దీంతో కంప్యూటర్లు వృథాగా మారి విద్యార్థులు సాంకేతిక విద్యకు దూరమవుతున్నారు. సామగ్రి దెబ్బతిని రూ.లక్షల వ్యయం బూడిదలో పోసిన పన్నీరు మాదిరి అయ్యింది. విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించాలనే ఉద్దేశంతో 2008లో నిట్ సాఫ్ట్‌వేర్ ఏజెన్సీకి బోధన బాధ్యతలు అప్పగిస్తూ సర్కారు నిర్ణయం తీసుకొంది. కొంత కాలం అనంతరం ఒప్పందం గడువు ముగియడంతో సర్కారు బడుల్లో కంప్యూటర్ విద్య ఆగిపోయింది.

అందని కంప్యూటర్ విద్య

విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించేందుకు మండలంలో 6 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఎంపిక చేశారు. ఒక్కో పాఠశాలలో సుమారు రూ.లక్ష వెచ్చించి 11 కంప్యూటర్లు, ప్రింటర్లు, కంప్యూటర్ సామగ్రిని సమకూర్చారు. ప్రతి పాఠశాలలో ఒక సిబ్బందిని నియమించి, వేతనం రూ.2,350లను చెల్లించేందుకు అంగీకరించారు. ఏజెన్సీలను ఆహ్వానించారు. ఈ క్రమంలో ఎంపిక చేసిన బడుల్లో కొంత కాలం కంప్యూటర్ బోధన కొనసాగింది. మండలంలోని పర్సాపూర్, హస్నాబాద్ (ఉర్దూ), చిట్లపల్లి ప్రాథమికోన్నత, కొడంగల్ (బాలికల), రావులపల్లి, అంగడిరాయిచూర్, హస్నాబాద్, రుద్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్లను ఏర్పాటు చేశారు. హస్నబాద్ (ఉర్దూ) మాధ్యమంలో మాత్రమే కంప్యూటర్ తరగతులు కొనసాగుతున్నాయి. మిగతా పాఠశాలల్లో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అందడం లేదు. చిట్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు వీరేశం చొరవతో కొన్నాళ్లు విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణను అందించారు. అయితే కంప్యూటర్ సామగ్రి చెడిపోవడంతో శిక్షణను నిలిపివేశారు. సర్వ శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటుచేసినా అందుకనుగుణంగా సిబ్బందిని నియమించకపోవడంతో ప్రజాధనం వృథాగా మారుతోంది. ప్రభుత్వం విద్యార్థులకు కంపూటర్ పరిజ్ఞానం అందించేందుకు కృషిచేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఉపాధ్యాయులపై భారం?

కంప్యూటర్ విద్యాబోధన బాధ్యతను ఉపాధ్యాయులకు అప్పగించాలని సర్కారు యోచిస్తోంది. ఆసక్తి, నైపుణ్యం గల ఉపాధ్యాయులను గుర్తించి కంప్యూటర్ విద్యపై మరింత అవగాహన కల్పించడానికి అధికారులు ప్రణాళిక రూపొందించారు. కంప్యూటర్ విద్య బోధించేందుకు ఉపాధ్యాయులు ముందుకు రావడం లేదు. ఈ నిర్ణయం ఎటూ తేలలేదు.

చెప్పేవారు లేరు..



ప్రస్తుతం కంప్యూటర్ విద్య మాకు చాలా అవసరం. మా దగ్గర కంప్యూటర్లు ఉన్నా చెప్పేవారు లేరు. అధికారులు చర్యలు తీసుకొని మాకు కంప్యూటర్ నేర్పించాలి.

– అనూష, 8వ తరగతి విద్యార్థి, కొడంగల్

బోధకులను నియమించాలి



కంప్యూటర్ బోధకులను నియమించాలి. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించాలి. కంప్యూటర్ల మరమ్మతు పనులకు ప్రభుత్వం కొంత డబ్బును కేటాయించాలి.

– వీరేశం, చిట్లపల్లి యూపీఎస్, టీచర్

వలంటీర్‌ను ఏర్పాటు చేయాలి



బోధకులు లేక విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అందడం లేదు. కంప్యూటర్లు వినియోగించకపోవడంతో అవి పాడయ్యే అవకాశం ఉంది. విద్యా వలంటీర్ల మాదిరి కంప్యూటర్ వలంటీర్లను నియమించాలి.

– శ్రీనివాస్‌రెడ్డి. జీహెచ్‌ఎం, కొడంగల్

న్యూస్ బాక్స్

భూ సర్వే ముమ్మరం


సురాయిపల్లిలో సర్వే నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది

దౌల్తాబాద్: రెవెన్యూ విభాగంలో ఉన్న భూముల అవకతవకలను అరికట్టడానికి చేపట్టిన ఇంటింటి సర్వే మంగళవారం కూడా కొనసాగింది. మండల పరిధిలోని సురాయిపల్లి గ్రామంలో రెవెన్యూ సిబ్బంది ఇంటింటి సర్వే చేశారు. ఈ సందర్భంగా వీఆర్‌ఓలు అంజిలయ్య, ప్రశాంత్ మాట్లాడుతూ.. రైతుల భూములకు సంబంధించిన వివరాలు వాస్తవాలు తెలపాలని సూచించారు. సిబ్బందికి సహకరిస్తే భూముల పరిరక్షణకు చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు.

చిన్నారులకు ఫిజియోథెరపీ పరీక్షలు


చిన్నారిని పరీక్షిస్తున్న మల్లేశ్

దౌల్తాబాద్: అవయవాలు సక్రమంగా పనిచేయని బాలలకు క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ చేయిస్తే మెరుగుపడే అవకాశం ఉందని ఫిజియోథెరపీ వైద్యుడు మల్లేశ్ తెలిపారు. మండల కేంద్రంలోని భవిత భవనంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. చిన్నారులకు ఫిజియోథెరఫి పరీక్షలు చేశారు. ప్రతి మంగళవారం శిబిరం నిర్వహిస్తామని, బాధితులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మానవ మనుగడకు మొక్కలే ఆధారం


బొంరాస్‌పేట: ఈర్లపల్లిలో మొక్క నాటుతున్న ఎంపీడీఓ


దౌల్తాబాద్: మొక్కలు పంపిణీ చేస్తున్న రేషన్ డీలర్లు, వీఆర్‌ఓలు

దౌల్తాబాద్: మండల పరిధిలోని సురాయిపల్లి గ్రామంలో రేషన్ డీలర్లు హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డీలర్ల సంఘం అధ్యక్షుడు నాగభూషణం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొ క్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మానవ మనుగడకు మొక్కలు ఎంతో ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్‌ఓలు అంజిలయ్య, ప్రశాంత్, హెడ్ కానిస్టేబుల్ బ్రహ్మయ్య ఉన్నారు.

ఫలాల మొక్కలు నాటుకోవాలి

బొంరాస్‌పేట: హరితహారంలో భాగంగా పొలాల గట్లపై ఫలాల మొక్కలను నాటుకోవాలని ఎంపీడీఓ హరినందనరావు సూచించారు. మండల పరిధిలోని ఈర్లపల్లిలో హరితహారంలో భాగంగా మంగళవారం ఉపాధిహామీ సిబ్బందితో సీతాఫలం మొక్కలు నాటారు. మొక్కల ప్రాముఖ్యం వివరించారు.

లోకల్ వాయిస్

చేతిపంపులు బాగు చేయాలి



కొడంగల్ రూరల్ : చిన్న నందిగామ అనుబంధ గ్రామం బూర్జుఖాన్‌పల్లిలో చేతిపంపులకు మరమ్మతులకు గురయ్యాయి. వాటిని బాగు చేయించాలి. సింగిల్ ఫేజ్ మోటార్ల సహాయంతో నీరందిస్తున్నా విద్యుత్ సరఫరా లేని సమయంలో నీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం. పాడైపోయిన మూడు చేతిపంపులను బాగు చేయాలి.

– అంజి, బూర్జుఖాన్‌పల్లి

తాగునీరు అందించాలి



కొడంగల్ రూరల్ : రుద్రారం అనుబంధ గ్రామం పాటిమీదిపల్లి ప్రాథమిక పాఠశాలలో బోరును ప్రమాదకరంగా మారిందని మూసివేశారు. బోరులో నీరున్నా ఉపయోగం లేకుండాపోతోంది. బోరు మోటారుకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించి నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలి.

– సంతోశ్, పాటిమీదిపల్లి

భక్తిశ్రద్ధలతో శ్రావణమాస ముగింపు పూజలు



మద్దిమడుగుతండాలో పూజలు

బొంరాస్‌పేట : మండల పరిధిలోని మెట్లకుంట, మద్దిమడుగుతండాలోని ఆంజనేయ స్వామి ఆలయాల్లో మంగళవారం శ్రావణ మాస ముగింపు పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. మెట్లకుంటలో సర్పంచ్ జ్యోతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జయకృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. సింధూర అలంకరణ, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వీఆర్‌ఓ రవీందర్‌రెడ్డి, నాయకులు రమణారెడ్డి, దేవేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మద్దిమడుగుతండా, బొంరాస్‌పేట శివారులోని సంగమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.



విద్యార్థులకు యూనిఫామ్ అందజేత

బొంరాస్‌పేట: మండల పరిధిలోని రేగడిమైలారం ఎంపీహెచ్‌ఎస్‌లో మంగళవారం విద్యార్థులకు యూనిఫాంలను అందజేశారు. పాఠశాలలోని 200 మంది విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్, ఉపాధ్యాయులు మల్లికార్జున్ పాల్గొన్నారు.

Zone Guide

నేడు నోట్ పుస్తకాల పంపిణీ

కొడంగల్ : కొడంగల్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో నేడు నోటు పుస్తకాల పంపిణీ చేస్తున్నట్లు మున్నూరు కాపు సంఘం నాయకులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కొడంగల్, బొంరాస్‌పేట మండలాల మున్నూరు కాపు విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేస్తామని వివరించారు. 8, 9, 10 తరగతి చదువుతున్న మున్నూరు కాపు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

చతుర్విధ ప్రక్రియలు నేర్పించాలి

కొడంగల్ రూరల్ : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చతుర్విధ ప్రక్రియలు నేర్పించి ఉత్తమ మార్కులు సాధించేలా కృషిచేయాలని ఎంఈఓ వెంకట్రామరెడ్డి సూచించారు. మండల పరిధిలోని హస్నాబాద్, కొడంగల్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో మంగళవారం వివిధ సబ్జెక్టులపై స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. విద్యార్థుల సామర్థ్యం, ఎల్‌ఈపీ, పాఠ్యాంశాల వివరణ, సరళ పద్ధతిలో బోధన తదితర విషయాలు వివరించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం మారుతీనారాయణ, ఆర్‌పీ ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ చంద్రశేఖర్

దౌల్తాబాద్: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎస్‌ఐ చంద్రశేఖర్ సూచించారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం చైల్డ్ అడ్వైజరి బోర్డు (సీఏబీ) కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. బాల్యవివాహాలు నిర్వహిస్తుంటే 100, 1098 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మత్తు పదార్థాలు సేవించిన, లైంగిక వేధింపులు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలు చేసే వారి వివరాలు వెల్లడించాలని కోరారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ ప్రసాద్, ఏపీఓ దస్తయ్య, ఎంఈఓ హజిమలాంగ్‌మియా, ఏపీఎం శ్రీనివాస్, సూపర్‌వైజర్ జయశ్రీ, చైల్డ్‌లైన్ ప్రతినిధి హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న తపాలా సిబ్బంది సమ్మె



కొడంగల్ రూరల్: కార్యాలయం ఎదుట గ్రామీణ డాక్ సేవక్‌ల ధర్నా

కొడంగల్ రూరల్ : తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని హస్నాబాద్‌లోని తపాలా కార్యాలయం ఎదుట గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులు చేస్తున్న నిరసనలు మంగళవారం కొనసాగాయి. కార్యక్రమంలో హస్నాబాద్ ఎస్‌ఓ వెంకటయ్య, ఉద్యోగులు గోపాల్‌రెడ్డి, ఎక్బాల్, వెంకటేశం, బిచ్చన్న, ఎండీ.అఫ్రోజ్, కిరణ్‌కుమార్, రిహియాబేగం, శంకర్‌లింగం తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమ్మెతో తపాలా కార్యాలయం మూత

దౌల్తాబాద్: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం ఏడో రోజుకు చేరింది. కార్యక్రమంలో నవీన్‌కుమార్, నరేశ్ తదితరులున్నారు.



దౌల్తాబాద్: సమ్మెతో మూసి ఉన్న తపాలా కార్యాలయం

ఎంఆర్ టీకాలు తప్పక వేయించాలి

దౌల్తాబాద్: తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల చిన్నారులకు ఎంఆర్ (మీజిల్స్, రుబెల్లా) టీకాలను తప్పక వేయించాలని వైద్యాధికారి కృష్ణయ్య సూచించారు. టీకాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ఈర్లపల్లిలో విద్యార్థులకు టీకాలు వేశారు. టీకాలు చిన్నారులకు వ్యాధులు వ్యాపించకుండా నిరోధిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు అనురాధ, మంజుల తదితరులు తదితరులున్నారు.



బొంరాస్‌పేట : టీకాలు వేస్తున్న వైద్యుడు

బొంరాస్‌పేట : మీజిల్స్, రుబెల్లా, రోగ నిరోధక శక్తికి ఒకే టీకా మందు అవసరమని, చిన్నారులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని మండల వైద్యాధికారి డాక్టర్ రవీంద్రయాదవ్ సూచించారు. మండల పరిధిలోని రాంనాయక్‌తండా, కొత్తూరు పాఠశాలల్లో మంగళవారం మీజిల్స్, రుబెల్లా నివారణ టీకా మందు విద్యార్థులకు ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్‌గౌడ్, వెంకటేశ్, ఏఎన్‌ఎంలు సుజాత, ఓంకేశ్వరి తదితరులు ఉన్నారు.



దౌల్తాబాద్: ఈర్లపల్లిలో విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్యాధికారి కృష్ణయ్య

పాత పింఛన్ సాధన దీక్ష పోస్టర్ విడుదల



కొడంగల్ రూరల్: పోస్టర్ విడుదల చేస్తున్న టీఎస్‌సీపీఎస్‌ఈఏ నాయకులు



దౌల్తాబాద్: సామూహిక సెలవు పోస్టర్ విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

కొడంగల్ రూరల్ : సీపీఎస్ రద్దు చేసి పాత పింఛన్ విధానం అమలు చేయాలనే డిమాండ్‌తో చేపడుతున్న సెప్టెంబర్ 1వ తేదీన సామూహిక సెలవును విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈఏ మండల అధ్యక్షుడు క్రాంతికుమార్ కోరారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల, బాలుర, హస్నాబాద్ ఉన్నత పాఠశాలల ఆవరణలో మంగళవారం సామూహిక సెలవు పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈఏ కార్యదర్శి వెంకటేశ్, జీహెచ్‌ఎం మారుతీనారాయణ, కాశప్ప, నాగరాజ్, ప్రశాంత్, అబ్దుల్‌హఖ్, వేణుగోపాల్, పృథ్వీ, వెంకటేశ్, ముత్యప్ప పాల్గొన్నారు.

పాత పింఛన్ పునరుద్ధరించాలి

దౌల్తాబాద్: కాంట్రిబ్యూటరీ ఫింఛన్ (సీపీఎస్) విధానం రద్దు కోసం పోరాటాలకు సిద్ధమవ్వాలని టీఎస్‌సీపీఎస్‌ఈఏ మండల అధ్యక్షుడు బందెప్ప డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం సామూహిక సెలవు పోస్టర్‌ను విడుదల చేశారు. 1వ తేదీన సామూహిక సెలవు ప్రకటించామని, ఉద్యోగులందరూ విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వీరయ్య, వెంకట్‌స్వామి, రమేశ్, భీమప్ప, సూర్యప్రకాశ్, నర్సిములు ఉన్నారు.

వాలీబాల్ క్రీడాకారులకు అభినందన



అండర్-17 విజేతలతో పీఈటీలు



అండర్ -14లో విజేతలు

కొడంగల్ : వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పలువురు అభినందించారు. కొడంగల్ జోన్ వాలీబాల్ టోర్నమెంట్‌లో అండర్–14 బాలికల విభాగంలో మొదటి స్థానం, బాలుర విభాగంలో రెండో స్థానం సాధించినట్లు చెప్పారు. అండర్–17లో బాలురు, బాలికలు రెండో స్థానం సాధించడంతో పీడీ రమేశ్‌బాబు, పీఈటీలు గాయత్రి, ఖాదర్, విజయలక్ష్మి, ఉదయకుమార్ మంగళవారం అభినందించారు. త్వరలో వికారాబాద్‌లో జరిగే టోర్నమెంట్‌లో కొడంగల్‌కు చెందిన 18 మంది క్రీడాకారులు ఎంపిక కావడంపై ఉపాధ్యాయులు, పీఈటీలు హర్షం వ్యక్తం చేశారు.

సిగ్నల్స్ లేక.. రేషన్ అందక..



ఘణపూర్‌లో బియ్యం కోసం లైన్‌లో నిలబడి ఖాళీ సంచులను చూపిస్తున్న గ్రామస్తులు

లబ్ధిదారుల అవస్థలు

- నేటికీ అందని సరుకులు
- పంపిణీలో తీవ్ర జాప్యం
- దుకాణాల ఎదుట పడిగాపులు
- అభాసుపాలవుతున్న 'ఈ పాస్'

కుల్కచర్ల: రేషన్ దుకాణాలలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడానికి ఏర్పాటు చేసిన ఈ పాస్ యంత్రాలకు నెట్ సిగ్నల్స్ అందక పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతి నెలా 5 లోపు బియ్యం తీసుకునే వారమని ఈ నెల 22 తారిఖు వచ్చినా రేషన్ బియ్యం అందలేదని అంటున్నారు, మంగళవారం మండల పరిధిలోని ఘణపూర్, అంతారం, సాల్వీడ్, చెల్లాపూర్, బొంరెడ్డిపల్లి, బండవెల్కిచర్ల, మందిపల్, చౌడపూర్, కుస్మసముద్రం గ్రామాలలను 'సాక్షి' పరిశీలించింది. అన్ని గ్రామాలలో అదే పరిస్థితి ఉంది. ఘణాపూర్‌లో పూర్తిగా సిగ్నల్ రాకపోవడంతో ఖాళీ బస్తాలతో ప్రజలు ఆందోళనకు దిగారు. ఎన్ని రోజులు పనులు వదులుకుని ఇలా రావాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడా 100 శాతం బియ్యం పంపిణీ కాలేదు. మండలంలో 35 రేషన్ దుకాణాలున్నాయి. మొత్తం 17,022 రేషన్ కార్డులున్నాయి. ఇందులో అంత్యోదయ కార్డులు 3414 , తెల్లకార్డులు 13,608 తెల్లకార్డులున్నాయి. వీరికి ప్రతి నెలా సుమారు 4,37,143 కిలోల బియ్యం పంపిణీ చేస్తారు. మూడు సంవత్సరాలుగా సక్రమంగా వర్షాలు లేకపోవడంతో వరి వేయడం లేదు. దీంతో రైతులు, కూలీలు అంతా రేషన్ బియ్యం తినక తప్పడం లేదు. ప్రతి నెలా 5 నుంచి 10లోగా బియ్యం పంపిణీ పూర్తి అయ్యేది. ఈ పాస్ యంత్రాల ద్వారా బియ్యం పంపిణీ చేయడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు అంటున్నారు. పనులు వదులుకుని ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిగాపులు కాయల్సి వస్తున్నదని అంటున్నారు. ప్రభుత్వం స్పందించి సరుకులు పంపిణీ జరిగే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



సిగ్నల్ రాక మిషన్ ఆగిపోవడంతో నిరసన తెలుపుతున్న ప్రజలు

ఇబ్బందులు పడుతున్నాం



బియ్యం కోసం పనులు వదులుకుని రేషన్ దుకాణాల దగ్గర పడిగాపులు కాస్తున్నాం. ప్రతి నెలా మొదటి వారంలోనే అందరికీ పంపిణీ జరిగేది. ఈ నెల 20 రోజులైనా బియ్యం అందలేదు. ఇలాగైతే పనులు ఎలా చేసుకుంటాం. ఇప్పుడు బియ్యం దగ్గర లైన్‌లో నిలబడాల్సి వస్తున్నది.

– గోపాల్‌గౌడ్ ఘణాపూర్, కుల్కచర్ల మండలం

పొలం పనులు మానుకుంటున్నాం



బియ్యం కోసం పొలం పనులు వదులుకొని రేషన్ దుకాణం దగ్గర ఉంటున్నాం. కార్డులు పెట్టి లైన్‌లో నిలబడాలి. వారు ఎప్పుడు పిలిస్తే అప్పుడు పోవాలి. ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడే ఉండాల్సి వస్తుంది. మిషన్ ఒక గంట పని చేస్తుంది. మరోగంట పని చేయడం లేదు.

–లలిత, ఘణపూర్

సిగ్నల్స్ అందేలా ఏర్పాట్లు చేస్తాం



మారుమూల గ్రామాలలో సిగ్నల్స్ ఇబ్బంది వాస్తవమే. దీని కోసం ప్రత్నామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం. కొత్తగా అమలు చేస్తున్నాం కనుక కొద్దిగా ఆలస్యం అవుతుంది. త్వరలోనే సాఫీగా సాగుతుంది. ప్రతి ఒక్కరికి సరుకులు అందే ఏర్పాట్లు చేస్తాం.

– శ్రీనివాస్ శంకర్ ,తహసీల్దార్ కుల్కచర్ల

న్యూస్ బాక్స్

చేనేత హస్తకళలను రక్షించుకుందాం



వివిధ రకాల బొమ్మలు, చీరలు పరిశీలిస్తున్న సర్పంచ్ విజయమాల తదితరులు..

పరిగి: చేనేత హస్త కళలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పరిగి మేజర్ పంచాయతీ సర్పంచ్ విజయమాల అన్నారు. మంగళవారం సాయంత్రం పరిగిలోని టీటీడీ కల్యాణ మంటపంలో ఆమె చేనేత హస్తకళ మేళాను ఆమె ప్రారంభించారు. ఖాది వస్త్రాలు, బొమ్మలు చీరలు తదితర చేనేత వస్తువులకు సంబంధించి పరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావటం అభినందనీయమన్నారు. ఈ కేంద్రాన్ని పరిగి పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో చేనేత హస్త కళల సముదాయం అధ్యక్షుడు రంగస్వామి, కార్యదర్శి పి. రాంచంద్రం, సభ్యులు హరి, గిరిబాబు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి



వినతి పత్రం ఇస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు

దోమ: సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సర్వశిక్షా అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ కమిటీ మండల అధ్యక్షుడు రఘుసింగ్ అన్నారు. మంగళవారం మండల నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రఘుసింగ్, ప్రధానకార్యదర్శిగా జంగయ్య, సహాయ కార్యదర్శిగా మల్లేష్, ఉపాధ్యక్షుడిగా నజీర్, మహిళా అధ్యక్షురాలుగా సరితను ఎన్నుకున్నారు. అనంతరం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎంఈఓ హరిశ్చందర్, ఎంపీడీఓ హరినాథ్‌గౌడ్‌లకు వినతి పత్రం అందజేశారు.

సీపీఎస్ రద్దు చేసే వరకు పోరాటం

- సామూహిక సెలవు పోస్టర్ ఆవిష్కరణ



దోమలో వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

పరిగి: కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) విధానం రద్దు చేసే వరకు పోరాటాలు వివిధ స్థాయిలలో కొనసాగిస్తామని ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు అన్నారు. సీపీఎస్ రద్దు డిమాండ్‌తో వచ్చే నెల 1న, ప్రభుత్వ ఉపాధ్యాయులందరు సామూహిక సెలవు పెట్టి ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు. ఈ మేరకు మంగళవారం పరిగిలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల విషయంలో విభజించు ..పాలించి అనే విధానం అవసంబిస్తుందని తెలిపారు. సీపీఎస్ విధానం ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా పరిణమించిందని తెలిపారు. సీపీఎస్‌ను నిరసిస్తూ వచ్చే నెల 1న తలపెట్టిన సామూహిక సెలవు కార్యక్రమంలో అందరరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు బసిరెడ్డి, టీ. వెంకటయ్య, బుగ్గయ్య, సుధాకర్, రామ్మోహన్, మహేందర్, అనంతయ్య, కరుణాకర్ , చంద్రశేఖర్, శ్రీశైలం, బుచ్చిబాబు, లక్ష్మణ్, యాదయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాల్సిందే

దోమ: కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎత్తివేసి పాత పెన్షన్ స్కీం అమలు చేయాలని సీపీఎస్ మండల శాఖ అధ్యక్షుడు సురేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో డిప్యూటీ తహసీల్దార్ షౌకత్ అలిఖాన్ చేతుల మీదుగా సీపీఎస్ ఉద్యోగుల సముహిక సెలవు వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు తమ పోరాటం ఆగదన్నారు. సీపీఎస్ ఉద్యోగులంతా సెప్టెంబర్ 1న సెలవు పెట్టి సంఘీభావం తెలపాలన్నారు. కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానంతో ఎన్నో నష్టాలు ఉన్నాయన్నారు. జీవితాంతం ఉద్యోగం చేసినా కుటుంబ భద్రత లేకుండా పోయిందని సూచించారు. కార్యక్రమంలో మండల శాఖ సభ్యులు శ్రీనివాస్, రాజేందర్, తిరుపతయ్యగౌడ్ , రాజశేఖర్‌రెడ్డి, బిచ్చయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

సగరులను బీసీ ఏ లో చేర్చాలి

పరిగి: సగరులను బీసీ డీ గ్రూప్ నుంచి బీసీ ఏ గ్రూప్‌లో చేర్చాలని సగర సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు వారు ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లోని బీసీ కమీషన్ కార్యాలయంలో బీసీ కమిషన్ డైరెక్టర్ రాములును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఆర్థికంగా సామాజికంగా వెనకబడి ఉన్న సగరుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. బీసీ ఏ లో కలపటం ద్వారా సగరులు ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సగర సంఘం జిల్లా నాయకులు రవి, యాదయ్య, నర్సింహులు, రవీందర్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ప్రభుత్వం ఆదుకోవాలి



గ్రామాలలో, మండల కేంద్రాలలో ఉన్న ఫొటోగ్రాఫర్లను ప్రభుత్వం అదుకోవాలి. అంతా డిజిటల్ మచం కావడంతో పూట గడవడం కష్టంగా మారింది. సేల్ ఫోన్లు, ఇంటర్నెట్ రావడంతో ఫొటోలను అడిగే వారు లేరు. ఫొటో గ్రాఫర్లను అదుకుని బ్యాంక్ ద్వారా రాయితీ రుణాలు ఇప్పించాలి.

నర్సింహులు, ఫొటో గ్రాఫర్స్ యూనియన్ నాయకుడు, కుల్కచర్ల

లైట్లు వెలగడం లేదు



కుల్కచర్ల ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు వెలగడం లేదు. రాత్రి వేళ చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. లక్షల రూపాయలు వెచ్చించినా మరమ్మతులకు నోచుకోకపోవడంతో నిరుపయెగంగా మారాయి. అధికారులు చర్యలు తీసుకోవాలి.

- రమేశ్, కుల్కచర్ల

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వెండితెర



నేనే మంత్రి.. నేనే రాజు సాయికృష్ణ 70 ఎంఎం (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30

జయ జానకి నాయక: శారద 70 ఎంఎం ఏ/సీ డీలక్స్ (పరిగి) 11.15,
2.15, 6.30, 9.30

ఫిదా:
భవాని 70 ఎంఎం(పరిగి) 11.15, 2.15, 6.30, 9.30
సెల్ 9666949797

రుబెల్లా టీకాతో సంపూర్ణ ఆరోగ్యం

- పిల్లలకు టీకాలు తప్పనిసరి
- కుల్కచర్ల ఎంపీపీ అరుణ



కుల్కచర్ల: కుస్మసముద్రం ప్రాథమిక పాఠశాలలో టీకాలు వేస్తున్న దృశ్యం

కుల్కచర్ల: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అందిస్తున్న రుబెల్లా, తట్టు టీకాల ద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, తప్పనిసరిగా పిల్లలకు టీకాలు వేయించాలని ఎంపీపీ అరుణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కుస్మసముద్రం, పుట్టపహడ్, ఇప్పాయిపల్లి, గోరిగడ్డ, అంతారం తదితర పాఠశాలలో విద్యార్థులకు టీకాలు ఇచ్చారు. కుస్మసముద్రం పాఠశాలలో ఎంపీపీ దగ్గరుండి విద్యార్థులందరికీ టీకాలు ఇప్పించారు. కొందరు తల్లిదండ్రులు టీకాలు ఇప్పించడానికి భయపడుతున్నారని ఇందులో భయపడాల్సిన అవసరం లేదని 9 నెలల నుంచి 19 సంవత్సరాల పిలలకు టీకాలు ఇప్పించాలని సూచించారు. దీని ద్వారా తట్టు, పొంగులాంటివి రాకుండా ఉంటాయన్నారు. దీంతో పాటు ఈ పిల్లల్లో ఎదుగుదల జ్ఞానపక శక్తి పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి, వెంకటయ్య, శ్రీహరి, పరందాములు, గోవర్ధన్‌రెడ్డి, ఏఎన్‌ఎంలు లక్ష్మి, ఉమా, వెంకట్, ప్రమీలా పాల్గొన్నారు.

24న మదర్సాలో టీకాలు

దోమ: కిష్టాపూర్‌లోని మదర్సాలో ఈ నెల 24న విద్యార్థులకు టీకాలు వేస్తున్నట్టు జిల్లా ఎడ్యుకేషన్ అండ్ మాస్ మీడియా అధికారి చంద్రయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తదితరులు

పరిగి: ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పేరుతో అమలు చేస్తున్న పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే టీ. రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పరిగిలో మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన స్థానిక టీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, అధికారులతో కలిసి కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. వాటి అమలు, చెక్కుల పంపిణీలో అధికారులు జాప్యం జరగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో నార్మాక్స్ డైరక్టర్ ప్రవీణ్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ గోవిందమ్మ, ఏఎస్ఓ గోవర్ధన్, సీనియర్ అసిస్టెంట్ రవిందర్‌రెడ్డి, మాధారం సర్పంచ్ వెంకటేష్, నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

ఘనంగా 'రాజా బహద్దూర్' జయంతి వేడుకలు



వేంకటరామారెడ్డి చిత్రపటం వద్ద నివాళి..

పరిగి: రాజాబహద్దూర్ వేంకటరామారెడ్డి 149వ జయంతి వేడుకలు పరిగిలో రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆ సంఘం ఆధ్వర్యంలో పరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డిల అభ్యున్నతి కోసం ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. కొత్వాల్ వెంకటరామరెడ్డి స్థాపించిన రెడ్డి హాస్టల్ గ్రంథాలయోద్యమానికి, పత్రికా వికాసానికి, విద్యాభివృద్ధికి ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. ఆయన ఆశయసాధనకు కృషిచేస్తామనిన్నారు. కార్యక్రమంలో రెడ్డి జాగృతి జిల్లా, నియోజకవర్గ, పరిగి మండల నాయకులు అనంత్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, నర్సింహ్మారెడ్డి, సుధర్శన్ రెడ్డి, విజయ్‌రెడ్డి, శివారెడ్డి, నారాయణ్‌రెడ్డి, మాణిక్‌రెడ్డి, పర్వత్‌రెడ్డి, వెంకట్‌రామిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ముజాహిద్‌పూర్‌లో పూజలు



కుల్కచర్ల: శ్రావణమాసం సందర్భంగా మండల పరిధిలోని ముజాహిద్‌పూర్‌లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి సోమవారం రాత్రి జాగారం, భజనలు చేశారు. మంగళవారం ఉదయం ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పండుగలను శాంతియుతంగా నిర్వహించాలి



కుల్కచర్ల: సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ చంద్రకాంత్



దోమ: ప్రసంగిస్తున్న ఎస్ఐ హరిప్రసాద్

కుల్కచర్ల/దోమ: పలుచోట్ల మంగళవారం శాంతి సమావేశాలు నిర్వహించారు. వచ్చే వినాయక చవితి, బక్రీద్ పండుగలను హిందువులు, ముస్లింలు సోదర భావంతో ప్రశాంత మైన వాతావరణంలో జరుపుకోవాలని పోలీసులు తెలిపారు. కుల్కచర్ల, దోమలో జరిగిన సమావేశంలో పోలీసులు మాట్లాడుతూ.. వినాయక విగ్రహాలు ప్రతిష్టించేవారు తప్పని సరిగా పోలీస్ శాఖ ,విద్యుత్ శాఖల నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. మైక్ ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలని, సమయ పాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో కుల్కచర్ల ఎస్ఐ చంద్రకాంత్, దోమ ఎస్ఐ హరిప్రసాద్ , వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

కుల్కచర్ల: టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే గ్రామాలు అన్ని రంగాలుగా అభివృద్ధి చెందుతున్నాయని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చెర్మన్ సుధాకర్‌రెడ్డి, వైస్ చెర్మన్ ఉమాపతి రెడ్డి అన్నారు. చౌడాపూర్‌లో మంగళవారం సూమారు 7 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గ్రామాలను, రైతులను ఎవరూ పట్టించుకోలేదన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి గ్రామంలోని చెరువులను మిషన్‌కాకతీయ ద్వారా పుడికలు తీసినట్టు తెలిపారు. సీసీ రోడ్లు. మురుగుకాల్వల నిర్మాణాలకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటమ్మ, ఎంపీటీసీ రామకృష్ణరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు రాజప్ప, నాగరాజు, నర్సిములు ,అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ

- దిర్సంపల్లిలో నేటి నుంచి జోనల్ స్థాయి ఖోఖో పోటీలు



దుస్తుల్లో క్రీడాకారులు, చిత్రంలో గ్రామస్తులు

దోమ: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయుడు యాదయ్య, ఎస్ఎంసీ చైర్మన్ రాహూఫ్ అన్నారు. బుధవారం నుంచి మండల పరిధిలోని దిర్సంపల్లి ఉన్నత పాఠశాలలో జోనల్ స్థాయి బాలబాలికల ఖోఖో పోటీలు ప్రారంభం అవుతున్నాయి. మంగళవారం 20 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన జె మహిపాల్‌రెడ్డి, మొగులయ్యలు కలసి క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక రోజు జరిగే క్రీడా పోటీలకు విద్యార్థులు సిద్ధం కావాలని సూచించారు. గతంలో కూడా విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎంపికై మంచి పేరు తీసుకరావడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువజన సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాగా జోనల్ స్థాయి క్రీడల సందర్భంగా దిర్సంపల్లి ఉన్నత పాఠశాలలో క్రీడా మైదానాలు ముస్తాబయ్యాయి. పరిగి తాలూకాలోని బాల బాలికల ఖోఖో జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొననున్నాయి. అలాగే గ్రామంలోని పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో క్రీడాకారులకు భోజనం అందించనున్నట్లు నిర్వహకులు తెలిపారు. గ్రామంలోని యువకులు పూర్తి సహకారం అందిస్తున్నారని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు.

Zone Guide

మట్టి ప్రతిమలపై అవగాహన



యాబాజిగూడ పాఠశాలలో మట్టి ప్రతిమలతో విద్యార్థులు

పరిగి: మండల పరిధిలోని యాబాజిగూడ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు మట్టి వినాయకుల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా విద్యార్థులతో మట్టి వినాయకులను తయారు చేయించి ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను ప్రతిష్టించటం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్‌ఎం సున్నగంటి రాజు, ఉపాధ్యాయురాలు సునీత, అంగన్‌వాడి కార్యకర్త ప్రమీళ, విద్యార్థులు, గ్రామస్తులు సంజయ్య, అమృతమ్మ, హన్మయ్య, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

డబ్బాలు తొలగించ వద్దు

పరిగి: పట్టణంలోని గంజ్‌రోడ్డులో ఉన్న డబ్బాలు, దుకాణాలు తొలగించటం ద్వారా ఉపాధి కోల్పోతామని దుకాణాదారులు అన్నారు. ఈ మేరక వారు మంగళవారం పరిగి గ్రామ పంచాయతీ అధికారి సంపత్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఆ దుకాణాల పైనే ఆధారపడి బతుకుతున్నామన్నారు. డబ్బాలను తొలగించకుండా చూడాలని వారు కోరారు.

గడువులోగా రుణాలు చెల్లించాలి

దోమ: తీసుకున్న రుణాలను మహిళా సంఘాలు గడువులోగా చెల్లించి ఆర్థికంగా ఎదగాలని ఏపీఎం బందయ్య అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంతో ఆయ గ్రామాల మహిళా సంఘాల అధ్యక్షులతో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం నూతన మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా మంగమ్మ, ఉపాధ్యక్షురాలిగా లక్ష్మమ్మ, కార్యదర్శిగా వెంకటమ్మ, సలహాకార్యదర్శిగా అమృతమ్మ, కోశాధికారిగా రమాదేవీలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



కరన్‌కోట్‌లోని రెండో వార్డులో అంతర్గత రోడ్డు చిరుజల్లులకే చిత్తడిగా మారుతోంది. గుంతల్లో నీరు నిలిచి బురదమయం అవుతోంది. దీంతో రాకపోకలకు స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించాలి. - కరన్‌కోట్:

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫోటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9985223745

బ్యాంకులు మూత



తాండూరు: పట్టణంలో మూతపడిన ఎస్‌బీఐ



కరన్‌కోట్: తెరుచుకోని ఎస్‌బీఐ

- సిబ్బంది సమ్మెతో స్తంభించిన ఆర్థిక లావాదేవీలు
- ఇబ్బందులు పడిన ఖాతాదారులు
- ప్రైవేటీకరణను అడ్డుకుంటామని ఉద్యోగుల వెల్లడి

తాండూరు:

తాండూరు నియోజకవర్గంలోని బ్యాంకు ఉద్యోగులు మంగళవారం ఒక్కరోజు మెరుపు సమ్మె నిర్వహించారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా పట్టణంలోని ఎస్‌బీహెచ్, ఆంధ్రాబ్యాంకులతో పాటు పలు బ్యాంకుల ఉద్యోగులు విధులను బహిష్కరించారు. బ్యాంకులను ప్రైవేటీకరణ చేయొద్దని, సెలవు దినాలలో పనులు చేయించ కూడదని, ఖాతాదారులకు పన్ను తగ్గించాలని సమ్మె చేపట్టారు. దీంతో నియోజకవర్గంలోని పెద్దేముల్, యాలాల, బషీరాబాద్, తాండూరు మండలాల్లోని బ్యాంకులు మూతపడ్డాయి. ఏటీఎం సెంటర్లలో సైతం డబ్బులు దొరకకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

విషయం తెలియక అవస్థలు..

కరన్‌కోట్: బ్యాంకుల ప్రైవేటీకరణను నిరసిస్తూ ప్రభుత్వరంగ బ్యాంకు ఉద్యోగులు దేశవ్యాప్తంగా చేపట్టిన ఒక్క రోజు సమ్మె కారణంగా తాండూరు మండలం కరన్‌కోట్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) తెరుచుకోలేదు. దీంతో ఖాతాదారులు ఇబ్బందులు పడ్డారు. బ్యాంకు ఉద్యోగుల సమ్మె విషయం తమకు తెలియదని లేదంటే డబ్బుల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకునేవారమని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది మాట్లాడుతూ.. ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందిస్తున్నా.. కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల ప్రైవేటీకరణ చేసేందుకు చూడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బ్యాంకుల్లో పనిచేస్తోన్న ఉద్యోగులకు సీనియారిటీని బట్టి పదోన్నతులు కల్పించి ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెతో బ్యాంకులో లావాదేవీలు స్తంభించిపోయాయి.



యాలాల: సమ్మె కారణంగా తెరుచుకోని ఎస్‌బీఐ

తెరుచుకోని ఎస్‌బీఐ..

యాలాల: ఎస్‌బీఐ ఉద్యోగుల సమ్మెతో మంగళవారం మండల కేంద్రంలోని బ్యాంకు మూతపడింది. విషయం తెలియని గ్రామీణులు బ్యాంకు పని నిమిత్తం మండల కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడ్డారు. ముందస్తు సమాచారం ఉంటే ఇబ్బందులు తలెత్తేవి కాదని అభిప్రాయపడ్డారు.

zone guide

మట్టి వినాయకులను పూజిద్దాం



వినాయక ప్రతిమలతో విద్యార్థుల ర్యాలీ

తాండూరు: మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అంటూ తాండూరు పట్టణంలో విద్యార్థులు మట్టి వినాయకుల ప్రతిమలతో ర్యాలీ నిర్వహించారు. సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పట్టణంలోని వీధుల మీదుగా అవగాహన ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో శిశుమందిర్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ఇంటర్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

బషీరాబాద్: మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో చేరేందుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ అస్త్రన్యాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో ఎంపీసీ, బీపీసీ, సీఈసీ, హెచ్ఈసీ కోర్సుల్లో సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

తాండూరులో కూరగాయల ధరలు.. కిలోకు

టమాట	రూ.40	బీన్స్	రూ.40
ఆలుగడ్డ	రూ.20	బీర	రూ.40
దొండ	రూ.30	కాకర	రూ.30
క్యారెట్	రూ.60	వంకాయ	రూ.50
ఉల్లి	రూ.40	చిక్కుడు	రూ.40
పచ్చి మిర్చి	రూ.40	క్యాలీఫ్లవర్	రూ.30
క్యాబేజి	రూ.20	కీర	రూ.40
బెండ	రూ.30	క్యాప్సికం	రూ.40

ఉపాధ్యాయినులకు మెమోలు

తాండూరు: ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకపోతే చర్యలు తప్పవని ఎంఈఓ వెంకటయ్య హెచ్చరించారు. మండలంలోని గౌతపూర్, బెల్కటూర్, చిట్టిఘనాపూర్, చంద్రవంచ, కరన్‌కోట్‌లోని పలు పాఠశాలలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గౌతపూర్‌లో సమయ పాలన పాటించాని ఉపాధ్యాయులు సువర్ణరాణి, శాంతికి మెమో జారీ చేసినట్లు తెలిపారు. విధులను నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు.

ఒకే టీకాతో రెండు వ్యాధులకు చెక్



ఎయిర్ బెలూన్ వద్ద ప్రజాప్రతినిధులు, నాయకులు

తాండూరు: ఒకే ఇంజక్షన్‌తో రెండు వ్యాధులను దూరం చేసేందుకు మిజిల్స్‌రుబెల్లా టీకాలు బాగా పనిచేస్తాయని, తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల లోపు బాలబాలికలకు విధిగా వీటిని వేయించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతాసంపత్ అన్నారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యాన పట్టణంలోని వీరశైవ కాంప్లెక్స్ ఆవరణలో ఎమ్మార్ వ్యాక్సిన్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భారీ బెలూన్‌ను గాలిలో వేలాడదీశారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కోట్రిక విజయలక్ష్మి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జుల్ఫికర్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు రమేష్ చంద్రపండిత్, ఓం ప్రకాష్‌సోమాని, సల్లా దమోదర్, చంద్రశేఖర్, శ్రీధర్, జహీర్‌అహ్మద్, మన్మోహన్‌సార్డా, భద్రన్న, బస్వరాజ్, వినోద్‌జైన్ ఉన్నారు.

మూత్రశాలల నిర్మాణానికి వినతి



సునీతకు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

తాండూరు: మున్సిపల్ కార్యాలయంలో మహిళల కోసం ప్రత్యేకంగా మూత్రశాలలను ఏర్పాటు చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బంటారం భద్రేశ్వర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం చైర్‌పర్సన్ సుతీతాసంపత్‌కు వినతిపత్రం అందజేశారు. వివిధ పనుల నిమిత్తం ప్రతిరోజూ కార్యాలయానికి వందలాది మంది మహిళలు వస్తున్నారని తెలిపారు. వీరికి మూత్రశాలలు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్, నాయకులు చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



మన తాండూరు
సాక్షి వికారాబాద్
బుధవారం । ఆగస్టు । 23 । 2017

వెండితెర



నిన్నుకోరి: శ్రీనివాస: 11.00, 2.00, 6.00, 9.00
నేనేరాజు నేనేమంత్రి: శాంతిమహల్ 11.00, 2.00, 6.00, 9.00
ఫిదా: శ్రీలక్ష్మీమహల్ 11.30, 2.30, 6.30, 9.30
జయ జానకి నాయక: చంద్ర 11.00, 2.00, 6.00, 9.00

పంచాయతీ భవనంలో అసంపూర్తి పనులు



అసంపూర్తిగా వదిలేసిన గ్రామపంచాయతీ భవనం

కరన్‌కోట్: తాండూరు మండల పరిధిలోని బెల్కటూరులో నిర్మించిన పంచాయతీ గదుల్లో ఫ్లోరింగ్, సున్నం పనులను అసంపూర్తిగా వదిలేశారు. దీంతో భవనం నిరుపయోగంగా మారింది. వెంటనే పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసేవరకూ పోరాటం



బషీరాబాద్‌లో వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నేతలు

బషీరాబాద్:

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్‌లో నిర్వహించనున్న సమ్మె సందర్భంగా ఉపాధ్యాయ సంఘాలు మూకుమ్మడి సెలవులు పెట్టారు. పీఆర్టీయూ, యూటీఎఫ్, టీపీస్ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో దీనికి సంబంధించిన సెలవు పత్రాన్ని మంగళవారం ఎంఈఓ నర్సింగ్‌రావుకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంట్రిబ్యూటరీ పింఛను విధానాన్ని రద్దు చేసే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. కొత్త పెన్షన్ విధానం వలన రిటైరైన ఉద్యోగులకు పింఛన్ సౌకర్యం లేకుండా పోతోందని తెలిపారు. దీంతో రిటైర్మెంట్ తర్వాత ఉద్యోగుల జీవితాలు దుర్భరంగా మారే ప్రమాదం ఉందన్నారు. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం సెప్టెంబర్ ఒకటి నిరసన దీక్ష వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఆయా సంఘాల నేతలు ముషీర్, మహేష్, మురహరి, వడిచర్ల సత్యం తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్యం అస్తవ్యస్తం



మంబాపూర్ గ్రామ పంచాయతీలో ప్రధాన రహదారులపై మురుగునీరు ప్రవహించడంతో పాటు పలు వీధుల్లో డ్రైనేజీ కాల్వలు పూడుకుపోయాయి. హరిజన వాడ నుంచి వచ్చే రహదారిపై పాఠశాల విద్యార్థులు నిత్యం అవస్థలు పడుతున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే వ్యాధులు ప్రబలే ప్రమాదముందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. – పెద్దేముల్:

హరితం అభాసుపాలు

- మొక్కల సంరక్షణలో క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం
- అధికారుల పనితీరుపై ప్రజల ఆగ్రహం



చెంగోల్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట పడేసిన మొక్కలు

తాండూరు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న హరితహారం క్షేత్ర స్థాయిలో అభాసు పాలవుతోంది. అధికారుల సమన్వయ లోపంతో కార్యక్రమం నీరుగారుతోంది. మూడో విడతలో భాగంగా ప్రతీ పంచాయతీలో 40 వేల మొక్కలు నాటాలని ప్రభుత్వం సూచించింది. ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. నిర్లక్ష్యం చేసేవారిపై చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. కానీ క్షేత్రస్థాయి సిబ్బంది వ్యవహారంతో మొక్కలు నాటే కార్యక్రమం మందగించింది. మండల పరిధిలోని చెంగోల్ గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటేందుకు ఉన్నతాధికారులు మొక్కలు పంపిణీ చేశారు. వీటిని తీసుకున్న సదరు ఉపాధి సిబ్బంది మొక్కలను వృథాగా పడేశారు. వీటికి నీళ్లు కూడా పోయకపోవడంతో ఇటీవల కొట్టిన ఎండలకు మాడిపోయాయి. మంగళవారం చెంగోల్‌లో ఉపాధి సామాజిక తనిఖీ గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన యువకుడు రవీందర్‌తో పాటు పలువురు స్థానికులు హరితహారంపై ప్రశ్నించారు. వందల సంఖ్యలో మొక్కలను పాడుచేశారని మండిపడ్డారు. తీసుకురాగానే వాటిని నాటకుండా వృథాగా పడేయడంతోనే ఈ దుస్థితి దాపురించిందని పేర్కొన్నారు. గ్రామంలోని చెరువు వద్ద నాటిన మొక్కలకు నీళ్లు పోయకపోవడంతో అవికూడా ఎండుముఖం పట్టాయని ఆరోపించారు. ఉపాధి సిబ్బందిపై తాండూరు సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

గణేశ్ మండపాలకు అనుమతి తప్పనిసరి



సీఐ ప్రతాపలింగం

తాండూరు: వినాయక చవితి సందర్భంగా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించే విగ్రహాల ఏర్పాటుకు విధిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని తాండూరు పట్టణ సీఐ ప్రతాపలింగం సూచించారు. స్థానిక పీఎస్‌లో మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఇందుకోసం కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తున్నామని తెలిపారు. కరపత్రంలో ఉన్న నిబంధనలను పాటించాలని ఉత్సవా కమిటీలకు స్పష్టంచేశారు. ఈనెల 25 నుంచి 29వ తేదీ వరకు పట్టణంలో ఉత్సవాల నిర్వహణ కోసం భద్రత కట్టుదిట్టం చేశామన్నారు. మున్సిపల్ పరిధిలోని 31 వార్డుల్లో ప్రత్యేక సిబ్బందిని నియమించామన్నారు. 20 మంది కానిస్టేబుళ్లతో 4 బృందాలను ఏర్పాటు చేసి భద్రతను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. విగ్రహ ప్రతిష్ఠ రోజు నుంచి పట్టణంలో 100 మంది పోలీసులు విధులు నిర్వహిస్తారని తెలిపారు. నిమజ్జనం రోజున పెద్ద ఎత్తున పోలీసు బలగాలు అందుబాటులో ఉంచుతామన్నారు. విగ్రహాలను ఏర్పాటు కోసం ఎలాంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టకూడదని తెలిపారు. గాలి, భక్తుల తాకిడికి మండపాలు కూలిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరా కోసం నాణ్యమైన తీగలను వాడాలని సూచించారు. మండపాల వద్ద మైకుల ఏర్పాటుకు అనుమతి పొందాలన్నారు.

న్యూస్ బాక్స్

రేషన్ దుకాణం ఏర్పాటుకు వినతి



వినతిపత్రం ఇస్తున్న నరేష్, గిరిజన మహిళలు

బషీరాబాద్: దామర్‌చెడ్ అనుబంధ గ్రామం వాల్యానాయక్ తండాలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్కుడ్ నరేష్ మహరాజ్ డిమాండ్ చేశారు. తండాకు చెందిన గిరిజనులతో కలిసి మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాములునాయక్, గ్రామస్తులు వెంకటరెడ్డి, సాయిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్, రాజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో అన్నదానం



భోజనాలు చేస్తున్న భక్తులు

తాండూరు రూరల్: మండల పరిధిలోని చెంగోల్‌లో మంగళవారం అన్నదానం చేశారు. శ్రావణ మాసం ముగియడంతో గ్రామంలోని హనుమాన్ ఆలయంలో పల్లకీసేవ నిర్వహించారు. గ్రామస్తులతో పాటు పాఠశాలకు చెందిన విద్యార్థులకు అన్నదానం చేశారు. స్థానికులు హన్మయ్య, నారాయణరెడ్డి, నర్సింహులు, జయంత్, రవీందర్, నరేష్, కృష్ణ, మల్లేశ్, ముగప్ప, ఆంజనేయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లపై వేధింపులు ఆపాలి



మాట్లాడుతున్న సీఐటీయూ నేతలు

కరన్‌కోట్: తాండూరు మండల పరిధిలోని కొంత మంది అంగన్‌వాడీ కార్యకర్తలను ఐసీడీఎస్ అధికారులు టార్గెట్ చేసుకొని వేధింపులకు గురిచేస్తున్నారని.. ఇలాంటివి మానుకోకపోతే ఆందోళన తప్పదని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. కరన్‌కోట్‌లో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో పలు సెంటర్లకు సొంత భవనాలు, కనీస వసతులు కల్పించకుండా.. విలీనం పేరుతో టీచర్లను ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. సిబ్బంది మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో హుస్సేన్, జైపాల్, మంజుల తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి

అనంతగిరి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడిగా అమ్రాది రవికుమార్ నియమితులయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు.



7వరోజుకు చేరిన సెర్ప్ ఉద్యోగుల సమ్మె



వికారాబాద్ అర్బన్: తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ సెర్ప్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె మంగళవారంతో 7వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సెర్ప్ సిబ్బంది మొఖానికి నల్లగుడ్డలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. సెర్ప్ ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, ఆరోగ్య భద్రత, ఆరోగ్య బీమా కల్పించాలని కోరారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

మట్టి విగ్రహాలే మేలు

అనంతగిరి: వినాయక చవితికి మట్టి విగ్రహాలను పెట్టాలని సీడ్ స్వచ్ఛంధ సంస్థ సీఈఓ ఎస్.నాగబ్రహ్మాచారి అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రంగులతో తయారు చేసిన విగ్రహాలను గ్రామస్తులు ఎవరూ వాడకూడదని, తద్వారా మట్టి వినాయక విగ్రహాలను పూజించి భక్తిని తెలియజేయాలని కోరారు. మండలంలోని మదన్‌పల్లి, నారాయణపూర్, గిరిగేట్‌పల్లి గ్రామాల్లో బయోడైవర్సిటీ కమిటీల సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవవైవిధ్య కార్యక్రమాల్లో అందరి భాగస్వాములుగా కావాలన్నారు. సహజ వనరుల సంరక్షణ, పరిరక్షణ జరిగితే తప్పా తరిగిపోతున్న వృక్ష, జంతు సంపదలను కాపాడకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందన్నారు. ఈ విషయంలో స్థానిక సంస్థలు తమ బాధ్యతలను గుర్తించి తరిగి పోతున్న వృక్ష, జంతు సంపదను పెంపొందించుకునేందుకు సంప్రదాయ ఆహార పంటలు, ఔషధ నిలయాలు జంతు ఆవాసాలను క్రమం తప్పకుండా సమతౌల్యంగా ఉండేటట్లు చూడాలని దీనికి రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వ సహాయంతో ఒక చట్టాన్ని 2002లో తీసుకొచ్చిందని అన్నారు. దాంట్లో భాగంగానే ఉమ్మడి వనరులను కాపాడుకుని, వాటివల్ల వచ్చే లాభాలను స్థానిక సంస్థలు అనుభవించి తరిగిపోతున్న సంపదను వృద్ధి చేయుటకు బాధ్యత వహించాలన్నారు. తరగిపోతున్న జంతువులు, వృక్షాలను ఔషధ మొక్కల గురించి తమతమ ప్రదర్శనలతో గ్రామస్తులకు వివరించారు. ప్రదర్శనలో చాకచక్యంగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో సీడ్ స్వచ్ఛంద సంస్థ ప్రోగాం మేనేజర్ పరమానందం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, వరలక్ష్మి, గోపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, సర్పంచ్‌లు మాణెమ్మ, నర్సింహులు, సుభాన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వినాయక విగ్రహాలతో విద్యార్థులు



విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న అతిథులు

మొక్కల పెంపకం అందరి బాధ్యత



నవాబుపేట: ఎల్లకొండలో సీడ్‌బాల్స్ విసురుతున్న ఎంపీపీ



బంట్వారం: కొల్లం అడవిలో సీడ్ బాల్స్ విసిరేస్తున్న దృశ్యం

నవాబుపేట: హరితహారంలో భాగంతా మొక్కలు పెంచడం అందరి బాధ్యత అని ఎంపీపీ పాండురంగారెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లకొండ గుట్టపై మంగళవారం విత్తన బంతులు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రమీల, ఈఓఆర్‌డీ అనిత, సర్పంచ్ పద్మమ్మ, ఏపీఓ లక్ష్మి, కార్యదర్శి వెంకట్‌లక్ష్మి, మాజీ సర్పంచ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

బంట్వారం అడవిలో విత్తన బంతులు

బంట్వారం: విద్యార్థులు తయారు చేసిన విత్తన బంతులను బంట్వారంలోని కొల్లం అడవిలో స్థానిక సర్పంచ్ చంద్రకళ, ఎంపీడీఓ కృష్ణకుమారి తదితరులు మంగళవారం విసిరేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కృష్ణకుమారి మాట్లాడుతూ దాదాపు 20 రకాల విత్తనాలతో విద్యార్థులు విత్తన బంతులు తయారు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రప్ప, నాయకులు సిద్ధిరాములుస్వామి, ఏపీఓ నరోత్తంరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, టీఏలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతీ చిన్నారికో మొక్క: ఎంపీడీఓ

మోమిన్‌పేట: ప్రతీ గ్రామంలో చిన్నారికో మొక్క అందజేయాలని ఎంపీడీఓ శైలజరెడ్డి అన్నారు. మండలంలోని దుర్గంచెర్వు, చక్రంపల్లి గ్రామాల్లో విత్తన బంతులను గ్రామాల సమీపంలోని అడవిలో మంగళవారం విసిరేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో విత్తన బంతులను విసరాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మాధవి, శశికళ, ఈఓపీఆర్‌డీ లక్ష్మి, కార్యదర్శులు మాధవి, సుగుణ, నాయకులు వేమారెడ్డి, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమ్మెతో మూతపడిన బ్యాంకులు

అనంతగిరి: బ్యాంకు ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న సమ్మెతో మంగళవారం వికారాబాద్‌లోని జాతీయ బ్యాంకులన్నీ మూతపడ్డాయి. జాతీయ బ్యాంకుల్లో సిబ్బంది లేకపోవడంతో బ్యాంకు పరిసరాలన్నీ నిర్మానుష్యంగా మారాయి. సమ్మెకు ఒకరోజు పిలుపు ఉండడంతో మూతపడ్డాయి.



వికారాబాద్‌లో మూతపడిన బ్యాంక్

న్యూస్ బాక్స్

డబుల్ బెడ్ రూం ఇళ్లకు స్థల సేకరణ

మోమిన్‌పేట: మండల కేంద్రంలోని 334 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం కోసం స్థలాన్ని మంగళవారం పరిశీలించారు. టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు నరోత్తంరెడ్డి, సర్పంచ్ వడ్ల చంద్రయ్య, ఎంపీటీసీ సభ్యుడు ప్రభు, పార్టీ మండల అధ్యక్షుడు మహంత్ స్వామి, వీఆర్ఓ వెంకన్న, సర్వేయర్ సుధాకర్ ఈ స్థల సేకరణ పనులు చేపట్టారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం వెనుక ఉన్న 1.30 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇళ్ళు నిర్మించేందుకు సన్నహాలు ముమ్మరం చేశారు. ఇప్పటికే ఇళ్లను నిర్మించేందుకు టెండర్లు ఖాయం కావడంతో త్వరలో పనులు చేపట్టేందుకు సన్నాహాలు ముమ్మరంచేశారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

వికారాబాద్: ప్రతిఒక్కరూ తమ ఇళ్ల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తుమ్మలపల్లి సర్పంచ్ తుల్జమ్మ సూచించారు. ప్రధాన వీధుల్లో రోడ్ల పక్కన, ఇళ్ల ముందు గ్రామ కంఠంలోని ఖాళీ ప్రదేశాల్లో పెరిగిన మొక్కలకు గడ్డి మందును మంగళవారం పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే గ్రామం బాగుంటుందన్నారు. తమ ఇంటి నుంచి సేకరించిన చెత్త ఎక్కడపడితే అక్కడ వేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగయ్య, ఉపాధి ఎఫ్‌ఏ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



గడ్డి మందును పిచికారీ చేస్తున్న దృశ్యం

లోకల్ వాయిస్

బస్సు సౌకర్యం కల్పించాలి



వికారాబాద్ అర్బన్: వికారాబాద్‌లోని ఆర్టీసీ డిపో ఉన్నా చుట్టుపక్కల గ్రామాలకు బస్సులు వెళ్లడంలేదు. దీంతో ఆయా గ్రామాల నుంచి చాలా మంది విద్యార్థులు కళాశాలలకు, పాఠశాలలకు సమయానికి చేరుకోలేక పోతున్నారు. ప్రైవేటు వాహనాలతో రోజు రావాలంటే ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

- మనోజ్‌గౌడ్, ఏబీవీపీ నాయకుడు

రోడ్డు పనులు పూర్తి చేయాలి



వికారాబాద్ అర్బన్: వికారాబాద్ నుంచి సదాశివపేట్ వెళ్లే రోడ్డు మరమ్మతు పనులను త్వరగా పూర్తిచేయాలి. కేవలం కిలోమీటర్ పనులు చేసేందుకు అధికారులు, కాంట్రాక్టర్ నెలల కొద్ది ఆలస్యం చేస్తున్నారు. రోడ్డుపై మట్టి పోసి రెండు నెలలు గడుస్తున్నా బీటీ వేయడంలేదు. పనుల్లో ఆలస్యం జరగడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పనులు పూర్తి చేయాలి.

- విక్రమ్ రెడ్డి, పులుమద్ది

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వెండితెర



జయ జానకీ నాయక:
సినీమాక్స్ (వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మీమహల్ (తాండూరు)
11.30, 2.30, 6.30, 9.30

నేనే రాజు నేనే మంత్రి:
ఏషియన్ శైలజ : వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00

బస్టాండులో స్వచ్ఛ సేవ



మోమిన్‌పేట: మండల కేంద్రంలోని నూతన బస్టాండ్‌కు మంచి రోజులొచ్చాయి. మంగళ వారం కొంతమంది స్వచ్ఛందంగా బస్టాండ్ ఆవరణలో ఉన్న ముళ్ల పొదలకు గడ్డి మందులు పిచికారి చేశారు. అల్ మోమిన్ ట్రస్టు సభ్యులు, కార్పెంటర్ల యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో బస్టాండ్‌లో పడిన గుంతలను పూడ్చేందుకు ఈశ్వర్‌రెడ్డి కంకర మిషన్ సౌజన్యంతో మట్టిని పోశారు. చినుకు పడితే చాలు చిత్తడిగా మారడంతో ప్రయాణి కులు ఇబ్బందులు పడుతున్నారని గ్రహించిన వారు నడుంబిగించారు. ఏపుగా పెరిగిన గడ్డి నిర్మూలనకు మందు స్ప్రే చేశారు. గుంతలు పడిన స్థలంలో మట్టి పోసి సరిచేశారు.

Zone Guide

వైఎస్సార్‌సీపీ పట్టణ యువజన అధ్యక్షుడిగా రవికుమార్


కండువా కప్పుతున్న దృశ్యం

అనంతగిరి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడిగా అమ్రాది రవికు మార్ నియమితులయ్యా రు. పట్టణంలో నిర్వహించి న కార్యక్రమంలో జిల్లా మ హిళా విభాగం అధ్యక్షురా లు రజిని, జిల్లా అధికార ప్రతినిధి ప్రసాద్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని మంగళవారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పినందుకు సంతో షంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యద ర్శులు రాజునాయక్, రమేశ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వసం త్‌కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి బెనర్జీ పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

బంట్వారం(కోట్‌పల్లి): పండుగలు ప్రశాంతంగా జరుపుకో వాలని ఎస్ఐ ఏడుకొండలు తెలిపారు. వినాయక చవితి, బక్రీ ద్ పండుగల నేపథ్యంలో కోట్‌పల్లి పీఎస్‌లో శాంతి సమావే శాన్ని మంగళవారం నిర్వహించారు. ఇరువురు మతపెద్దలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఏడుకొండలు మాట్లాడుతూ పండుగలు వేరైనా అన్నదమ్ముల్లా కలిసి మెలసి జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లే శం, జ్ఞానేశ్వర్, రమేష్, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

రుబెల్లా టీకా తప్పనిసరి


నవాబుపేట: గంగ్యాడలో టీకా వేస్తున్న వైద్యురాలు


బంట్వారం: రాంపూర్‌లో టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది


రావులపల్లి పాఠశాలలో టీకా ఇస్తున్న సిబ్బంది

నవాబుపేట: తట్టు, రుబెల్లా టీకా తప్పని సరిగా వేయించాలని, దీంతో పిల్లలకు ఎంతో ఉపయోగకరమని వైద్యాధికారి రేవతి అన్నారు. మండలంలోని గంగ్యాడ, అక్నాపూర్ గ్రామాల్లోని ఉన్నత పాఠ శాలల్లో విద్యార్థులకు రుబెల్లా టీకాలు మంగళవారం వేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఆరిఫ్‌ఖాన్, ఏఎన్‌ఎంలు శైలజ, పద్మ, పుష్ప, ఎస్ ఎంసీ చైర్మర్ అనంతయ్యగౌడ్, ఉపాధ్యాయులు శేఖర్, ఎండీ బురాన్, దయాకర్‌రెడ్డి, శేషమ్మ పాల్గొన్నారు.

పిల్లలందరికీ టీకాలు వేయించాలి

బంట్వారం(కోట్‌పల్లి): చిన్న పిల్లలందరికీ రుబెల్లా టీకాలు తప్పనిసరిగా వేయిం చాలని సీహెచ్ఓ నర్సింగ్‌రావ్ అన్నారు. మిజిల్స్, రుబెల్లా కార్యక్రమంలో భాగం గా ఆయన కోట్‌పల్లి మండలంలోని రాం పూర్ తదితర గ్రామాలను మంగళవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ ఎంలు అంజలి, స్వరూప, జయశీల, ప్ర భావతి, నర్సమ్మ, అమృత పాల్గొన్నారు.

వ్యాధులు ధరి చేరకుండా..

వికారాబాద్: చిన్నారులకు వ్యాధులు ధరి చేరకుండా ఉండేందుకు ముందస్తు జాగ్ర త్తగా ప్రతీ విద్యార్థికి తప్పనిసరిగా టీకా వేయించాలని రావులపల్లి సర్పంచ్ నాద్రీగ కములమ్మ అన్నారు. మండలంలోని రావు లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్యసిబ్బంది మిజిల్స్ రుబెల్లా టీకాలను మంగళవారం వేశారు. పాఠశాల విద్యార్థు లకు వైద్య సిబ్బంది టీకాలు వేశారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె


నిరసన తెలుపుతున్న పోస్టల్ ఉద్యోగులు

పరిగి: తమ సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగిస్తామని పోస్టల్ ఉద్యోగులు హెచ్చరిం చారు. ఈ సందర్భంగా వారు చేస్తున్న సమ్మె ఏడో రోజుకు చేరింది. ఇందులో భాగంగా పరిగి పోస్టాఫీస్ ఎదుట విధులు బహిష్క రించి మంగళవారం నిర సన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమిటీ సూచించిన నిబంధనలతో సహా జీడీఎస్ రిపోర్టు అమలుచేయాలని డిమాండ్ చేశారు. తమకు 8 గంటల పనిదినాలు అమలు చేయడంతో పాటు సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలని కోరారు. ఢిల్లీ, మద్రాసు క్యాట్ ప్రిన్సిపల్ బెంచి తీర్పు ప్రకారం పింఛన్ మంజూరుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఉద్యోగుల సంఘం నాయకులు శేఖర్‌గౌడ్, హరినాథ్‌రెడ్డి, కమర్‌పాష, సంతోష్, ఆనంద్, శ్రీను, నర్సింహులు, మల్లేష్, ఇందిర, చెన్నయ్య, నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్యంపై అశ్రద్ధ వద్దు


చికిత్స చేస్తున్న డాక్టర్ పీవీ పున్నయ్య

ధారూరు: పశువుల ఆరోగ్యంపై అశ్రద్ధ చేయ వద్దని పశువైద్య నిపుణుడు డాక్టర్ పీవీ పున్నయ్య అభిప్రాయపడ్డారు. మండలంలోని తరిగోపులలో సత్యసాయి సేవాసమితి ఆధ్వ ర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ రాష్ట్రం లోని గ్రామీణ ప్రాంతాల్లో రో గాలబారిన పడిన పశువులకు వైద్యసేవలు అం దుబాటులో లేవన్నారు. వైద్యశాలలు దూరంగా ఉండడంతో రైతులు తమ పశువులను తీసుకెళ్ల లేకపోతున్నారన్నారు. శ్రీసత్యసాయి సేవా స మితి పశువైద్య శిబినం సంచాలకులు హారతి ద్వారకానాథ్ మాట్లాడుతూ సెప్టెంబర్‌లో మం డలంలోని అన్ని గ్రామాల్లో రైతులకు రాజేంద్ర నగర్ ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవి ద్యాలయంలోని నిష్ణాతులైన అధికారులచే శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనం తరం ఈ శిబిరంలో 48 పాడి పశువులకు టీకాలు వేశారు. 31 పశువులకు గర్భాధారణ చికిత్సలు, 40 మేకలు, గొర్రెలకు నట్టల మం దు, 185 గొర్రెలకు సాధారణ చికిత్సలు చేశారు. 10 మంది గొర్రెల యాజమానులకు ఉచితంగా గడ్డి విత్తనాలు పంపిణీచేశారు. ఈ కార్య క్రమంలో ధారూరు పశువైద్యాధికారి స్వాతి, తరిగోపుల మాజీ సర్పంచ్ కోల్కొంద సంగమే శ్వర్, సత్యసాయి సేవాసమితి సభ్యులు నాగ య్య, క్రిష్ణ, వెంకటస్వామి, విలాస్‌రావు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

స్వాతి
అంశం: పశువుల వ్యాధులు
పశువైద్యాధికారి, ధారూరు



ప్రశ్న: మండలంలో పశు సంతతికి సంబంధి చిన వివరాలు తెల్పండి?

జవాబు: గతంలో 5,600 ఉన్న పశువులు ప్రస్తుతం రెండు వేలకు పరిమితమైయ్యాయి. పశువుల సంఖ్య సగానికి పడిపోయింది.

ప్రశ్న: వర్షాకాలంలో పశువుల సోకే వ్యాధులేంటి, వాటి నివారణ చర్యలేమిటి?

జవాబు: పాడిగేదెలకు జబ్బవాపు, గొంతువాపు, గాలికుంటూ వ్యా . దులు వస్తాయి. వీటికి రెండుసార్లు వాక్సిన్ ఇవ్వాల్సి ఉంటుంది.

ప్రశ్న: రోగాల బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

జవాబు: పశువులు వర్షంలో తడిసి కాళ్లకు బురద అంటుకుంటుం ది. అవి ఇంటికి రాగానే గోరు వెచ్చటి నీటితో వాటి గిట్టలు కడగా లి. వేడి నీటి వల్ల వైరస్ నాశనమవుతుంది. డ్రై ఏరియాలో కట్టె య్యాలి. తూర్పు, పడమరల దిశలో వాటికి గాలి, వెలుతురు తగి లేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఏ పశువైనా వ్యాధిబారిన పడితే దానిని ఇతర పశువులకు దూరంగా ఉంచాలి.

ప్రశ్న: వనరాజ కోళ్లను వేసవిలో డబ్బు చెల్లించినా పంపిణీ చేయ లేదనే ఆరోపణలున్నాయి. నిజమేనా?

జవాబు: నిజమే. ఉన్నతాధికారులకు డబ్బుతో పాటు ప్రతి పాదనలు పంపించాం. ముఖ్యంగా ఎస్టీ, ఎస్సీ, మహిళలు వీటి కోసం డబ్బు చెల్లించారు. ఎంపిక చేసిన మండలంలోని దోర్నాల్, ధారూరు గ్రామాలను ఎంపిక చేశాం. కోళ్లు రాగానే సరఫరా చేయాల్సి ఉంది.

ప్రశ్న: ఎన్ని యూనిట్ల కోళ్లు మంజూరు అవుతాయి?

జవాబు: రెండు గ్రామాలకు కలిపి 29 యూనిట్లు మంజూ రయ్యాయి. ఒక యూనిట్‌లో 45 కోడి పిల్లలు ఉంటాయి. వాటిని జాలిల్లో తీసుకొస్తాం. జాలీలు ఉచితంగా వారికే ఇస్తాం.

– ధారూరు: